# కరీంనగర్ వార్త

కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్నసిరిసిల్ల

సోమవారం 27, ఫిబ్రవరి 2023 16 పేజీలు


## విశాల షాపింగ్ మాల్ ప్రారంభించిన టివి యాంకర్



2లో..

## రాయితీపై మహిళా సంఘాలకు సౌర యూనిట్లు



**జగిత్యాల బ్యూరో, ప్రభాతవార్త :** గ్రామీణాభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో స్త్రీ నిధి నుండి రుణ సౌకర్యం కల్పించి ఇళ్లపై సోలార్ యూనిట్‌లు ఏర్పాటు చేసేలా ప్రణాళికలు రూపొందిస్తున్నారు. ఈ మేరకు మహిళా సంఘాల సభ్యులకు అధికారులు అవగాహన కల్పిస్తున్నారు. రాష్ట్ర పునరుద్ధరణీయ ఇంధన వనరుల అభివృద్ధి సంస్థ(టిఎస్ రెడ్కో) సౌర విద్యుత్ యూనిట్‌లు మంజూరు చేస్తుంది. ఇందులో భాగంగానే ఇప్పటికే పలు ప్రాంతాలకు అవసరాలకనుగుణంగా సోలార్ యూనిట్లు కూడా మంజూరు చేసింది. యూనిట్ల మంజూరుకు టిఎస్ రెడ్కో పలు నియమ నిబంధనలు కూడా రూపొందించి వాటి ప్రకారం యూనిట్లు మంజూరు చేయాలని నిర్ణయించింది.

**స్త్రీ నిధి నుండి రుణాలు**
**సామర్థ్యం మేరకు ఇళ్లపై పలకల ఏర్పాటు**
**అవగాహన కల్పిస్తున్న అధికారులు**

2వ పేజీలో...



## ఇక్కడ శంకర్ దాదా ఎంబిబిఎస్




**వైద్యం పేరుతో పేదల ప్రాణాలతో వ్యాపారం**
**వేల రూపాయలు దండుకుంటున్న కన్నెత్తి చూడని ప్రభుత్వ అధికారులు**

**సిరిసిల్ల, ప్రభాతవార్త :** కనిపించే దేవుడు డాక్టర్ ప్రాణాలకు ఆపద వచ్చినప్పుడు రక్షించే దేవుడు డాక్టర్ అంటారు. సిరిసిల్ల జిల్లాలో వచ్చిరాని వైద్యంతో నకిలీ డాక్టర్లుగా చలామణి అవుతూ పేద ప్రజల వద్ద డబ్బులు గుంజుతూ ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారు. తెలంగాణ ప్రభుత్వం పేద ప్రజలకు మంచి వైద్యం అందించాలని ప్రభుత్వాసుపత్రిలోనే అన్ని రకాల వైద్య సేవలు అందిస్తున్నారు. అయినా ఇంకా మంచి వైద్యం కొరకు ఇలాంటి నకిలీ డాక్టర్ల వద్ద చిక్కుకొని డబ్బులు, ప్రాణాలు పోగొట్టుకుంటున్నారు.

2 లో..

## మార్కెట్ కమిటి పాలకవర్గం కొలువుదీరేది ఎన్నడో..?




16 లో..

## సాంప్రదాయాలను పాటించాలి

**- మంత్రి గంగుల కమలాకర్ - ఆల్ఫోర్స్ ఇ-టెక్నో స్కూల్‌లో వార్షికోత్సవ కార్యక్రమం**

**కరీంనగర్ ఎడ్యుకేషన్, ప్రభాతవార్త:** సంస్కృతి సాంప్రదాయాలకు భారతదేశం గొప్ప నిలయమని, సమాజంలో ప్రతి ఒక్కరు సాంప్రదాయాలను విధిగా పాటించి ఆదర్శవంతంగా కొనసాగాలని మంత్రి గంగుల కమలాకర్ అన్నారు. ఆదివారం కరీంనగర్ శివారులోని కొత్తపల్లిలో గల ఆల్ఫోర్స్ ఇ-టెక్నో స్కూల్‌లో ఫ్యాంటసీ పేరుతో వార్షికోత్సవ కార్యక్రమం నిర్వహించారు.



2వ పేజీలో...

# ఇక్కడ శంకర్ దాదా ఎంబిబిఎస్

మొదటి పేజీ తరువాయి...

రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో పాత బస్టాండ్‌లో సైదా పేరున దవాఖాన వెలిసింది. రెండు సంవత్సరాల నుండి ఎలాంటి అనుమతులు లేకుండా నిర్వహిస్తున్నారు. అసలు డాక్టర్ లేకుండానే నకిలీ డాక్టర్ వైద్యం చేస్తున్నాడు. డాక్టర్ సైయిద్ పేరుమీద సర్టిఫికెట్ గోడకు తగిలించి ఉంది. అది కర్ణాటక రాష్ట్రంలో మా డాక్టర్ చదివాడు. అతను శంషాబాద్‌లో ఉంటాడు అని తెలిపాడు. ఇప్పుడు ఇక్కడ వైదనయం చేసే అతని పేరు సైదా ఇంటర్ బైపీసీ చదివానని తెలిపాడు. డాక్టర్‌కు ఫోన్ చేసి తెలిపితే ఇక్కడ నేను వైద్యం చేస్తున్నానని తెలిపాడు. ఇక్కడికి వైద్యం కోసం వచ్చే వారి వద్ద ఓ.పి పేరుతో రూ.200లు తీసుకుంటున్నామని తెలిపాడు. అనారోగ్యంతో బాధపడుతూ వచ్చే వారి వద్ద నుండి వేల రూపాయలు దండుకుంటున్నారు. ఒక్కరి వద్ద నుండి రూ.5000 వేల నుండి రూ.6000 ల రూపాయలు తీసుకుంటున్నామని తెలిపాడు. పది రోజుల్లో గ్యారెంటీగా నయం చేస్తామని తెలిపాడు. గోడకు తగిలించిన సర్టిఫికెట్ కూడా ఫోన్లో ఫోటో తీసి ఫ్రేమ్ కట్టించినట్లుగా ఉంది. అసలు డాక్టర్ కాదో కూడా తెలియదు. అందులో పర్మిషన్ కూడా లేదు. డాక్టర్ లేకుండా ఒక దవాఖాన ఎలా నడుస్తుంది. అచ్చిరాని వైద్యంతో వైద్యం చేయడంతో పేద ప్రజల ప్రాణాలు గాల్లో కలుస్తున్నాయి. లక్షల రూపాయలు ఫీజులు చెల్లించి డాక్టర్లు అయినా వారు ఆసుపత్రులు నిర్వహిస్తే సవాలక్ష నిబంధనలు పెట్టే అధికారులు చదువురాని ఇలాంటి శంకర్‌దాదా ఎంబిబిఎస్‌లను ప్రోత్సహిస్తున్నది ఎవరు...?వీరి కట్టడికి ప్రభుత్వ అధికారులు మరో ప్రాణం గాల్లో కలిసే వరకు స్పందించరా...?

**పేద ప్రజలే లక్ష్యంగా....** రాజన్న సిరిసిల్ల జిల్లా గ్రామీణ, గిరిజన, వ్యవసాయ ప్రాంతం దీన్ని ఆసరా చేసుకొని పలువురు అర్హత లేకున్నా వైద్యరంగం లాభసాటిగా ఉండడంతో ఇందులో దిగుతున్నారు. ఈ దవాఖానకు పక్కనే ఉన్న ఓ మెడికల్ షాపు యజమాని ఎలాంటి ప్రిస్క్రిప్షన్ లేకున్నా చేతి గ్లౌజ్‌లు, మందులు, ఇంజక్షన్లు ఇతని హాస్పిటల్‌కు తెచ్చి ఇస్తున్నాడు. ఇదే



నెల ఫిబ్రవరి 11వ తారీకు రోజున కోనరావుపేట మండలం కొండాపూర్ గ్రామం హనుమాన్ తండాకు చెందిన లకావత్ తిరుపతి అనే వ్యక్తికి స్థానిక ఒక ఆర్ఎంపి యువకునికి ఇంజక్షన్ చేయడంతో వైద్యం వికటించి యువకుడు మృతిచెందాడు. సైదా దవాఖాన లోపల గోడకు తొలగించిన సర్టిఫికెట్‌లో పేరు ఒకటి, బయట బోర్డు పైన పేరు మరొకటి ఉంది. రెండు పేర్లు ఒకేలాగా కనిపిస్తున్నాయి. ఆపరేషన్ లేకుండా గ్యారంటీగా చికిత్స చేయబడునని బోర్డు తగిలించుకునారు. మరి ప్రభుత్వ అధికారులు మాకు సంబంధం లేదని అంటారా...! ఇలాంటి నకిలీ వైద్యుల చేతుల్లో పేద ప్రజలు మోసపోయి డబ్బులతో పాటు, ప్రాణాలు గాల్లో కలవాల్సిందేనా...? ఇలాంటి వారికి ఇల్లు అద్దె ఇచ్చే ఇంటి ఓనర్లు అసలు డాక్టర్, నకిలీ డాక్టర్ అని ప్రభుత్వ అధికారులను అడిగి తెలుసుకున్న తర్వాతనే కిరాయికి ఇవ్వాలి అని ప్రజలు అంటున్నారు.

**తనిఖీలు నిర్వహిస్తాం...** జిల్లాలో ఉన్న ప్రైవేటు హాస్పిటల్స్ అన్ని తనిఖీలు చేస్తున్నామని అన్నారు. సోమవారం రోజు కూడా మా అధికారుల బృందం వెళ్లి తనిఖీలు నిర్వహిస్తారని, నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న ఏ ప్రైవేటు హాస్పిటల్ అయినా సీజ్ చేస్తామని రాజన్న సిరిసిల్ల డిఎంహెచ్‌వో సుమన్ మోహన్‌రావు తెలిపారు.

# రాయితీపై మహిళా సంఘాలకు సౌర యూనిట్లు

(మొదటి పేజీ తరువాయి..)

రోజు రోజుకు విద్యుత్ వినియోగం పెరుగుతుంది. గృహ, వ్యవసాయ, పారిశ్రామిక రంగాలలో విద్యుత్ కనెక్షన్లు కూడా పెరుగుతున్నాయి. విద్యుత్ వినియోగదారుల అవసరాలకు అనుగుణంగా ప్రభుత్వం కనెక్షన్‌లను మంజూరు చేస్తుంది. ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం చత్తీస్‌ఘడ్ రాష్ట్రం నుండి విద్యుత్ కొనుగోలు చేసుకుని సరఫరా చేస్తున్న సంగతి తెలిసిందే. విద్యుత్ వినియోగం పెరిగిన నేపథ్యంలో సౌర విద్యుత్ సౌకర్యం కూడా కల్పించుకుంటున్నారు. సూర్యరశ్మి నుండి తయారయ్యే విద్యుత్ శక్తిని సౌర విద్యుత్‌గా పేర్కొంటారు. 1980లో వ్యాపార అవసరాలకు సౌర విద్యుత్‌ను ఉత్పత్తి చేసే ప్లాంట్‌ల నిర్మాణాలు ప్రారంభమయ్యాయి. సౌర విద్యుత్‌ను ఉత్పత్తి చేసే ఖర్చు తగ్గడంతో లక్షల కొలది సౌర పలకలు విద్యుత్ గ్రిడ్‌లో భాగం కావడం మొదలైంది. సోలార్ ప్యానల్‌లోని ఫోటో వోల్టాయిక్ సెల్స్ వెలుతురును ఎలక్ట్రాన్లుగా రూపాంతరం చేస్తాయి. ఆ వెలుతురును ఫోటో వోల్టాయిక్ సెల్స్ ఎలక్ట్రాన్లుగా మార్చి తద్వారా విద్యుత్‌శక్తిగా రూపాంతరం చేస్తాయి. విద్యుత్ వినియోగం పెరుగుతుండడంతో ఒక వైపు విద్యుత్ కోతలు కూడా విధిస్తున్నారు. ఫలితంగా జనం ఇబ్బందులు పడుతున్నారు. ఈ క్రమంలోనే సోలార్ పవర్ యూనిట్స్‌ను ఏర్పాటు చేసుకుని విద్యుత్ సమస్యను నివారించుకుంటున్నారు. ఇళ్లల్లో వాడే ఎలక్ట్రిక్ పరికరాలకు అనుగుణంగా కిలో వాట్ కెపాసిటితో సోలార్ పవర్ యూనిట్ ఏర్పాటు చేయాల్సి ఉంటుంది. ఒక కిలో వాట్ సోలార్ యూనిట్ ఐదు యూనిట్‌ల పవర్ జనరేట్ చేస్తుందని అంచనా. విద్యుత్ చార్జీలు పెరగడంతో పేద, మధ్య తరగతి వారు బిల్లులు చెల్లించడం భారంగా పరిణమించింది. సోలార్ యూనిట్స్ ఏర్పాటు చేసుకునే సోధ్మత కొందరికి ఉండదు. మరికొందరి ఇళ్లపై అవసరమైన సామర్థ్యంతో కూడిన సౌర పలకలు ఏర్పాటు చేసుకుంటున్నారు. విద్యుత్ సమస్యను అధిగమిస్తున్నారు. ఈ క్రమంలోనే ప్రభుత్వం మహిళా సంఘాలకు సోలార్ యూనిట్‌ల ఏర్పాటుకు అవకాశం కల్పిస్తుంది. గ్రామీణాభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో స్త్రీ నిధి నుండి రుణ సౌకర్యం కల్పించి ఇళ్లపై సోలార్ యూనిట్‌లు ఏర్పాటు చేసేలా ప్రణాళికలు రూపొందిస్తున్నారు. ఈ మేరకు మహిళా సంఘాల సభ్యులకు అధికారులు అవగాహన కల్పిస్తున్నారు. రాష్ట్ర పునరుద్ధరణీయ ఇంధన వనరుల అభివృద్ధి సంస్థ(టిఎస్ రెడ్కో) సౌర విద్యుత్ యూనిట్‌లు మంజూరు చేస్తుంది. ఇందులో భాగంగానే ఇప్పటికే పలు ప్రాంతాలకు అవసరాలకనుగుణంగా సోలార్ యూనిట్లు కూడా మంజూరు చేసింది. యూనిట్ల మంజూరుకు టిఎస్ రెడ్కో పలు నియమ నిబంధనలు కూడా రూపొందించి వాటి ప్రకారం యూనిట్లు మంజూరు చేయాలని నిర్ణయించింది. ఆర్‌సిసి మిద్దె కలిగిన ఇళ్లు ఉండాలి. రెడ్కో సంస్థ నిర్ణయించిన నెలవారీగా వచ్చే ఇంటి విద్యుత్ బిల్లు ప్రకారం యూనిట్‌ను మంజూరు చేస్తారు. మహిళా సంఘాలకు రాయితీపై యూనిట్లు మంజూరు చేసేలా సదరు సంస్థ నిర్ణయించింది. మహిళా సంఘాల సభ్యులకు 2 నుండి 3 కిలో వాట్‌ల సామర్థ్యం కలిగిన సౌర విద్యుత్ పలకలను సబ్సిడీపై మంజూరు చేస్తారు. అంతేగాక ఇంటిపై ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకుంటారు. 2 కిలోల వాట్‌ల సౌర విద్యుత్ యూనిట్ ద్వారా రోజు 8 యూనిట్‌ల విద్యుత్ ఉత్పత్తి అవుతుందని అధికారులు పేర్కొంటున్నారు. నెలకు 150 నుండి 250 యూనిట్‌ల వరకు విద్యుత్ వినియోగించే మధ్య తరగతి కుటుంబాలు 2 కిలో వాట్‌ల సామర్థ్యం కలిగిన సౌర విద్యుత్ యూనిట్‌ను ఏర్పాటు చేసుకోవాలి. 350 యూనిట్‌ల వరకు విద్యుత్ వినియోగించే వారు 3 కిలోవాట్‌ల సామర్థ్యం కలిగిన సౌర విద్యుత్‌ను ఏర్పాటు చేసుకుంటే సరిపోతుంది. సౌర విద్యుత్‌తో పలు ప్రయోజనాలు కలుగుతున్న నేపథ్యంలో స్త్రీ నిధి నుండి రుణ సదుపాయం కల్పించి మహిళా సంఘాల సభ్యులకు సోలార్ యూనిట్లు మంజూరు చేయనున్నారు. విద్యుత్ బిల్లులు కూడా తగ్గుతాయి. కిలో వాట్స్‌ను బట్టి యూనిట్ విలువలను ప్రభుత్వం నిర్ణయించింది. రాయితీలు సైతం యూనిట్ సామర్థ్యం, కిలోవాట్స్ ప్రకారం నిర్ణయించారు. యూనిట్ విలువ ప్రకారమే రాయితీ సౌకర్యం కూడా కల్పించారు. లబ్దిదారుల వాటా కూడా ఉంటుంది. లబ్దిదారులు చెల్లించాల్సిన ఈఎంఐ కూడా సంస్థ నిర్ణయించింది. ఈ అంశాలన్నింటిపై డిఆర్‌డిఎ అధికారులు మహిళలకు అవగాహన కల్పిస్తూ ఇళ్లపై సోలార్ యూనిట్ ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకుంటున్నారు. సౌర యూనిట్‌ల ద్వారా ఉత్పత్తి అయ్యే విద్యుత్ మిగిలితే పవర్ గ్రిడ్‌లకు విక్రయించుకునే అవకాశం కూడా టిఎస్ రెడ్కో కల్పిస్తుందని అధికారులు పేర్కొంటున్నారు. మిగిలిన విద్యుత్ విక్రయించగా వచ్చే ఆదాయంతో తీసుకున్న రుణాన్ని కూడా చెల్లించుకోవచ్చు. సౌర విద్యుత్ యూనిట్ ఏర్పాటు చేస్తే 20 - 25 ఏళ్ల వరకు పలకలు పనిచేస్తాయని పేర్కొంటున్నారు. లబ్దిదారులకు అవగాహన కల్పిస్తూ ఎంపిక కూడా చేస్తున్నారు. ఈ యూనిట్‌ల ఏర్పాటు విషయంలో గ్యారెంటీ కూడా ఇస్తున్నారు. మహిళా సంఘాల సభ్యులకు ఇదొక మంచి అవకాశం కావడంతో ఉపయోగించుకోవాలని అధికారులు కోరుతున్నారు.

## విద్యార్థులు చదువుతో పాటు క్రీడలలో రాణించాలి

ఏటూర్‌నాగారం, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త:

విద్యార్థులు చదువుతో పాటు క్రీడలలో రాణించాలి

కరాటే ఆత్మ స్థైర్యానికి ఎంతో దోహదపడుతుంది ఐటీడీఏ పీవో అంకిత్ అన్నారు. స్థానిక ఐ టిడీఏ గిరజన భవన్‌లో ఆదివారం సూర్య షోటోఖాన్ అకాఢమీ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర స్థాయి 5వ స్థాయి కరాటే ఛాంపియన్ షిఫ్ 2023 పోటీలను పీవో అంకిత్, ఏటూర్‌నాగారం ఏఎస్పి సంకీత్ , టోర్నమెంట్ పాయం సురేష్ , టోర్నమెంట్ రిఫరీ, జడ్జి చంద్రశేఖర్‌లు జ్యోతి ప్రజ్వళన చేసి ప్రారంభించారు. ఈ పోటీలలో తెలంగాణలోని 33 జిల్లాల నుంచి క రాటే విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పీవో మాట్లాడుతూ రాష్ట్ర స్థాయి పోటీలు గతంలో ఇతర జిల్లాల్లో జరిగేవని, ఇప్పుడు మన ప్రాంతంలో జరగడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. కరాటే ఆర్గనైజర్లు ఉచితంగా విద్యార్థులకు శిక్షణ ఇవ్వాలని కోరారు. విద్యార్థులకు కావాల్సిన ఏర్పాట్లు ఐటీడీఏ ద్వారా చేస్తామని ఈ స ందర్భంగా ఆయన అన్నారు. త్వరలో జెడ్పిహెచ్ఎస్, గురుకులం, ఆశ్రమ పాఠశాలలో కరాటే శిక్షణ తరగతులు ప్రారంభించేందుకు చర్యలు చేపడతామని అన్నారు. గతంలో ప్రత్యేక శిక్షణలు ఇచ్చామని ఈసందర్భంగా పీవో అన్నారు. అనంతరం ఏఎస్పి సంకీత్ మాట్లాడుతూ విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్ ఉంటుందని, ఇక్కడ ఉన్న ప్రతి విద్యార్థిగా ఉద్యోగస్థుడిగా స్థిరపడాలని ఆకాక్షించారు. విద్యార్థులు నక్సల్స్ వైపు గాని, వారి మాటలను కాని పట్టించుకోవద్దని అన్నారు. విద్యార్థినులపై జరుగుతున్న ఆకతాయిల ఆగాయిత్యాలను అరికటడతామని అన్నారు. ఎవరూ కూడా అపదలో ఉన్నప్పుడు భయపడకుండా ధైర్యంగా ఎదుర్కొవాలన్నారు. పోలీసుల సహాయం తీసుకోవాలని సూచించారు.

## విశాల షాపింగ్ మాల్
# ప్రారంభించిన టివి యాంకర్

మొదటి పేజీ తరువాయి...





**సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త:** పట్టణంలోని విశాల షాపింగ్ మాల్‌లో సిని నటి యాంకర్ సందడి చేశారు.అదివారం విశాల షాపింగ్ మాల్ ను సిని నటి అనసూయ ప్రారంభించారు. పట్టు వస్త్రాలు, సాంప్రదాయ వస్త్రాల నూతన విభాగాన్ని ప్రారంభించారు.వస్త్రలను డిజినైర్‌లు చాలా అందంగా ఉన్నాయని అన్నారు.విశాల షాపింగ్ లో ప్రజలందరికి సరసమైన ధరలకు లభించడం జరుగుతుందని అన్నారు.టివి యంకర్ అనసూయ చూడడానికి ప్రజలందరు పెద్ద ఎత్తున చేరుకున్నారు.

# సాంప్రదాయాలను పాటించాలి

మొదటి పేజీ తరువాయి...

ఈ కార్యక్రమాన్ని మంత్రి గంగుల కమలాకర్, పురపాలక సంఘం ఛైర్మెన్ రుద్ర రాజు, కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డీ వారాల ఆనంద్ లు ఆల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్ రెడ్డితో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి సరస్వతీ మాత విగ్రహానికి పూల మాల వేసి ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..ప్రతి విద్యార్థి చిన్నతనం నుంచే మేధాశక్తిని పెంచుకునే ప్రక్రియలో నిమగ్నమై ఇతరులతో పోటీ పడి వారిలో ఉన్న సద్గుణాలను నేర్చుకొని ఆదర్శవంతంగా ఉండాలన్నారు. సీఎం కేసీఆర్ తెలంగాణ రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో ముందంజలో నిలుపుతున్నారని, ప్రత్యేకంగా విద్యా రంగానికి నిధులు కేటాయిస్తూ అగ్రగామిగా నిలుపుతున్నారని కొనియాడారు. రుద్ర రాజు మాట్లాడుతూ..విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను ఏర్పరచుకొని వాటిని సాధించే దిశగా ప్రయత్నించాలని సూచించారు. ఉత్తమ విద్యనందిస్తున్న నరేందర్ రెడ్డికి ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. వారాల ఆనంద్ మాట్లాడుతూ..తల్లిదండ్రులు వారి పిల్లలకు ఎలాంటి ఒత్తిడి లేకుండా చదువుకునేందుకు వాతావరణాన్ని కల్పించాలని, కావాల్సిన వనరులకు చాలా ఖర్చుపెట్టకుండా ఉండాలని చెప్పారు. వేడుకలలో భాగంగా విద్యార్థులు ప్రదర్శించిన మహాభారతం, రామాయణం ఇతిహాత నృత్యాలు, మహారాజ కాన్సెప్ట్ చాలా ఆకర్షణీయంగా నిలిచాయి. అనంతరం విద్యా సంవత్సరంలో అద్భుతంగా రాణించిన వారికి బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



# సాగునీరు అందించడంలో ప్రభుత్వం విఫలం

కాల్వశ్రీరాంపూర్,ప్రభాతవార్త :



రైతులకు సాగునీరు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందని మాజీ ఎమ్మెల్యే పెద్దపల్లి కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ చింతకుంట విజయరమణారావు అన్నారు. పెద్దపల్లి జిల్లా కాల్వశ్రీరాంపూర్ మండలంలోని ఎదులపూర్ గ్రామంలో ఆదివారం సాగునీరు అందక ఎండిపోతున్న పంట పొలాలను మాజీ ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు, మాజీ ఎంపీపీ గోపగోని సారయ్యగౌడ్ లు రైతులతో కలిసి పంటలను పరిశీలించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ ఒక గుంట ఎండపోకుండ సాగునీరు అందిస్తామని చెప్పి రైతులు వేసుకున్న పొలాలకు సమయానికి నీరందక పొలాలన్నీ ఎండిపోతున్నాయని వారు అన్నారు. సాగునీరు అందక ఎదులపూర్ గ్రామంలో 60 ఎకరాలు పూర్తిగా ఎండిపోయాయని ఇంకా 100 ఎకరాల పొలాలు మీరు లేక ఎండిపోతున్నాయి అన్నారు. సాగునీరు అందక పొట్ట దశలో ఉన్న వరి పొలాలు పూర్తిగా నెరలు పారాయని రైతులు పెట్టిన పెట్టుపడి కూడా వచ్చే పరిస్థితి లేదన్నారు. ఇప్పటికైనా పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి స్పందించి ఎదులపూర్ గ్రామానికి నీరు అందించేలా చూడాలని లేనియెడల రైతులతో కలిసి కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ధర్నాలు చేస్తామన్నారు. నష్టపోయిన రైతులకు ప్రభుత్వం నష్టపరిహారం చెల్లించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ గోపగోని సారయ్యగౌడ్,కిసాన్ సేల్ మండల అధ్యక్షుడు గజనవేన సదయ్య, ఆనుస మోహన్‌రెడ్డి, నూనె హరీష్,దార సదా నందం, అరికటి సదానందం,జక్కుల కొమ రయ్య, దొంతరవేన రవీందర్,నెదురు అఖిల్, వంశీ, అజయ్,సురేష్,రాజయ్య, నరేష్, కుమార్, కేశవరెడ్డి తదితరులు పాల్గొన్నారు. నగదు అందజేసి మానవత్వాన్ని చాటు కున్నారు. ఈ కార్యక్రమంలో తంగళ్ళపల్లి ప్రవీణ్,శనవేణ రవి,కత్తుల రాజేందర్,కటుకూరి రంజిత్‌రెడ్డి, డి.శ్రీనివాస్,ముష్కి అశోక్ తదితరులు ఉన్నారు.

## ట్రాపిక్ పోలీస్ అధ్వర్యంలో స్పెషల్ డ్రైవ్

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త



వాహనాలకు నెంబర్ ప్లేట్ లేకుంటే జరిమాన విధించబడుతుందని పట్టణ సిఐ అనిల్ కుమార్ అన్నారు.జిల్లా ఎస్పి అఖిల్‌మహాజన్ అదేశాల మేరకు పట్టణంలోని చౌరస్తాలో శనివారం వాహనల స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు.ఈ సందర్భంగా సిఐ మాటాడుతూ వాహనాలకు నెంబర్ ప్లేట్ లేకుండా వాహనాలు నడపరాదని అన్నారు.మద్య సేవించి వాహనాలు నడపడరాదు అన్నారు.మైనార్‌లకు వాహనాలు ఇవ్వరాదని సూచించారు.వాహనం కు సంబందించిన పత్రాలు వాహనంలో ఉంచుకోవాలని అన్నారు.ఈ స్పెషల్ డ్రైవ్‌లో ట్రాపిక్ ఎస్ఐ రాజు,ఎస్ఐ చీనా నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## లొంకకేపారం సర్పంచ్ ఎండీ మంజూరు సతీమణి మృతి

రామగిరి,ఫిబ్రవరి26,ప్రభాతవార్త



మండలంలోని లొక్కకేసారం సర్పంచ్ ఎండీ మంజూరు సతీమణి సలేహబేగం ఆదివారం గుండెపోటుతో మరణించిది. ఈక్రమంలో మృతు దేహంను చూడాటానికి మండలంలోని వివిధ గ్రామాల సర్పంచులు. ఎంపీటీసీలు, వివిధ గ్రామాల వివిధ నాయకులు, ప్రజలు పెద్దఎత్తున స్వంత గ్రామంకు కల్వచర్లకు తరలివచ్చి మృతిదేహంకు నివాళ్ళర్పించారు. అదే విధంగా విషయం తెలుసుకున్న జిల్లా పరిషత్తు పుట్ట మధూకర్ సర్పంచ్ ఎండీ మంజూరు సతీమణి సలేహబేగం పార్థివ దేహంకు పూలమాల వేసి నివాళ్ళుర్పించారు. ఈసందర్భంగా సర్పంచ్ మంజూరుకు, కుటంబ సభ్యులకు సానూభూతి వ్యక్తం చేశారు.

# గ్రామశాఖ, అనుబంధ సంఘాల బిఆర్ఎస్ పార్టీ కుటుంబ సమావేశం

### వచ్చే ఎన్నికల్లో మంత్రి కొప్పులను భారీ మెజార్టీతో గెలిపించాలి బిఆర్ఎస్ పార్టీ మండల నాయకులు

గొల్లపల్లి,ప్రభాతవార్త :



జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలం రాఘవపట్నం గ్రామంలో తెలంగాణ రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ ఆదేశాల మేరకు బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు బొల్లం రమేష్,యూత్ అధ్యక్షులు చెవుల రవీంధర్,సర్పంచ్ రాగం శంకర్ ఆధ్వర్యంలో గ్రామశాఖ,అనుబంధ సంఘాల బిఆర్ఎస్ పార్టీ కుటుంబ సమావేశం ఆదివారం నిర్వ హించారు.ఈ సందర్భంగా బొల్లం రమేష్ మాట్లాడుతూ సమావేశంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని ప్రజల అవసరాలను గుర్తించి వారికి పార్టీ కార్యకర్తలు అందుబాటులో ఉండి పనిచేయాలని ప్రజల్లో ప్రభుత్వంపై విశ్వాసాన్ని పెంపొందించాలని, తెలియజేయాలని అన్నారు.చెవుల రవీంధర్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం (బిజెపి) 150 మెడికల్ కాలేజీలకు తెలంగాణకు ఒకటి కూడా ఇవ్వలేదని,నర్సింగ్ కాలేజిలు కూడా ఇవ్వలేదని,రైతుల కోసం సంవత్సరానికి రూ.1 లక్ష 45 కోట్లతో ఉచితంగా కరెంటు తెలంగాణకు ఇస్తే,కేంద్రం ప్రభుత్వం మాత్రం మోటర్లకు మీటర్లు పెట్టాలని చూస్తుందని, బడబాబులకు మాత్రం ఋణాలు మాఫీ చేస్తున్నదని విమర్శించారు.సర్పంచ్ శంకర్, ఎంపిటిసి సింగిరెడ్డి మధుకర్‌రెడ్డి మాట్లా డుతూ మంత్రి కొప్పుల ఈశ్వర్ 2001 నుండి తన రాజకీయ జీవితం ప్రారంభించి, తెలంగాణ ఉద్యమంలో రాజీ లేని పోరాటం జరిపి,ఇప్పటి వరకు ప్రతి ఎన్నికలో గెలుపొంది ధర్మపురి నియోజకవర్గం లోని ప్రజల ఆశీస్సులు అందుకొని ముఖ్యమంత్రి కెసిఆర్ మంత్రివర్గంలో షెడ్యూల్ కులాలు,ఆదివాసీలు,బలహీన వర్గాల సంక్షేమ శాఖ మంత్రిగా స్థానం సంపాదించారని,ధర్మపురి నియోజకవర్గాన్ని అభివృద్ధిపథంలో ముందుకు తీసుకువెళ్తున్నారన్నారని కాబట్టి వచ్చే ఎన్నికల్లో కూడా భారీ మెజార్టీతో మంత్రి కొప్పుల ఈశ్వర్‌ను గెలిపించుకోవాల్సిన భాధ్యత మనందరి మీద ఉన్నదని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఒడ్నాల అంజయ్య,బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు బుర్ర తిరుపతిగౌడ్, ముదిరాజ్ సంఘ అధ్యక్షులు ఇండ్ల లచ్చయ్య,గొల్లపల్లి బిఆర్ఎస్ పార్టీ మండల నాయకులు,యూత్ నాయకులు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.



## నేరాలు-దారుణాలు



### ఒంటరితనం భరించలేక వృద్ధుడు ఆత్మహత్య

గొల్లపల్లి,ప్రభాతవార్త :



జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండల కేంద్రంలోని ముస్కు నందిరెడ్డి (90) వృధ్ధుడు ఆదివారం రోజున పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నాడు.ఎస్సై దత్తాద్రి కథనం ప్రకారం నందిరెడ్డి భార్య భూదవ్వ ఆరోగ్యం బాగులేక ఎనిమిది నెలలుగా కూతురు వద్ద ఉంటూ వరంగల్ హాస్పిటల్‌లో చికిత్స పొందుతుంది.కొడుకు కూడా గతంలో చనిపోవడం,భార్యకు ఆరోగ్యం బాగులేక పోవడం తాను ఇక్కడ ఒంటరిగా కోడలు వద్ద ఉండడం వల్ల మనస్థాపం చెంది పురుగుల మందు త్రాగాడని,జగిత్యాల ఆసుపత్రికి తరలించి చికిత్స పొందుతూ ఉండగా మృతి చెందాడని,కోడలు సరోజ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై దత్తాద్రి పేర్కొన్నారు.

### చికిత్స పొందుతూ యువతి మృతి


గొల్లపల్లి,ప్రభాతవార్త :



జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలం రాఘవపట్నం గ్రామానికి చెందిన గుగ్గిళ్ల అనూష (24) యువతి ఈనెల 6న యాసిడ్ తాగగా ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఆదివారం మృతి చెందింది.ఎస్ఐ దత్తాద్రి తెలిపిన వివరాల ప్రకారం అనూష కొన్ని రోజులుగా కడుపు నొప్పితో బాధపడుతోంది.పలు ఆసుపత్రిలో చూపించుకున్న తగ్గకపోవడంతో మనస్థాపం చెంది బాత్రూం కడిగే యాసిడ్ తాగింది.దాంతో కుటుంబ సభ్యులు జగిత్యాల ఆసుపత్రికి తరలించారు.మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్‌కు తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందింది.మృతురాలి తండ్రి సత్తయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై దత్తాద్రి తెలిపారు.

### విద్యుత్ షాక్‌తో కోతి మృతి

కోనరావుపేట,ప్రభాతవార్త



కోనరావుపేట మండలం కనగర్తి గ్రామంలో ఆదివారం విద్యుత్ షాక్‌తో కోతి మృతి చెందింది. కోతి ఇండ్ల మీద నుంచి మరో ఇంటికి తాడే సమయంలో ప్రమాదవశాత్తు విద్యుత్ స్తంభం తీగల మీద పడడంతో అక్కక్కడికే మృతి చెందింది. ఈ ఘటనను చూసిన స్థానికులు ఆయ్యో పాపం కోతి మృతి చెందిందని సానుభూతి ప్రకటించారు.

# పుస్తకాలు చదివితే కొత్త విషయాలు తెలుస్తాయి

**-అడిగే శ్రీనివాస్**

<u>కరీంనగర్ ఎడ్యుకేషన్, ప్రభాత వార్త...</u>

పుస్తకాలు చదవడం వల్ల కొత్త విషయాలు తెలుస్తాయని అడిగే శ్రీనివాస్ అన్నారు. ఆదివారం కరీంనగర్‌లోని స్థానిక ఎస్వీ జేసీకళాశాలలో అడిగే శ్రీనివాస్ మోటివేషన్ ప్రసంగం నిర్వహించారు. స్థానిక తీగల గుట్టపల్లిలోని బాలుర కళాశాలలో విద్యార్థులతో చదువు గురించి చెప్పారు. ఆయన మాట్లాడుతూ..ఎందరో తమ అనుభవాల నుంచి ఎంతోకాలంగా నమ్మిన దాని కోసం ప్రయత్నించి సక్సెస్ అయ్యి వారి ఎక్స్‌పీరియన్స్ ఒక పుస్తకంలో రాసి ఉంచడం, ఇలాంటి పుస్తకాన్ని



చదవడం వల్ల మనకు ఎదురయ్యే సమస్యలకు పరిష్కా రాలను సులభంగా పరిష్కరించ వచ్చన్నారు. మనం ఆలోచించే విధానంలో, అర్థం చేసుకునే విధానంలో, ఈ లోకాన్ని చూసే విధానంలో మార్పు వస్తుందన్నారు. మనం ఊహించని ఎన్నో విషయాలు మన సొంత మవుతా యన్నారు. ఈ కార్యక్ర మంలో కళాశాల కరస్పాండెంట్ మహేందర్ రెడ్డి, బాలుర క్యాంపస్ ప్రిన్సిపాల్ ఎంవీ వర ప్రసాద్, బాలికల క్యాంపస్ ప్రిన్సిపాల్ కాంతాల రామ్ రెడ్డి, డైరెక్టర్లు హరికృష్ణ, వంగల సంతోష్ రెడ్డి, అధ్యాపక బృందం, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## కరాటే పోటీల్లో గోల్డ్ మెడల్ సాధించిన చిన్నారి చిట్టిమల్ల విధాన్ షణ్ముఖ

<u>జమ్మికుంట, ప్రభాత వార్త:</u>



కరీంనగర్ అంబేద్కర్ స్టేడియంలో 7వ ఇంటర్ స్టేట్ ఓపెన్ ఛాంపియన్ షిప్ కరాటే పోటీల్లో జమ్మికుంట పట్టణానికి చెందిన చిన్నారి చిట్టిమల్ల విధాన్ షణ్ముఖ అత్యంత ప్రతిభ కనబరిచి గోల్డ్‌మెడల్ సాధించారు. జమ్మికుంట పట్టణంలోని ప్రముఖ రైస్‌మిల్లర్ మహేశ్వర ట్రేడింగ్ కంపెనీ యాజమాని చిట్టిమల్ల శ్రీమన్నారాయణ కుమారుడు విధాన్ షణ్ముఖ తన కరాటేలో గోల్డ్ మెడల్ సాధించి అబ్బుర పరిచారు. జమ్మికుంట పట్టణ ప్రజలు ఆచార్యులు చిన్నారిని అభినందించారు. చిన్నారి కనబరిచిన ప్రతిభకు స్టేడియం మొత్తం పెద్ద ఎత్తున ప్రజలు చప్పట్లతో ఘన స్వాగతం పలికారు.

## విశ్వబ్రాహ్మణ స్వర్ణకారుల సంఘం ఆధ్వర్యంలో కేటీఆర్‌కు విన్నపం

<u>ముస్తాబాద్, ప్రభాతవార్త :</u>



మండల కేంద్రంలోని శ్రీమద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి దేవాలయ ఆవరణలో మండల విశ్వబ్రాహ్మణ స్వర్ణకారుల సంఘం సమావేశం నిర్వహించారు. అనంతరం మీడియాతో వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ప్రతి కులానికి కమ్యూనిటీ హాళ్లు, కులదైవ దేవాల యాల వద్దకు సీసీ రోడ్డు, హైమాస్ లైట్లు ఏర్పాటు చేయడం అభినంద నీయం అందులో భాగంగానే మా ఆరాధ్య దైవమైన పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి దేవస్థానానికి సీసీ రోడ్డుతో పాటు హైమాస్ లైట్లు బుడిగ జంగాల కాలనీ నుండి దేవాలయం పక్కన గల కెనాల్ మీదుగా సిద్దిపేట ప్రధాన రోడ్డు వరకు రోడ్డు నిర్మాణం చేపట్టాలని ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం ప్రాణత్యాగం చేసిన కాశీలో శ్రీకాంతచారి విగ్రహం కొత్త బస్టాండ్ ప్రాంతంలో పెట్టుటకు అనుమతి ఇప్పించగలరని మీడియా సమావేశంలో సంఘం తరపున మంత్రి కేటిఆర్‌నకు విన్నవించారు. ఈ కార్యక్రమంలో చింతోజు బాలయ్య, చింతోజు సంతోష్, చిలుముల నవీన్, టి.సతీష్, డి.అనిల్, చింతోజు శ్రీనివాస్, వి.శ్రీనివాస్, వి.శ్రీకాంత్, పి.ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## మిత్రునికి ఆర్థిక సహాయం

<u>కాల్వశ్రీరాంపూర్,ప్రభాతవార్త :</u>

కాల్వశ్రీరాంపూర్ మండలంలోని గంగారం గ్రామానికి చెందిన కొంద్ర కొమురయ్య గత కొన్ని రోజులుగా అనారోగ్యానికి గురై మంచం పట్టాడు. 1998-99 పదవ తరగతి చదువుకున్న తోటి స్నేహితులు ఆదివారం గంగారం గ్రామంలో బాధితుని కొమురయ్యను పరామర్శించి 25వేల నగదు అందజేసి మానవత్వాన్ని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో తంగళ్ళపల్లి ప్రవీణ్,శనవేణ రవి,కత్తుల రాజేందర్,కటుకూరి రంజిత్‌రెడ్డి,డి. శ్రీనివాస్, ముష్కి అశోక్ తదితరులు ఉన్నారు.

## మన్ కి బాత్ కార్యక్రమం వీక్షించిన బిజెపి నాయకులు

<u>జమ్మికుంట రూరల్, ప్రభాత వార్త:</u>



జమ్మికుంట పట్టణంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ మన్ కిబాత్ కార్యక్రమాన్ని కార్యకర్తలు, ప్రజలతో కలిసి బిజెపి నాయకులు వీక్షించారు. 189 పోలింగ్ బూత్ అధ్యక్షులు పొనగంటి రవి కుమార్ (పిజెఆర్) శక్తి ఇంచార్జ్, పర్యవేక్షకులు ఆకుల రాజేందర్ ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో పొనగంటి శంకరయ్య, గాండ్ల సంపత్, పొనగంటి ప్రశాంత్, న్యాలకంటి రవీందర్, కోరే సదానందం, పొనగంటి సతీష్, ఫ్లెక్స్ బోనగిరి శ్రీధర్, సీరియల విజయ్, పొనగంటి సాయి, బాలాజీ, అక్షయ్, నాగరాజు, ప్రశాంత్, బోనగిరి అరుణ్, బోనగిరి అంజి, పొనగంటి శ్రీనివాస్, సాయి తదితరులు పాల్గొన్నారు.

## వేములవాడ రూరల్ పోలీసుల ఆధ్వర్యంలో వాహనాల స్పెషల్ డ్రైవ్

**- నెంబర్ ప్లేట్‌లేని పలు వాహనాలకు జరిమానాలు**

**- ప్రతిఒక్కరూ రోడ్డు భద్రత నియమ నిబంధనలు పాటించాలి**

**- ఎస్ఐ నాగరాజు**

<u>వేములవాడ, ప్రభాతవార్త :</u>




వేములవాడ రూరల్ మండల పరిధిలో పలు గ్రామాలలో జిల్లా ఎస్పీ అఖిల్ మహజన్ ఆదేశాల మేరకు వేములవాడ రూరల్ ఎస్ఐ నాగరాజు ఆధ్వర్యంలో స్పెషల్ డ్రైవ్ వాహనాల తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ నాగరాజు మాట్లాడుతూ నెంబర్ ప్లేట్ లేని వాహనాలపై జరిమానాలు విధించడం జరిగింది అని, ప్రతిఒక్కరూ విధిగా సరైన నెంబర్ ప్లేట్‌లను బిగించాలని, హెల్మెట్ తప్పకుండా ధరించాలని, ప్రతిఒక్కరూ రోడ్డు భద్రత నియమాలపై అవగాహన కలిగి ఉండాలని, రోడ్డు నియమాలు పాటించాలన్నారు. కారులో ఏసీ కూలింగ్ కోసం బ్లాక్ కూలింగ్ పేపర్ వేస్తున్నారని, కూలింగ్ బ్లాక్ పేపర్ వల్ల ఇబ్బందులు ఎదుర్కొవలసి వస్తుందని అట్టి వారికి కూడా జరిమానా విధించడం జరుగుతుదని బ్లాక్ పేపర్ వేయవద్దని సూచించారు.




## జమ్మికుంట శ్రీ సరస్వతి శిశు మందిర్ లో ఘనంగా స్వర్ణ జయంతి ఉత్సవాలు

**-- శ్రీ సరస్వతి శిశు మందిర్ ఇంగ్లీష్ మీడియం**

**పాఠశాల పూర్వ ఆచార్యుల సమావేశం**

<u>జమ్మికుంట, ప్రభాత వార్త:</u>



జమ్మికుంట పట్టణంలోని శ్రీ సరస్వతి శిశు మందిర్ ఇంగ్లీష్ మీడియంలో ఘనంగా స్వర్ణ జయంతి ఉత్సవాలు నిర్వహించారు. శ్రీ సరస్వతి శిశు మందిర్ జమ్మికుంట పాఠశాల స్థాపించిన 50 సంవత్సరాలు అవుతున్న సందర్భంగా స్వర్ణ జయంతి ఉత్సవాల్లో భాగంగా ఆదివారం పాఠశాల ఆవరణలో పూర్వ ఆచార్యుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పూర్వ ప్రధానాచార్యులు, పూర్వాచార్యులు, పూర్వ విద్యార్థుల కలిసి 50 మంది వరకు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో తేజ, రాజమౌళి, పాఠశాల సమితి ఉపాధ్యక్షులు గుండా తిరుపతి, కార్యదర్శి ఆకుల రాజేందర్, ప్రబంధం కారిణి అధ్యక్షులు శీలం శ్రీనివాస్, బుర్ర శివయ్య, నీలకంఠం, శ్రీమన్నారాయణ, పాఠశాల ప్రధానాచార్యులు గురుకుల సుదర్శన్, ఆచార్యులు తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి సర్పంచ్ పరామర్శ

**-- ఆర్థిక సహాయం**

<u>వీణవంక, ప్రభాత వార్త:</u>



వీణవంక మండలం లస్మక్కపల్లి గ్రామానికి చెందిన దాసారపు మాణిక్యం ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా ఆదివారం సమాచారం అందుకున్న గ్రామ సర్పంచ్ దాసరపు సుజాత, లక్ష్మణ్ మృతికి గల కారణాలను తెలుసుకుని కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. అనంతరం వారికి 3వేల ఆర్థిక సహాయం అందించారు. ఆమె వెంట వార్డు సభ్యులు మధు, సంపత్, శ్రీనివాస్, శ్రీలతతో పాటు తదితరులు ఉన్నారు.

## చందుర్తిలో పోలీసుల స్పెషల్ డ్రైవ్

<u>చందుర్తి, ప్రభాతవార్త :</u>



జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు స్పెషల్ డ్రైవ్‌లో భాగంగా చందుర్తి పోలీసులు ఆదివారం వాహనాల తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా నెంబర్ ప్లేట్ లేని వాహనాలు పట్టుకొని జరిమానా విధించారు. నెంబరు ప్లేట్‌లేని వాహనాలకు నెంబర్ ప్లేట్ ఎంచుకోవాలని కోరారు. కారులో ఏసీ కూలింగ్ కోసం అద్దాలకు బ్లాక్ పేపర్ వేస్తున్నారని, కూలింగ్ బ్లాక్ పేపర్ వల్ల ఇబ్బంది ఎదుర్కొవలసి వస్తుందని, ఏ వాహనదారుడు కూలింగ్ బ్లాక్ పేపర్ వేయవద్దని వాహనదారులను హెచ్చరించారు. ఎస్ఐ అందుబాటులో లేకపోవడంతో సిబ్బంది కొంతమంది వాహనదారుల వద్ద చేతివాటం ప్రదర్శించినట్లు ఆరోపణలు వినిపించాయి.

# జగిత్యాల వార్త

## అయ్యప్ప దేవాలయంలో జడ్పీచైర్మన్ దంపతుల పూజలు

మంథని - ప్రభాతవార్త



మంథని పట్టణంలోని శ్రీ అయ్యప్ప దేవాలయంలో గత రెండు రోజులనుండి జరుగుతున్న మహాకుంభాభిషేకం కార్యక్రమంలో భాగంగా ఆదివారం జడ్పీ చైర్మన్ పుట్ట మధు, మున్సిపల్ చైర్మన్ పుట్ట శైలజ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు అయ్యప ్ప సా ్వమి వారి అనుగ్రహంతో మంథని నియోకవర్గంలోని ప్రజలందరు సుఖసంతోషాలతో ఉండాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమం అయ్యప్పదేవాలయం అధ ్యక్షుడు ఒడ్నాల శ్రీనివాస్, ఉపాధ్యక్షుడు మల్క రామారావు, గౌరవ అధ్యక్షుడు కొమురవెల్లి విజయ్‌కుమార్, ఎంఎస్‌రెడ్డి, గుండా రాజు, జక్కుల చంద్రశేఖర్, పోచం తదితరులు జడ్పీచైర్మన్ దంపతులను శాలువాతో సన్మానించారు.

## వినియోగదారుల హక్కుల పై ప్రతి ఒక్కరికి అవగాహన కల్గిఉండాలి

### - జడ్పీ చైర్మన్ పుట్ట మధు

మంథని - ప్రభాతవార్త



వినియోగదారుల హకు ్కలపై ప్రతి ఒక్కరికి అవగాహన కల్పించే విధంగా వినియోగ దారుల హక్కుల సంస్థ కృషిచేయాలని జడ్పీ చైర్మన్ పుట్ట మధు అన్నారు. ఆదివారం రాజగృహాలో వినియోగదారుల హక్కుల సంస్థ గొడ స్టిక ్కర్‌ను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు నిత్యవసర వస్తువుల కొనుగోలులో వినియోగదారులకు అనేక హక్కులు ఉంటాయని అలాంటి విషయాలను ప్రజలకు వివరించి అవగాహన కల్పించాలన్నారు. ఇలాంటి సామాజిక అంశాలపైన అవగాహన కల్పించాల్సిన భాధ్యత ప్రజాప్రతినిధులపైన ఉంటుందన్నారు. వినియోగదారులకు వారి హక్కులను తెలియజేసి వారిలో చైతన్య తీసుకవచ్చి హక్కులు వినియోగించుకునే విధంగా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ ఆరెపల్లి కుమార్, ఎక్లాస్‌పూర్ సర్పంచ్ చెన్నవేన సదానందం, బత్తుల సత్యనారాయణతో పాటు వినియోగ దారుల హక్కుల సంస్థ సభ్యులు పాల్గొన్నారు.

## లేగదూడపై వీధి కుక్కల దాడి

రుద్రంగి, ప్రభాతవార్త :



రుద్రంగి మండల కేంద్రానికి చెందిన దయ్యాల నర్సయ్య అనే రైతుకు చెందిన లేగదూడపై శనివారం రాత్రి దాదావు ఆరు కుక్కలు దాడిచేసినట్లు రైతు తెలిపాడు. ఈ దాడిలో దూడ తీవ్రంగా గాయపడింది. ఆ ప్రాంతంలో దాదాపు ఒక పది పిచ్చికుక్కలు సంచరిస్తున్నాయని కాలనీవాసులు తెలిపారు.

# రాష్ట్రంలో అరాచక పాలన

**ప్రజల ప్రాణాలకు,దేవుని మాన్యలకు రక్షణ లేదు**

**హత్యలు,అత్యాచారాలు,స్కాం,స్కామ్‌లకు కేరాఫ్‌గా తెలంగాణ**

**జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు విజయలక్ష్మిదేవేంధర్‌రెడ్డి**



జగిత్యాల,ప్రభాతవార్త : రాష్ట్రంలో జరుగుతున్న అరాచక పాలనకు చరమగీతం పాడాల్సిన అవసరం ఆసన్నమైందని జిల్లా మహిళ కాంగ్రెస్ అధ్యక్షురాలు తాటిపర్తి విజయలక్ష్మిదేవేంధర్‌రెడ్డి అన్నారు. జగిత్యాలలో నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ రాష్ట్రంలో అరాచకం తాండవించిందని, హత్యలు, అత్యాచారాలు, దోపిడిలు, దొంగతనాలు, స్కీమ్‌లు, స్కామ్‌లకు కేరాఫ్‌గా తెలంగాణ రాష్ట్రం ఖ్యాతి గడిస్తుందని ఏద్దేవా చేశారు. కేసిఆర్ ఎక్కడ అడుగు పెడితే అక్కడ సర్వనా శమేనని అన్నారు. ప్రతిష్టాత్మకంగా నిర్మించిన యాదాద్రి ఆలయంలో వరదలు భీభత్సమ్ సృష్టించగా, ఇటీవలే ప్రారంభంకు సిద్దమైన రాష్ట్ర సెక్రెటరీయేట్లో మంటలు చెలరేగాయని గుర్తు చేశారు. కొండగట్టు పర్యటనకు వచ్చిన సందర్భంలో అదే రోజు బస్సు ప్రమాదం జరిగి ఒక వ్యక్తి మరణించగా, కెసిఆర్ పర్యటన ముగిసిన పదిరోజులు గడవక ముందే చారిత్రాక నేపథ్యం కలిగిన కొండగుట్టు క్షేత్రంలో దొంగలు పడి, సుమారు రూ.10 లక్షలు సొత్తు అపహారణకు గురైన ఘటన విచారకరం అన్నారు. ఓ వైపు మెడికల్ విద్యార్థినిలపై వేదింపులు, మెడికో విద్యార్థుల అత్యాచారాలు, వేధింపు లతో తెలంగాణ రాష్ట్రంలో అరాచకం నెలకొంద న్నారు. ఇప్పటికైనా హంగులు, ఆర్బాటాలు, అరచేతిలో వైకుంఠంతో ప్రజలను మోసం చేయకుండా, వాస్తవపరిస్థితిని దృష్టిలో ఉంచుకొని ప్రజలకు మెరుగైన సేవలు అందేలా చూడాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వంపై ఉంద న్నారు. సంక్షేమం, అభివృద్ధి మాటల్లో కాకుండా చేతల్లో చూపాలని విజయలక్ష్మి హితవు పలికారు.

## సృజనాత్మకతకు సానబెట్టాలి

### రిహాబిలిటేషన్ సైకాలజిస్టు డా.అట్ల శ్రీనివాస్ రెడ్డి

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :



స్థానిక ఐరిష్ పాఠశాల వార్షికోత్సవ వేడుకల్లో డా.అట్ల శ్రీనివాస్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై సృజనాత్మక ఆలోచనలకు సాన బెట్టాలని అన్నారు. జ్యోతి ప్రజ్వలన చేసిన అనంతరం డా.అట్ల మాట్లాడుతూ వినూతన ఆలోచనలను పిల్లలలో పెంపొందించే విధంగా తల్లిదండ్రులు తగు జాగ్రత్తలు తీసుకోవాలి, పిల్లలతో ఎక్కువ సమయం గడపాల్సిన అవసరం, అరమరికలు లేని బాల్య జీవితాన్ని అనుభవించేలా తల్లిదండ్రులుగా తమ బాధ్యతను నిర్వర్తించాలి. స్వేచ్ఛాయుత వాతావరణంలో ఎదిగిన పిల్లలు భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అధిరోహిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ గుండా జలజ, అకాడెమిక్ అడ్వ యిజర్ గుండా చెన్నరాడ్డి. డా.బోడ మహిపాల్‌రెడ్డి, అసిస్టెంట్ ప్రొ.ఎస్ఆర్ఆర్ పిజి కాలేజి, వైద్యులు శిరవేణి తిరుపతి పాల్గొన్నారు.

## నిరుపేద వైద్యం కోసం ఎల్ఓసి అందజేత

చందుర్తి, ప్రభాతవార్త :



చందుర్తి మండలం లింగంపేట గ్రామానికి చెందిన లింగంపెల్లి భవాని గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతుండగా చికిత్స కోసం అనేక ఆసుపత్రులు తిరిగినప్పటికీ ఫలితం లేకపోవడంతో ఖరీదైన వైద్యం కోసం చేతిలో చిల్లిగవ్వ లేకపోవడంతో చేసేదేమీ లేక ఇబ్బందిపడుతున్న విషయం మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ అశోక్ ఎమ్మెల్యే చెన్నమనేని రమేష్‌బాబు దృష్టికి తీసుకెళ్లగా వెంటనే రూ.2 లక్షల 50 వేల ఎల్ఓసి మంజూరు చేయించారు. ఈ ఎల్వోసి కాపీని ఆదివారం బాధిత కుటుంబానికి అందజేశారు. ఈ సందర్భంగా మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ దప్పుల అశోక్ మాట్లాడుతూ లింగంపేట గ్రామానికి చెందిన నిరుపేదలకు ఎల్వోసి ఇప్పించి ఆదుకోవడం శుభపరిణామం అన్నారు. ఎమ్మెల్యే రమేష్‌బాబుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షులు ఆకుల ఎల్లయ్య, ఉపసర్పంచ్ ముకుందరావు, నాయకులు తర్రె లక్ష్మణ్, ఈగ రాజేశం, శ్రీరాముల నారాయణ, బోయిని రాజు, అల్వాల నర్సయ్య, శ్రీరాముల గంగరాజం, కొండపల్కల లక్ష్మణ్‌రావు, మారుపాక రాజు, గొళ్ళెం రవి, తర్రె ఆనందం, పులి నర్సయ్య, నిట్టు రాములు, పురుగుల సతీష్, దొకె రాజయ్య, గుడిసె రాజయ్య, గుంటి ఐలయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఆవాస విద్యార్థులకు యూనిఫాం పంపిణీ

జగిత్యాల టౌన్,ప్రభాతవార్త :



సేవా భారతి ఆధ్వర్యంలో గ్రామీణ నిరుపేద, దళిత విద్యార్థుల కోసం ఏర్పాటు చేసిన వాల్మీకి ఆవాస విద్యార్థులకు మెట్‌పల్లికి చెందిన కోట గంగజీవన్-స్నేహలత దంపతులు పాఠశాల యూనిఫార్మ్ అందజేశారు. ఆవాసంలోని 30 మంది విద్యార్థులకు రూ.25 వేలు విలువచేసే దుస్తులను కోట గంగ జీవన్-స్నేహలత దంపతుల కుమారుడు అమెరికాలో ఉంటున్న నిశాంత్ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని ఆదివారం ఆవాసంలో నిర్వహించిన కార్యక్రమంలో అందజేశారు. ఈ సందర్భంగా సేవా భారతి తెలంగాణ ప్రాంత కార్యదర్శి సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ గ్రామీణ నిరుపేద, నిరక్షరాస్య కుటుంబాలకు చెందిన విద్యార్థులను ఎంపిక చేసి వాల్మీకి ఆవాసంలో ఉచిత విద్య, వసతితో పాటు ఇతర సౌకర్యాలను కల్పిస్తున్నామన్నారు. సమాజంలోని వాల్మీకి ఆవాసంలో విద్యను అభ్యసించిన కొంతమంది విద్యార్థులు రాష్ట్రంలో పలు సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నారని తెలిపారు. సమాజ సహకారంతో ఎదిగి, తిరిగి సమాజానికి తమ వంతు సేవ చేయాలనే గొప్ప ఆలోచన కలిగేలా విద్యార్థులను తీర్చిదిద్దుతున్న వాల్మీకి ఆవాస నిర్వాహకులను అభినందించారు. కోట గంగ జీవన్ మాట్లాడుతూ విద్యార్థులు తమ ముందున్న లక్ష్యాన్ని సాధించేందుకు నిరంతరం కష్టపడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆవాస సభ్యులు డా.భీమనాథ్ని శంకర్, డాక్టర్ గౌడ జనార్ధన్, ఆవాస కార్యదర్శి నందేలి మదన్‌మోహన్‌రావు, సిరిపురం శ్రీనివాస్, ఎన్నమనేని అశోక్‌రావు, సంపూర్ణ చారి, ఆవాస ప్రముఖ్ సుద్దాల మల్లేశం, మెట్‌పల్లి లయన్స్ క్లబ్ అధ్యక్షుడు కటుకం రాకేష్, విజయకృష్ణ, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

## మెడికల్ రియంబర్స్‌మెంట్‌పై ప్రభుత్వ వివరణాత్మక ఉత్తర్వులు

జగిత్యాల,ప్రభాతవార్త :



ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్స్ ప్రైవేట్ హెల్త్ ఇన్సూరెన్స్ తీసుకొని వైద్య ఖర్చులను ఆ సంస్థ నుండి పొంది తిరిగి ఆ ఉన్న వైద్య ఖర్చును తిరిగి ప్రభుత్వ మెడికల్ రీయంబర్స్మెంట్ ప్రభుత్వం నుంచి పొందవచ్చునా అనే దానిపై ప్రభుత్వం జివో ఎమ్మెస్ నెంబర్ 77 ద్వారా వివరణాత్మక ఉత్తర్వులు జారీ చేశారని తెలంగాణ పెన్షనర్స్ అసోసియేషన్ జగిత్యాల జిల్లా అధ్యక్షుడు హరి అశోక్‌కుమార్ ఉద్యోగుల, పెన్షనర్స్ సమాచారం కోసం తెలిపారు. ప్రభుత్వ ఉద్యోగి ప్రైవేటు హెల్త్ ఇన్సూరెన్స్ తీసుకుంటే ఆ సంస్థ నుండి డబ్బులు పొందవచ్చునని, తిరిగి ప్రభుత్వ మెడికల్ రీయంబర్స్మెంట్ నుండి కూడా పొందవచ్చునని, కానీ వైద్య ఖర్చులకైన మొత్తం బిల్ కంటే ఎక్కువగా క్లెయిమ్ చేయరాదని ఆ ఉత్తర్వుల్లో వివరించాలని హరి అశోక్ కుమార్ తెలిపారు.

మెటుపల్లి వార్త

# రాష్ట్రంలో అధికారంలోకి రాబోయేది బిజెపి ప్రభుత్వమే

**-ప్రజా గోస-బిజెపి భరోసాలో బిజెపి శ్రేణులు**



మల్లాపూర్ - ప్రభాతవార్త : మండలంలోని సిర్పూర్, నడికుడ మల్లాపూర్ మండల బూత్ 72,73,74,75 శక్తి కేంద్రం ఇంచార్జి తోట రమేష్, బూత్ అధ్యక్షుడు రేగుంట సాయికుమార ; నల్ల శేఖర్, బండారి నరేష్, బండ్ల నరేష్ల ఆధ్వర్యంలో ఆదివారం బిజెపి స్ట్రీట్ కార్నర్ సమావేశం జరిగింది. ఇట్టి సమావేశానికి బిజెపి మండలాధ్యక్షుడు ముద్దం సత్య నారాయణ గౌడ్ సమక్షంలో ముఖ్య అతిథులుగా హాజరైన బిజెపి భరోసా జిల్లా కో ఆర్డినేటర్ సాంబారి ప్రభాకర్, నియోజకవర్గ ఇంచార్జి డా.జెఎన్. వెంకట్, రాష్ట్ర నాయకురాలు తుల ఉమాలు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ పాలనలో జరిగిన వైఫల్యాలను వివరిస్తూ రాబోయే ఎన్నికల్లో అధికారంలోకి వచ్చేది ఖచ్చితంగా బిజెపి ప్రభుత్వమేనని ప్రజలకు భరోసా ఇచ్చారు. సమావేశంలో పాల్గొన్న అందరితో బిజెపి పోరాటానికి మద్దతుగా 6359 119 119 నెంబర్కి మిస్ కాల్ ఇప్పించారు. రండి కదలిరండి బిజెపితో భుజం కలపండి అభివృద్ధికై అడుగు వేయండి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు నర్సయ్య, పోశెట్టి, క్రాంతి, మహేష్, తిరుపతి, ప్రవీణ్, కార్యకర్తలు, బూత్ కమిటీ సభ్యులు, ప్రజలు పాల్గొన్నారు.

# నిరుపేద కుటుంబానికి ఆర్థికసాయం

మల్లాపూర్ - ప్రభాతవార్త :



మండలంలోని వెంపల్లి గ్రామానికి చెందిన నిరుపేద కుటుంబానికి చెందిన ముక్కెర లక్ష్మణ్ అనారోగ్యంతో ఇటీవల మృతి చెందగా మృతుని కుటుంబ ఆర్థిక పరిస్థితులను స్థానిక వార్డు సభ్యుడు మహేష్ ద్వారా తెలుసుకున్న మల్లాపూర్ మండల కేంద్రానికి చెందిన భవాని టెంట్హౌజ్ యాజమాని ముక్కెర రాకేష్ ఆదివారం 50కెజిల బియ్యాన్ని కుటుంబ సభ్యులకు సాయంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యుడు మ్యాకల మహేష్, వానం రాకేష్, కంటే అజయ్, భారతపు దేవేందర్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రమాదం బారిన పడకుండా మిషన్ భగీరథ గుంతలను పూడ్చివేయాలి

**-తవ్విన గుంతలను పూడ్చకుండా నిర్లక్ష్యం వహిస్తున్న అధికారులు**

**-మార్కాజి ఇంతేజామి కమిటీ పట్టణాధ్యక్షుడు ఖుతుబోద్దిన్**

మెట్పల్లి అర్బన్ - ప్రభాతవార్త : పట్టణంలోని పలు చోట్ల మిషన్ భగీరథ పైప్లైన్ నిమిత్తం తవ్విన గుంతలను సంబంధితాధికారులు ప్రజలు ప్రమాదం బారిన పడక ముందే పూడ్చివేసి ప్రజల ప్రాణాలను కాపాడాలని మార్కాజి ఇంతేజామి కమిటీ పట్టణాధ్యక్షుడు మహ్మద్ ఖుతుబోద్దిన్ పాషా అధికారులను కోరారు. ఆదివారం పట్టణంలోని అంగడి బజార్లోని కబ్రస్థాన్ వద్ద ఏర్పడిన మిషన్ భగీరథ గుంతపై పూడ్చివేత పనులను ఖుతు బోద్దిన్ పాషా పరిశీలించారు. ఈమేరకు ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఇంటింటికి త్రాగు నీరు అందించాలని ఉద్దేశంతో చేపట్టిన మిషన్ భగీరథ పథకం అధికారులకు కాసులు కురిపి స్తుందని, పట్టణంలో ఎక్కడ చూసినా భగీరథ కలెక్షన్ల పేరిట గుంతలను తవ్వుతూ వాటిని పూడ్చకుండా నిర్లక్ష్యంగా వ్యవహ రించడంతో పట్టణ ప్రజలు ప్రమాదాల బారిన పడుతు న్నారు. ఇట్టి గుంతలపై మున్సిపల్ కార్యాల యంలో ఫిర్యాదు చేస్తే మిషన్ భగీరథ అధికారులకు మున్సిపల్ అధికారులు ఎన్నిసార్లు గుంతలను పూడ్చివేయాలని సూచించిన పట్టించు కోవడం లేదని సమాధానం ఇస్తున్నారాన్నారు. ఇట్టి గుంతలను పూడ్చే బాధ్యత ఎవరిదని ప్రశ్నించారు.



# మంథని గాన గంధర్వుడు గంగా రాజు మృతి

మంథని - ప్రభాతవార్త



మంథని గాన గంధర్వునిగా పేరుగాంచిన గంగా రాజు (65) శని వారం రాత్రి ఆకస్మికంగా మృతి చెందారు. ఆధ్యాత్మిక కేంద్రంగా ప్రసిద్ధి గాంచిన మంథని పట్టణంలోని దేవాల యాల్లో భజన కార్యక్రమాలు జరిగి నను, సాంస్కృతి, జానపద కార్యక్రమాలు జరిగినా గంగా రాజు లేనిది జరిగేవి కావు. ప్రతి కార్యక్రమంలో గంగా రాజు గానం వినపడాల్సిందే. ఆయన పాడిన జానపద, సినీ, భక్తి పాటలు ఇప్పటికి మంథని ప్రజలు మరిచిపోలేరు. గంగా రాజు పాడిన పాటల్లో దిగిరా దివినుంచి భువికి దిగిరా అనే పాటకు భక్తులు మంత్రముగ్ధులైయ్యేవారు. పట్టణంలోని శ్రీ లక్ష్మినారాయణస్వామి దేవాలయం చైర్మగా పనిచేసిన గంగా రాజు దేవాలయం అభివృద్ధి కోసం ఎన్ఆర్ఐ ల ద్వార విరాళాలు సేకరించి అభివృద్ధి పనులు నిర్వహించారు. గంగా రాజు మృతిపట్ల పట్టణంలోని అనేక మంది తమ ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేస్తున్నారు. ఆయన లేని లోటు పూడ్చలేనిదని పేర్కొన్నారు.

# ఎస్బిఐ సేవలను సద్వినియోగం చేసుకోండి

మంథని రూరల్ - ప్రభాతవార్త



ఎస్బిఐ సేవలను కస్టమర్లు సద్వినియోగం చేసుకోవాలని మంథని స్టేట్బ్యాంక్ఆఫ్ ఇండియా వ్యవసాయ అభివృద్ది శాఖ చీఫ్ మేనేజర్ వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. ఆదివారం మండలంలోని కాకర్లపల్లి, అక్కెపల్లి, సూరయ్యపల్లి గ్రామాల్లోని స్టేట్బ్యాంక్ వినియోగదారులకు డిపాజిట్లపైన అవగాహన సమావేశాలు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలోనే అత్యంత నమ్మకమైన బ్యాంకుగా స్టేట్బ్యాంకు కొనసాగుతుందని ఈ బా ్యంకులో ఫిక్స్డిపాజిట్లపైన అత్యధిక వడ్డీని ఇస్తున్నామని 400 రోజుల డిపాజిట్పై 7.1వడ్డీని ఇస్తున్నామని వృద్ధులకు ప్రత్యేకంగా 7.6శాతం వడ్డీని ఇస్తున్నామని ఆయన తెలిపారు.

# ప్రధాని పదవిని త్యాగం చేసిన వీరవనిత సోనియాగాంధీ

**- యూత్కాంగ్రెస్ అధ్యక్షుడు ఎరుకల ప్రవీణ్**

మంథని రూరల్ - ప్రభాతవార్త



తెలంగాణ రాష్ట్రం ఏర్పాటుకు ప్రధాన కారణమైన సోనియాగాంధీ ఇక నుండి ప్రత్యక్ష రాజకీయాలనుండి తప్పుకున్నట్లుగా ప్రకటించటం తమకు తీవ్ర భాదగా ఉందని మంథని మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎరుకల ప్రవీణ ఒక ప్రకటనలో పేర్కొన్నాడు. తెలంగాణ తల్లిగా కీర్తించబడుతున్న సోనియా గాంధీ రెండు సార్లు ప్రధానమంత్రి పదవిని త్యాగం చేసిన వీర వనిత అని ఆయన పేర్కొన్నారు. యూపిఏ చైర్మన్ గా ఉన్న సమయంలో దేశంలో ఉపాధిహామి పథకం, ల్యాండ్ అక్ ్వయేషన్, ఆర్టిఐ, ఆహారభద్రత చట్టం, రైతు రుణమాఫీ, ఆధార్కార్డులాంటి అనేక పథకాలను అమలు చేసేవిధంగా చూశారని ఆయన పేర్కొన్నారు. సోనియా గాంధీ తిరిగి ప్రత్యక్ష రాజకీయాల్లో కొనసాగేవిధంగా భగవంతుడు ఆమెకు ఆలోచన కల్పించాలని ఆయన కోరారు.

# వాకర్స్ అసోషియేషన్ అధ్యక్షునిగా శ్రీనివాస్

మంథని - ప్రభాతవార్త

మంథని పట్టణ వాకర్స్ అసోషియేషన్ అధ్యక్షునిగా మోత్కూరి శ్రీనివాస్ను ఆదివారం వాకర్స్ ఏకగ్రీవంగా ఎన్నుకునా ్నరు. ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో వాకర ్స ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ ఎన్నికల్లో ప్రధానకార్యదర్శిగా తాటి సమ్మయ్యగౌడ్, ఉపాధ్యక్షులుగా ఇనపల్లి కొమురయ్య,సహాయకార్యదర్శిగా కమ్మగోని రవికుమార్గౌడ్, కోశాధికారిగా కొమురవెల్లి రాజును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

# రాజన్న ఆలయంలో భక్తుల రద్దీ

వేములవాడ, ప్రభాతవార్త :



వేములవాడ శ్రీరాజరాజేశ్వరస్వామి ఆలయంలో ఆదివారం భక్తుల రద్దీ నెలకొంది. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన భక్తులతో ఆలయ ప్రాంగణాలన్ని కిక్కిరిసిపోయాయి. భక్తులు పవిత్ర ధర్మగుండంలో పుణ్యస్నానాలు ఆచరించి క్యూలైన్ల ద్వారా స్వామివారిని దర్శించుకున్నారు. భక్తుల దర్శనానికి దాదాపు రెండు గంటల సమయం పట్టింది. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఆలయ అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు.

# దాతృత్వం చాటుకున్న నాయకులు

ముస్తాబాద్, ప్రభాతవార్త :

మండల కేంద్రానికి చెందిన దీటి మల్లయ్య ఇటీవల ప్రమాదవశాత్తు మృతిచెందగా ఆ నిరుపేద కుటుంబానికి అండగా నిలిచి పలువురు నాయకులు దాతృత్వం చాటుకున్నారు. ఎంపీపీ జనగామ శరత్రావు రూ.5 వేలు, రజక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు అక్కరాజు శ్రీనివాస్ రూ.5 వేలు, రజక సంఘం జిల్లా అధ్యక్షుడు దుబ్బాక రమేష్ రూ.5 వేలు, బండారి సత్తయ్య, బండారి రమేష్ రూ.5 వేలు, మృతుని కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల రజక సంఘం నాయకులు దేవయ్య, బాలయ్య, రాములు, దీటి బాలయ్య, ముస్తాబాద్ పట్టణ రజక యువ యూత్ గౌరవ అధ్యక్షులు దీటి నర్సింలు, అధ్యక్షులు దీటి రాజు, రజక సంఘం సభ్యులు ఎల్లయ్య, టి.యాదగిరి, ఎం.రాజు, శ్రీకాంత్, టోనీ తదితరులు పాల్గొన్నారు.



# సింగరేణి ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం

## ప్రభావిత గ్రామాల అభివృద్ధికి ప్రాధాన్యం-జీయం ఐత

యైటింక్లయిన్‌కాలనీ, ఫిబ్రవరి26,ప్రభాతవార్త

సింగరేణి సంస్థ ఆర్జీ2 ఆధ్వర్యంలో న్యూమారేడుపాకలో ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ఆర్జీ2 ఏరియా ఆధ్వర్యంలో జీయం ఐత మనోహర్ ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా జీయం మాట్లాడుతూ ఆర్జీ2 ఏరియాలోని వకీల్‌పల్లి విస్తరణలో భాగంగా గతంలో జరిగిన పర్యావరణ పరిరక్షణ (పబ్లిక్ హియరింగ్‌లో) ప్రభావిత గ్రామాల ప్రజా ప్రతినిధుల నుంచి వచ్చిన అభిప్రాయాలను ఒక్కొక్కటిగా దృష్టిలోకి తీసుకోవడం జరుగుతుందన్నారు. అందులో భాగంగా ప్రభావిత గ్రామాల అభివృద్ధికి సింగరేణి సంస్థ పలు



హామీలు ఇవ్వడం జరిగిందన్నారు. ఈక్రమంలో ఆర్జీ2 పరిధిలోని న్యూమారేడుపాక గ్రామంలోని ప్రజల ఆరోగ్య సమస్యల దృష్ట్యా ఈ ఉచిత మెగా వైద్యశిబిరంను నిర్వహించడమన్నారు. ఇప్పటికే తదితర గ్రామాల్లో రోడ్లు, డ్రైనేజీలు, విద్యుత్ దీపాలు, ఇంకుడు గుంతలు, నిరుద్యోగులకు ఉచిత ట్రైనింగ్, మహిళలకు, తదితర కార్యక్రమాలతో పాటు ఉచిత మెగా వైద్య శిబి రాలను నిర్వహించి గ్రామాల్లోని ప్రజలకు సేవ లందించడం జరుగుతుందన్నారు. కాగా ఆది వారం నిర్వహించిన ఈఉచిత శిబిరంలో సర్జికల్, జనరల్, ఈఎన్‌టి, గైనకాలజీస్ట్, దంత, అర్థో, తదితర ప్రత్యేకా వైద్యాధి కారులు గ్రామస్తులకు వైద్య పరీక్షలను నిర్వహించి ఉచి తంగా మందు లను అందించారు. ఈకార్యక్రమంలో డిజియం పర్సనల్ రాజేంద్ర ప్రసాద్, టీబీజీకేఎస్ ఉపాధ్యక్షులు ఐలి శ్రీనివాస్, దీటి చంద్రమౌళి, ఏరియా ఆసుపత్రి ఏసీఎంఓ కిరణ్‌రాజ్‌కుమార్, వకీల్‌పల్లి గని అధికారులు శ్రీనివాస్ రెడ్డి, ఎస్ఓటూ జీయం అబ్దుల్ సలీం, కార్పొరేటర్లు తాళ్ళా అమృతమ్మ, బాదే అంజలి




## గోదావరిఖని టూటౌన్ ఆధ్వర్యంలో ఫ్రెడ్షిప్ క్రికెట్ పోటీ

యైటింక్లయిన్‌కాలనీ,ఫిబ్రవరి26,ప్రభాతవార్త



గోదావరిఖని టూటౌన్ సీఐ వేణుగోపాల్ ఆధ్వర్యంలో ఆదివారం యైటింక్లయిన్‌కాలనీలోని స్థానిక అబ్దుల్ కాలాం స్టేడియంలో యువతకి పోలీసు టీంకి ఫ్రెడ్షిప్ క్రికెట్ పోటీని నిర్వహించగా డిసిపి వైభవ్(ఐపిఎస్) పాల్గోని ప్రారంభించారు. ఈసందర్భంగా ముందుగా పరిచయం చేసుకున్న డిసిపి మాట్లాడుతూ ప్రతి ఒక్కరు ఆటలో మానసికల్లాసంతో పొందాలన్నారు. పోలీసు ఉద్యోగులు 24గంటలు విధుల్లో ఎంత ఒత్తిడి ఉన్న ఆటలతో కొంత ఉపశమనం లభిస్తుందన్నారు. అదే విధంగా యువత కూడా తమకున్న ప్రతిభను క్రికెట్ పోటీల్లో కనబర్చాలన్నారు. యువత సైబర్, క్రైమ్స్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అలాగే గోదావరిఖని టూటౌన్ ఆధ్వర్యంలో పోలీసు టీంతో యువతకి ఫ్రెడ్షిప్ క్రికెట్ పోటీని నిర్వహించడం పట్ల సంతోషం వ్యక్తంచేశారు. ఈకార్యక్రమంలో పోలీసు సిబ్బంది, యువత క్రీడాకారులున్నారు.

## ఆలయ నూతన కమిటీని సన్మానించిన ఏఎంసి చైర్మన్

వెల్గటూర్,ప్రభాతవార్త :



వెల్గటూర్ మండలం కేంద్రంలోని శ్రీ రామ భక్త ఆంజనేయ స్వామి ఆలయ నూతన కమిటీ ఇటీవల ఎన్నుకున్నారు. ఆలయ చైర్మన్ మెరుగు నరేష్‌గౌడ్, కోశాధికారి జూపాక కిరణ్, గౌరవ అధ్యక్షులు పెద్దూరి భరత్‌కుమార్, ప్రధాన కార్యదర్శి గుమ్ముల సతీష్‌లను వెల్గటూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పత్తిపాక వెంకటేష్ ఆదివారం ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ మెరుగు మురళిగౌడ్, ప్యాక్స్ చైర్మన్ గోళి రత్నాకర్, బి. రామస్వామి, పెద్దూరి భరత్‌కుమార్, జూపాక కుమార్, బుసర్తి గంగారాం, రంగు తిరుపతిగౌడ్, గుండ జగదీశ్వర్, గోళి సత్యనారాయణ, ఎర్రోళ్ల మహేష్, గుమ్ముల వెంకటేష్, గట్ల రాజేంధర్, నక్క సురేష్, కస్తూరి వినోద్, పంబల సతీష్, బందెల రమేష్, మద్ది మురళి, సాకాని శ్రీనివాస్, జైశెట్టి కాశీరాం ప్రసాద్, జైశెట్టి రామకృష్ణ, రంగు మనిదీప్, పందిరి వెంకటేష్, కొప్పుల ప్రవీణ్, సంకోజు నరేష్, గాలిపెల్లి మహేష్, ఆలయ అర్చకులు వకులాభారణం నరసింహస్వామి తదితరులు పాల్గొన్నారు.

## రాజిరెడ్డికి నివాళులర్పించిన జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్

జగిత్యాల,ప్రభాతవార్త :



పిఆర్‌టియు జగిత్యాల జిల్లా అధ్యక్షుడు యాళ్ల అమర్నాథ్‌రెడ్డి తండ్రి అడ్వకేట్ రాజిరెడ్డి ఇటీవల అనారోగ్యంతో మరణించగా ఆదివారం వారి పెద్ద కర్మ కార్యక్రమానికి హాజరై వారి చిత్ర పటానికి నివాళులు అర్పించిన ఎమ్మెల్యే డా. సంజయ్‌కుమార్, జెడ్పి చైర్‌పర్సన్ దావ వసంతసురేష్. వెంట నాయకులు సమిండ్ల శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## కళ్యాణలక్ష్మి పేదలకు వరంలాంటిది

### ఎమ్మెల్యే డాక్టర్ రసమయి బాలకిషన్

మానకొండూర్, ప్రభాతవార్త :



పేదింటి ఆడబిడ్డలకు కళ్యాణలక్ష్మి పథకం వరంలాంటిదని ఎమెమల్యే డాక్టర్ రమసమయి బాలకిషన్ అన్నారు. ఆదివారం మండలంలోని శ్రీనివాస్‌నగర్, జగ్గయ్యపల్లి, లింగాపూర్, వెల్ది, లక్ష్మీపూర్, వేగురుపల్లి, ఊటూర్, ఈదులగట్టెపల్లి గ్రామాల్లో మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ రమసయి బాలకిషన్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు జివి రామకృష్ణారావు పలు గ్రామాలలో విస్తృతంగా పర్యటించి కళ్యాణలక్ష్మి, షాదీముభారఖ్, సీఎం రిలీఫ్‌ఫండ్ చెక్కులను లబ్ధిదారి ఇంటి వద్దకు వెల్లి స్వయంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ తాళ్లపల్లి శేఖర్‌గౌడ్, మండల నాయకులు ముద్దసాని శ్రీనివాస్‌రెడ్డి, రుద్రారం సాయికుమార్, అభిలాష్, ఎరకల శ్రీనివాస్‌గౌడ్, యాదగిరి, మండల నాయకులు పాల్గొన్నారు.

## రాజిరెడ్డికి నివాళులర్పించిన ఎమ్మెల్సీ రఘోత్తం రెడ్డి

జగిత్యాల టౌన్,ప్రభాతవార్త :



టిఆర్‌టియు ఉపాధ్యాయ సంఘం జిల్లా శాఖ అధ్యక్షులు యాళ్ల అమర్నా థ్‌రెడ్డి తండ్రి యాళ్ల రాజిరెడ్డి అడ్వకేట్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా వారి పెద్ద కర్మ కార్యక్రమంలో పాల్గొన్న ఉపాధ్యాయ శాసనమండలి సభ్యులు కూర రఘోత్తం రెడ్డి, పిఆర్టీయు రాష్ట్ర అధ్యక్షుడు పింగళి శ్రీపాల్‌రెడ్డి, జగిత్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి బోయినపెల్లి ఆనందరావు, సిద్దిపేట జిల్లా అధ్యక్షులు శశిధర్ శర్మ, ప్రధాన కార్యదర్శి వెంకట్‌రాజం, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు మహేష్, రాష్ట్ర కార్యదర్శి అనీల్‌రావు, జిల్లా అసోసియేట్ అధ్యక్షులు లింగారెడ్డి, మల్యాల, ధర్మపురి, మల్లాపూర్ బాధ్యులు రత్నాకర్‌రావు, రాజేంధర్‌రెడ్డి, శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

## దళిత గిరిజన జర్నలిస్టుల సమస్యలు పర్కిరించాలి - రాష్ట్ర అధ్యక్షులు మల్లేష్

పెద్దపల్లి, ఫిబ్రవరి26,ప్రభాతవార్త



రాష్ట్రంలోని దళిత గిరిజన జర్నలిస్టుల సమస్యలను ప్రభుత్వం వేంటనే పరిష్కరించాలని రాష్ట్రం ఎస్సీ, ఎస్టీ, వర్కింగ్ జర్నలిస్టుల అధ్యక్షులు కట్కూరి మల్లేష్ ఆదివారం అన్నారు. కరీంనగర్ మింట్ రెస్టారెంట్‌లో రాష్ట్ర కోర్‌కమీటి సమావేశంను ప్రధాన కార్యదర్శి ఆరెల్లి మల్లేష్ ఆద్వర్యంలో చేపట్టారు. ఈక్రమంలో సమావేశంలో పాల్గోన్న రాష్ట్ర దళిత గిరిజన జర్నలిస్టు నాయకులు వివిధ సమస్యలపై చర్చించారు. ఈసందర్భంగా సమస్యల పరిష్కరంకు చేసే కార్యచరణను రూపొందించారు. అనంతరం వారు మాట్లాడుతూ రాష్ట్రంలోని దళిత గిరిజన జర్నలిస్టుల ఏళ్లతరబడి పని చేస్తున్నారని, వారు ఏన్నో సమస్యలను కాలం వెల్లాదీస్తున్నారన్నారు. ప్రభుత్వం దళిత గిరజన జర్నలిస్టులను వేంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. లేకుంటే వచ్చే మార్చిలో రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన కార్యమ్రాలు చేయడం జరుగుతుందన్నారు. ఈసమావేశంలో కే. గంగారం, దుర్గం నగేష్, లాలయ్య, కుమారస్వామి, వీరన్న, లక్ష్మీరాజం, సాయిలు, బాలాజీ తదితరులున్నారు.

## ఫంక్షన్‌లో అపశృతి తప్పిన ప్రాణాపాయం

ముస్తాబాద్, ప్రభాతవార్త :

మండలంలోని బందనకల్ గ్రామంలో జరిగిన ఫంక్షన్‌లో అపశృతి చోటుచేసుకుంది. ఓ బిల్డింగ్‌పైన ఫంక్షన్ ఏర్పాటు చేసుకుని స్టేజ్‌తో పాటు వంటకాలు, భోజనాలు అక్కడే ఏర్పాటు చేసుకున్నారు. సంతోషంగా ఫంక్షన్ జరుగుతున్న తరుణంలో ప్రమాదవశాత్తూ వంటగ్యాస్



సిలీండర్ పైప్ లీకై ఒక్కసారిగా మంటలు చెలరేగి చూస్తుండగానే టెంటుకు మంటలు అంటుకొని స్టేజీతో సహా అక్కడ ఉన్న విలువైన సామాగ్రి క్షణాల్లో కాలి బూడిద అయిందని గ్రామస్తులు తెలిపారు. అంత పెద్ద ఎత్తున మంటలు వ్యాపించినా ఎలాంటి ప్రాణనష్టం జరగకపోవడంతో అంతా ఊపిరి పీల్చుకున్నారని సమాచారం. ఈ సంఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# నృసింహాలయాన్ని దర్శించుకోవడం సంతోషంగా ఉంది

### హైకోర్టు న్యాయమూర్తి జువ్వాడి శ్రీదేవి

*ధర్మపురి, (ప్రభాతవార్త) :*
లక్ష్మీనరసింహస్వామి తమ ఇలవేల్పు అని, నృసింహాలయాన్ని దర్శించుకోవడం సంతోషంగా ఉందని రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి జువ్వాడి శ్రీదేవి అన్నారు. ధర్మపురి శ్రీలక్ష్మీనరసింహస్వామి ఆలయాన్ని ఆదివారం కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. ఈ సందర్భంగా దేవాలయం ముందు ఆమెకు పోలీసు అధికారులు గౌరవ వందనం చేశారు. అనంతరం దేవాలయంలోకి రాగానే అర్చకులు, అధికారులు పూర్ణకుంభంతో ఆలయంలోకి ఆహ్వానించారు. దేవాలయంలోని అన్ని ఆలయాల్లో అర్చకులు ఆమె పేరుతో ప్రత్యేక



పూజలు నిర్వహించారు. అనంతరం వేద పండితులు ఆశీర్వచనం చేసి శేషవస్త్రాన్ని అందించారు. దేవస్థానం అభివృద్ధి కమిటీ చైర్మన్ ఇందారపు రామన్న, ఈవో శ్రీనివాస్‌లు స్వామివారి చిత్రపటంతో పాటు ప్రసా దాన్ని పంపిణీ చేశారు. దర్శనం అనంత రం న్యాయమూర్తి మాట్లాడుతూ తన స్వగ్రామం ధర్మపురి పక్కనే గల తిమ్మాపూర్ గ్రామమని, తన తండ్రి జువ్వాడి సూర్య రావు గతంలో లక్ష్మీ నరసింహస్వామి ఆలయానికి చైర్మన్‌గా విధులు నిర్వహించారని, నర సింహస్వామి తమ ఇంటి దైవమని పేర్కొన్నారు. తన వృత్తిపరంగా న్యాయ పరమైన సేవలు ఎల్లవేళలా అందించే ందుకు తనవంతు కృషిచేస్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం అభివృద్ధి కమిటీ సభ్యులు సిబ్బంది పాల్గొన్నారు.

# టిఆర్ఎస్ ప్రభుత్వం అన్ని రంగాల్లో విఫలం చెందింది

### - పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు

*ఎలిగేడు,(ప్రభాతవార్త) :*
తొమ్మిదేళ్ల టిఆర్ఎస్ పాలనలో అన్ని వర్గాల ప్రజలను టిఆర్ఎస్ ప్రభుత్వం మోసం చేసిందని పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు అన్నారు. ఆదివారం ఎలిగేడు మండలం ర్యాకల్‌దేవ్‌పల్లి, రాములపల్లి గ్రామాల్లో గడపగడపకు కాంగ్రెస్ పల్లె పల్లెకు విజ్ఞన్న కార్యక్ర మంలో భాగంగా పాదయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా విజయ రమణారావు మాట్లాడుతూ ఎలిగేడు మండలం ఏర్పడి 22 ఏండ్లు గడుస్తున్న అభివృద్ధి జరగలేదన్నారు. విద్యార్థులు పై చదువుల చదవాలన్న జూనియర్ కళాశాల లేకపోవడం వల్ల ఎందరో విద్యార్థులు చదువులు మానేశారని అన్నారు. ఎలిగేడులో పోలీస్ స్టేషన్ ఎలిగేడులో 50 పడగల ఆసుపత్రి కోసం స్థానిక ఎమ్మెల్యే మాట్లాడిన దాఖలాలు లేవన్నారు. రైతులకు త్రీఫేస్ కరెంటు అందక పొలాలు ఎండిపో తున్నాయని అయినా పాలకులు పట్టిం కోవడం లేద న్నారు. రాముల పల్లి, ర్యాకేల్‌దేవ్ పల్లి గ్రామాల ప్రజలు భూ సమస్యలపై తొమ్మిదేళ్లుగా ఎమ్మా ర్వో ఆఫీస్ చుట్టూ తిరుగుతున్న ఏ అధికారి పట్టించుకోవడం లేదని స్థానిక ఎమ్మెల్యే దగ్గరికి వెళ్లిన పట్టించు కోవడంలేదని విమ ర్శించారు. దళితుల ఓట్ల కోసమే



దళిత బంధు ప్రకటించి గ్రామాల్లో ప్రజల మధ్య గొడవలు పెట్టిస్తు న్నారని గ్రామనికి ఒక్కరికి ఇస్తే ఎన్ని సంవత్సరాల్లో అందరికీ దళిత బంధు అందుతుందో ప్రజా ప్రతినిధులు చెప్పాలని డిమాండ్ చేశారు. ఉద్యోగాలు రాక నిరుద్యోగ యువత ఆత్మహత్య చేసుకున్న ప్రభుత్వం ఖాళీలు ప్రకటించి చేతులు ఉలుపు కుంటుందే తప్ప, ఏ నిరుద్యోగులకు ఉద్యో గాలు రావడం లేదన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సామ రాజేశ్వర్‌రెడ్డి, సుల్తాన్‌పూర్ సర్పంచ్ వెంకటేశ్వరరావు, ప్రకాష్‌రావు, ఉపసర్పంచి కే వెంకటేశ్వరరావు, దుగ్యాల సంతోష్ ావు, పుత్యాల రమేష్, సంజీవరెడ్డి, నర్సేని సుధా కర్‌రెడ్డి, అబ్బాయి గౌడ్, వన్నాల రాములు, కొమ్ము శ్రీనివాస్, దీల్పుల కొమురయ్య, బండి కొము రయ్య, కిషోర్, రాయలింగు, అమ్ముల రమేష్, అమ్ముల శ్రీనివాస్‌లతో పాటు పలువురు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# తపాల ఉద్యోగులంతా సమస్యలపై సంఘటితంగా ఉద్యమించాలి

### ముగిసిన తపాల ఉద్యోగుల యూనియన్ సర్కిల్ సమావేశాలు

### తెలంగాణ సర్కిల్ సెక్రటరీ ఎం.మధుసూదన్‌రావు

*మానకొండూర్, (ప్రభాతవార్త) :*
తపాల ఉద్యోగులంతా సమస్యలపై సంఘటితంగా ఉద్యమించాలని ఆల్ఇండియా పోస్టల్ ఎంప్లాయిస్ పోస్టు మెన్, ఎంటీఎస్ తెలంగాణ సర్కిల్ కార్యదర్శి ఎం.మధు సూదన రావు పిలుపు నిచ్చారు. కరీంనగర్ జిల్లా మాన కొండూర్ మండలంలోని ఖాదర్‌గూడెం గ్రామం లోని ఒ ఫామ్‌హౌస్‌లో రెండురోజులపాటు ఆల్ ఇండియా పోస్టల్ ఎంప్లాయిస్ యూనియన్, పోస్టుమెన్, ఎంటిఎస్(ఏఐపిఈయు-పి4) తెలంగాణ మూడవ ద్వైవార్షిక సమావేశాలు ఆదివారం ఘనంగా ముగిశాయి. ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా పాల్గొన్న తెలంగాణ సర్కిల్ కార్యదర్శి ఎం.మధుసూదన్‌రావు మాట్లాడుతూ కరోనా సాకుతో ఉద్యోగుల 18మాసాల డిఏ పెండింగ్‌లో ఉన్న బకాయిలను ప్రభుత్వం వెంటనే రిలీజ్ చేయాలని డిమాండ్ చేశారు. తపాల ఉద్యోగుల సమస్యలు రోజురోజుకు ఆచరణకు సాధ్యంకాని టార్గెట్లను ఇస్తూ అధికారులు ఉద్యోగులపై ఒత్తిడికి గురి చేస్తున్నారని ఆరోపించారు. తపాల శాఖను ప్రైవేట్ కంపెనీలకు నిర్వీర్యం చేసేందుకు



ప్రభుత్వం కుట్ర పన్నిందని తెలిపారు. ప్రభుత్వం ప్రవేశపెట్టి న్యూపెన్షన్ పథకం ఉద్యోగులకు ఎలాంటి ప్రయోజనం లేదన్నారు. కేంద్ర ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలను ఎండగడుతూ ఉద్యోగుల సమస్యల సాధన కోసం చేయవలసిన ఉద్యామాలు, అనుసరించవలసిన విధానాలపై పలు తీర్మానాలు చేసి ఆమోదించారు. తపాల ఉద్యోగుల నూతన సర్కిల్ కార్యవర్గం ఎన్నిక తెలంగాణ తపాల నూతన సర్కిల్ కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. సర్కిల్ ప్రెసిడెంట్‌గా సిహెచ్ కుమార్(హైదరాబాద్), వైస్‌ప్రెసిడెంట్లుగా విజయ రామరాజు(హుజురాబాద్), ఇక్బాల్(నిజామాబాద్), వెంకట్‌రెడ్డి(హైదరాబాద్‌సిటీ), సర్కిల్ సెక్రటరీగా ఎం.మధు సూదన్‌రావు(హైదరాబాద్‌సిటీ), డిప్యూటీ సర్కిల్ సెక్రటరీగా మహమూద్ (సికింద్రాబాద్), అసిస్టెంట్ సర్కిల్ సెక్రటరీలుగా ఎస్వీరావు (ఖమ్మం), ఇ.ఉదయ్ కుమార్ (కరీంనగర్), ఎండి తాజోద్దీన్(మంచిర్యాల), ఎం.వెంకట్‌రెడ్డి (మహబూబ్‌నగర్), ట్రెజరర్‌గా ఎ.రమేష్(సికింద్రాబాద్), అసిస్టెంట్ ట్రెజరర్‌గా ఎండి జియాయేద్దీన్(ఖైరతాబాద్), ఆర్గనైజింగ్ సెక్రట రీలుగా యాదయ్య (నల్గొండ), నర్సింహారెడ్డి (హైదరా బాద్), ఒబేదుల్లా (హైదరాబాద్) లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సమావేశంలో సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి బి.మహంతి, మాజీ జాతీయ ప్రధాన కార్యదర్శి పి.సురేష్, ముక్తార్ అహ్మద్, మహేందర్, శ్రావణ్‌కుమార్, జీఆర్.రెడ్డి, మధుసూదన్‌రెడ్డి, కేఎస్.చారి, అనిల్‌కుమార్, మల్లేశం, రాజు, సుధాకర్, రాష్ట్రంలోని అన్ని జిల్లాల నుంచి ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కరీంనగర్ జిల్లా



ప్రతినిధులు అనిల్‌కుమార్, ఉదయ్‌లె మాట్లా డుతూ తొలిసారిగా కరీంనగర్‌లో నిర్వహించిన సర్కిల్ సమావేశాలకు జాతీయ, రాష్ట్ర నాయకులు అన్ని జిల్లాల నుంచి యూనియన్ ప్రతినిధులు హాజరై విజయవంతం చేశారని, వారందరికి పేరుపేరున కరీంనగర్ జిల్లా పక్షాన హృదయ పూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

# నృసింహాలయాన్ని దర్శించుకోవడం అదృష్టంగా భావిస్తున్నాం

### సినీ నటుడు నితిన్

*ధర్మపురి, (ప్రభాతవార్త) :*




ధర్మపురి లక్ష్మీనరసింహస్వామి ఆలయాన్ని దర్శించుకోవడం అదృష్టంగా భావిస్తున్నట్లు సినీ నటుడు నితిన్ అన్నారు. లక్ష్మీనరసింహస్వామి ఆలయాన్ని ఆదివారం కుటుంబ సభ్యులతో కలిసి దర్శించుకున్నారు. ఈ సందర్భంగా వారు ఆలయంలోకి రాగానే అర్చకులు, అధికారులు ఆలయంలోకి స్వాగతం పలికారు. అనంతరం దేవాలయంలోని అన్ని ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం స్వామివారి శేషవస్త్రంతో పాటు ప్రసాదాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం అభివృద్ధి కమిటీ చైర్మన్ ఇందారపు రామన్న, ఈవో శ్రీనివాస్, ధర్మకర్తలు, అర్చకులు, సిబ్బంది పాల్గొన్నారు.

# యమధర్మరాజు ఆలయంలో రుద్రాభిషేకం

*ధర్మపురి, (ప్రభాతవార్త):*



భరణీ నక్షత్రం సందర్భంగా లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం అనుబంధ దేవాలయంలో శ్రీ యమధర్మరాజు స్వామివారికి ఆదివారం అర్చకులు రుద్రాభి షేకం నిర్వహించారు. ఉదయం వేళలో మన్యసూక్తం, ఆయుష్య సూక్తంతో అభిషేకం, హోమం తదితర కార్యక్రమాలు నిర్వ హించారు. అనంతరం హారతి, మంత్రపుష్పం నిర్వహించారు. భక్తులు యమ ధర్మరాజు ఆలయంతో పాటు లక్ష్మీనరసింహస్వామి ఆలయాన్ని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం ఈవో శ్రీనివాస్, ఆలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ ఇందారపు రామన్న, అభివృద్ధి కమిటీ సభ్యులు రవీందర్, వెంకటేశ్వర్‌రావు, నరేష్, పద్మ, సురేందర్, రవి, తదితరులు పాల్గొన్నారు.

# ట్రాఫిక్ పోలీస్ అధ్వర్యంలో స్పెషల్ డ్రైవ్

*సిరిసిల్ల టౌన్ (ప్రభాతవార్త)*



వాహనాలకు నెంబర్ ప్లేట్ లేకుంటే జరిమాన విధించబడుతుందని పట్టణ సిఐ అనిల్ కుమార్ అన్నారు. జిల్లా ఎస్పి అఖిల్‌మహాజన్ ఆదేశాల మేరకు పట్టణంలోని చౌరస్తాలో శనివారం వాహనల స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ మాటాడుతూ వాహనాలకు నెంబర్ ప్లేట్ లేకుండా వాహనాలు నడవరాదని అన్నారు. మద్య సేవించి వాహనాలు నడవరాదు అన్నారు. మైనార్‌లకు వాహనాలు ఇవ్వరాదని సూచించారు. వాహనం కు సంబంధించిన పత్రాలు వాహనంలో ఉంచుకోవాలని అన్నారు. ఈ స్పెషల్ డ్రైవ్‌లో ట్రాఫిక్ ఎస్ఐ రాజు, ఎస్ఐ లీనా నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## రేవంత్ రెడ్డి బస ఏర్పాట్లను పరిశీలిస్తున్న కాంగ్రెస్ నాయకులు

జమ్మికుంట, ప్రభాత వార్త:



హుజురాబాద్ నియోజకవర్గంలో మార్చి 1న ప్రారంభం కానున్న టిపిసిసి రాష్ట్ర అధ్యక్షులు హుజురాబాద్ మండలం ఇందిరానగర్ వద్ద రేవంత్ రెడ్డి బస చేయనున్న స్థలాన్ని కాంగ్రెస్ నాయకులు పరిశీలించారు. మార్చి 1న హుజురాబాద్ నియోజకవర్గంలో రేవంత్ రెడ్డి చేయనున్న పాదయాత్రకు గతంలోనే సమయం ఖరారు కావడంతో వారి బస కోసం ఏర్పాట్లను జమ్మికుంట కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎర్రబెల్లి రాజేశ్వర్ రావు కసుబోజుల వెంకన్న, శంకర్ తదితరులు పరిశీలించారు. ఫిబ్రవరి 28 పరకాల నియోజకవర్గం నుండి బయలుదేరి రాత్రి హుజురాబాద్ మండలం ఇందిరానగర్ లో ఏర్పాటు చేస్తున్న స్థలంలో రేవంత్ రెడ్డి బస చేయనున్నారని రాత్రి అక్కడ విశ్రాంతి తీసుకుని మార్చి 1న అల్పాహారం తీసుకున్న ఉదయం సుమారు 9 గంటల సమయంలో అపర భద్రాద్రిగా పేరుగాంచిన ఇల్లందకుంట శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానంలో దర్శనం చేసుకుని తమ యాత్రను ప్రారంభిస్తారని స్థానిక నేతలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ హుజురాబాద్ నియోజకవర్గ ఇంచార్జీ ఎన్ఎస్‌యుఐ రాష్ట్ర అధ్యక్షులు బల్మూరి వెంకట్ ఆదేశాల మేరకు ఇక్కడ ఏర్పాటు చేస్తున్నామని వెంకట్ సోమవారం నియోజకవర్గానికి వస్తున్నాడని రేవంత్ రెడ్డి యాత్రను విజయవంతం చేయడమే లక్ష్యంగా భారీగా ఏర్పాట్లు చేస్తున్నామని వారు ఈ సందర్భంగా తెలిపారు. ఇల్లందకుంట నుండి బయలుదేరి సీతం పేట, బూజునూర్, రాచపల్లి, పాపక్కపల్లి నుండి మానేరు పరివాహక ప్రాంతమైన ఇసుక క్వారీలను పరిశీలించి అక్కడ నుండి వావిలాల జమ్మికుంట రోడ్డును పరిశీలిస్తూ ఈ కార్యక్రమం కొనసాగుతుందని వారు తెలిపారు.

## ఘనంగా వీరసావర్కర్ వర్ధంతి వేడుకలు

చందుర్తి, ప్రభాతవార్త :



ప్రముఖ స్వతంత్ర సమరయోధుడు వీర సావర్కర్ 57వ వర్ధంతగి వేడుకలను చందుర్తి మండలం మల్యాల గ్రామంలో ఆదివారం స్వామి వివేకానంద సేవా సమితి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. భరతమాత ముద్దుబిడ్డ సంఘ సంస్కర్త, దేశంకోసం ఆత్మ త్యాగం చేసిన త్యాగశీలి, కోట్లాది మంది ప్రజలకు ఆదర్శప్రాయుడు స్వాతంత్ర్య సమరయోధుడు రాష్ట్రీయ స్వయం సేవక్ స్థాపనలో కృషిచేసిన వీరసావర్కర్ అని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో స్వామి వివేకానంద సేవా సమితి సభ్యులు విశ్వహిందూ పరిషత్, బజరంగ్‌దళ్ సభ్యులు పాటి సుధాకర్, పొంచెట్టి తిరుమల్, మోతుకుపల్లి మధు, ఐరెని శివరాజ్, లక్క అనిల్, లోకోజు సతీష్, ముత్యాల నరేష్, లక్క సాయి కుమార్, బండ చంద్రంలు పాల్గొని నివాళులు అర్పించారు.

## ఉమ్మడి కరీంనగర్ జిల్లాస్థాయి గ్రామీణ క్రికెట్ టోర్నమెంట్స్

ఎలిగేడు,ప్రభాతవార్త :

ఎలిగేడు మండలం ధూళికట్ట గ్రామంలో మార్చి 02 నుండి జిల్లా క్రికెట్ పోటీలను నిర్వహిస్తున్నట్లు నిర్వాహకుడు మెరుగు రాజు తెలిపారు. ఆసక్తి గల టీములు 2000 ఎంట్రి తీసి చెల్లించి పేర్లు నమోదు చేసుకోవాలని మొదటి విజేతకు 40 వేలు ప్రైజ్ మనీ సీల్డ్,సీల్డ్ వర్నర్‌కు 20 వేలు ప్రైజ్ మనీ సీల్డ్ అందజేస్తామన్నారు. ఆసక్తి టీములు 1.03.2023 లోగా పేర్లు నమోదు చేసుకోవాలన్నారు. సంప్రదించవలసిన నంబరు మెరుగు రాజు 9550650272

## ఉద్యమకారుల ఆత్మగౌరవ సదస్సు వాల్ పోస్టర్ విడుదల

### -- ప్రతి ఒక ఉద్యమకారుడు సదస్సులో పాల్గొనాలని ఐలయ్య యాదవ్ పిలుపు

ఓదెల, ప్రభాత వార్త:



ఓదెల మండలంలోని పెద్దపల్లి జిల్లాలోనే అతిపెద్ద పుణ్యక్షేత్రమైన ఓదెల శ్రీ భ్రమరాంబ మల్లిఖార్జున స్వామి ఆలయంలో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు గుండేటి ఐలయ్య యాదవ్ ప్రత్యేక పూజలు చేసిన అనంతరం మార్చి 12న జరిగే తెలంగాణ ఉద్యమకారుల ఆత్మ గౌరవ సదస్సు వాల్ పోస్టర్ కరపత్రాలు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..... తెలంగాణ రాష్ట్రం కోసం 2001 నుండి 2014 పార్లమెంట్‌లో బిల్లు పాస్ అయ్యే వరకు ఎన్నో ఉద్యమాలు చేశామని, రాష్ట్రం కోసం ఎన్నో లాఠీ దెబ్బలు తిన్నామని, ఎన్నో రోజులు జైలు జీవితాలు గడపమని రాష్ట్రం వస్తే తమ బతుకులు మారుతాయని అని, ఎన్నడు వెనక్కి పోకుండా ఉద్యమాన్ని ఊపిరిగా చేసి రాష్ట్రం కోసం పోరాటం చేశామని, ఉద్యమ రథసారధి, సిఎం కేసీఆర్ ఎన్నో సందర్భాల్లో తెలంగాణ రాష్ట్రం వస్తే ఉద్యమకారులకు న్యాయం జరుగుతుందని చెప్పారు, కానీ నేడు రాష్ట్రంలో ఉద్యమ ద్రోహులకు ఉన్న విలువ ఉద్యమకారులకు లేదని, ఉద్యమకారులకు కనీసం గౌరవం లేదన్నారు. జార్ఖండ్ రాష్ట్రంలో ఉద్యమకారుల కోసం అమలు చేస్తున్నట్లు తెలంగాణ రాష్ట్రంలో కూడా అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు. కేసీఆర్ ఇప్పటికైనా తమ మనసు మార్చుకుని ఉద్యమకారుల సంక్షేమ ఏర్పాటు చేస్తే తాము రానున్న ఎలక్షన్‌లో కేసీఆర్‌కు మద్దతు ఇస్తామని తెలిపారు. నేడు ఏ గ్రామానికి వెళ్ళిన ఉద్యమకారులు తమకు కనీస గౌరవం ఇవ్వడం లేదని తమ బాధను తెలియజేస్తున్నారని అన్నారు. ఏ రాజకీయ పార్టీ అయినా రాష్ట్రం కోసం కష్టపడే ప్రతి ఉద్యమకారుని గౌరవించాలని వారికి తగిన ప్రాధాన్యతను ఇవ్వాలని కోరారు. రానున్న మార్చి 12న తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఆధ్వర్యంలో హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో తెలంగాణ ఉద్యమ కారుల ఆత్మ గౌరవ సదస్సుకు మండలం లోని ప్రతి ఉద్యమకారుడు హాజరుకావాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో బండ నిఖిల్ కుమార్ యాదవ్, తొట్ల సతీష్ యాదవ్, పెద్దిరెడ్డి రాజిరెడ్డి, పెద్దిరెడ్డి భగవాన్ రెడ్డి, రాజాజీల శివ కుమార్, గట్టు సమ్మయ్య, తుమ్మల బాపు, క్యాతం రమేష్, పెరుమాండ్ల ఐలయ్య గౌడ్, జున్నుతుల రవీందర్ రెడ్డి, ఆవుల కుమార్, మొగిళి, చేరాల్, తొట్ల రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## 40 ఏళ్ల తర్వాత అపూర్వ కలయిక

### ఎండపల్లి ఉన్నత పాఠశాల 1983-84 ఎస్ఎస్సీ బ్యాచ్ పూర్వ విద్యార్థుల సమ్మేళనం

వెల్గటూర్,ప్రభాతవార్త :



ఎండపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 1983-84 ఎస్ఎస్సీ పూర్వ బ్యాచ్ విద్యార్థుల సమ్మేళనం పాఠశాల ఆవరణలో ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా అప్పుడు పాఠాలు బోధించిన గురువులను శాలువాలు, మెమోంటోలతో సత్కరించారు.పాఠశాలతో తమకు ఉన్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు.అప్పటి బ్యాచ్‌కు చెందిన 63 మంది విద్యార్థులకు గాను ప్రస్తుతం 55 మంది ఉన్నారు.వీరిలో సుమారు 45 మంది విద్యార్థులు కుటుంబ సభ్యులతో కలిసి ఈ సమ్మేళానికి హాజరై తమ స్నేహ భావాన్ని పంచుకున్నారు.అప్పటి ప్రధానోపాధ్యాయులు విశ్రాంత డిప్యూటీ డిఇవో ఎస్ కొండలరావు మాట్లాడుతూ అప్పట్లో విద్యార్థుల క్రమశిక్షణ,విద్యా బోధనలో ఉపా ధ్యాయుల అంకితభావం,విద్యా విధానంలో ఆనాటికి నేటికి వచ్చిన మార్పులను గురించి తనదైన శైలిలో వివరించారు.40 ఏళ్ల తర్వాత కలుసుకున్న సంద ర్భంగా మిత్రులందరికీ పలక రింపు లతో పాఠశాల వాతావరణం సందడిగా మారింది. ఒకరి నొకరు గుర్తుపట్టుకోలేక పోయారు. ప్రస్తుతం స్నేహితులందరూ తమ అను భవాలు, అనుభూతులను, మిత్రులందరితో పంచుకున్నారు. కార్యక్ర మంలో ఆనాటి ప్రధానోపాధ్యాయులు కొండల రావుతో పాటు ఉపాధ్యా యులు డోలి రాజయ్య, లక్ష్మణాచారి, శ్రీధర్‌రావు, వీరేంధర్, బద్రయ్య,వెంకటయ్య,చంద్రయ్య, కార్యక్రమం నిర్వాహకులు దేవి రాజ మల్లయ్య, వైద్య వెంకటేశ్వర్లు, జైనరాజు,బద్రి రవి, తంగళ్లపల్లి చక్రపాణి, బద్దెనపల్లి లచ్చయ్య,తోడేటి మురళి, గుర్రం శంకరయ్య,గడ్డం నందిరెడ్డి, శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా శ్రీచైతన్య కళాశాల వార్షికోత్సవం

కరీంనగర్ ఎడ్యుకేషన్, ప్రభాతవార్త...



కరీంనగర్‌లోని స్థానిక అంబేద్కర్ స్టేడియంలో శ్రీచైతన్య జూనియర్ కళాశాలల వార్షికోత్స వ సంబరాలు వైభవంగా జరిగాయి. ముఖ్య అతిథిగా అదనపు కలెక్టర్ జీవీ శ్యామ్ ప్రసాద్ శ్రీచైతన్య విద్యాసంస్థల చైర్మెన్ ముద్దసాని రమేష్ రెడ్డితో కలిసి జ్యోతి ప్రజ్వలన చేశారు. ఈ సందర్భంగా శ్యామ్ ప్రసాద్ మాట్లాడుతూ..విద్యార్థులు కృషిని నమ్ముకుంటే ఉన్నత స్థితికి చేరుకుంటారని అన్నారు. విద్యార్థులకు చదువు విషయంలో, కెరియర్ విషయంలో యువత ఎలా ముందుకు సాగాలో సందేశం ఇచ్చారు. అనంతరం ఇంటర్ 2022 సంవత్సరంలో రాష్ట్రస్థాయిలో అత్యుత్తమ మార్కులు సాధించిన విద్యార్థులను, వారి తల్లిదండ్రులను అభినందించారు. అనంతరం చైర్మెన్ ముద్దసాని రమేష్ రెడ్డి మాట్లాడుతూ..వ్యక్తిగతంగా విద్యార్థి నిలబడినపుడు తన కుటుంబం అభివృద్ధి చెందడంతో పాటు దేశాభివృద్ధిలో కూడా పాల్గొనవచ్చని తెలిపారు. అనంతరం రాష్ట్రస్థాయి మార్కులు సాధించిన విద్యార్థులకు, మెడిసిన్‌లో సీటు సంపాదించిన విద్యార్థులకు బహుమతి ప్రధానం చేశారు. వేడుకలో భాగంగా విద్యార్థులు చేసిన నృత్యాలు అలరించాయి. ఈ కార్యక్రమంలో శ్రీచైతన్య విద్యాసంస్థల డీన్ జగన్ మోహన్ రెడ్డి,అన్ని కళాశాలల ప్రిన్సిపాల్స్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## చట్టవ్యతిరేక చర్యలకు పాల్పడితే చర్యలు

### -తల్వార్‌లు స్వాధీనం

### -ఎస్ఐ రమాకాంత్

కోనరావుపేట,ప్రభాతవార్త



చట్టవ్యతిరేక చర్యలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని ఎస్ఐ రమాకాంత్ అన్నారు. ఆదివారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ మామిడిపల్లిలో జరిగిన వివాహ్ భరాత్‌లో తల్వార్ చేతిలో పట్టుకోని డ్యాన్స్ లు చేసిన బడుగు వంశీ,బడుగు దినేష్‌తో పాటు బడుగు మైకేల్ అనే వారిని అరెస్ట్ చేశామని, వారి వద్ద నుంచి తల్వార్ స్వాధీనం చేసుకోని రిమాండ్ చేసి తరలించడం జరిగింద న్నారు. యువత భవిష్యత్తు పై దృష్టి సారించాలనీ, చెడు వ్యసనాలకు అలవాటు పడవద్దన్నారు. తాత్కాలికమైనా ఆనందాలకు పోయి, బంగారు భవిష్యత్తును నాశనం చేసుకోవద్దన్నారు. యువకులపై తల్లిదండ్రులు సైతం ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. శాంతి భద్రతల పరిరక్షణలో ప్రజలు కూడా భాగస్వాములు కావాలన్నారు. చట్ట వ్యతిరేకమైనా పనులకు పాల్పడితే ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదని ఎస్ఐ రమాకాంత్ అన్నారు.

# వ్యర్థ పదార్థాలు రోడ్డుపైన వేస్తే జరిమానా

## జగిత్యాల మున్సిపల్ కమీషనర్ నరేష్

*జగిత్యాల టౌన్,ప్రభాతవార్త :*



జగిత్యాల మున్సిపల్ కమీషనర్ పురపాలక సంఘం జగిత్యాల పట్టణంలోని మటన్,చికెన్ షాపులను ఆకస్మికంగా తనిఖీ చేసి మటన్,చికెన్ సెంటర్‌లో వ్యర్థములు పట్టణంలోని బహిరంగ ప్రదేశంలో వెయ్యవద్దని,అలా వెయ్యడం వలన కుక్కల బెడదా ఎక్కువ అవుతుందని,తెలుపుతూ బహిరంగ ప్రదేశంలో మటన్,చికెన్ వేస్ట్ వేసినచో కఠిన చర్యలు తీసుకుంటామని అట్టి వ్యర్థములు సేకరించే ఏజెన్సీ వారికే వేస్ట్ ఇవ్వాలని,మటన్ షాపుల వారు మేకలు,గోర్లు స్లాటర్ హౌస్ యందు మాత్రమే కట్ చేయ్యాలని లేనిచో స్లాటర్ హౌస్ యాక్ట్ ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని ఆదేశించారు.ఈ తనిఖీలో ఒక మటన్ షాపు యజమాని మేకను ఇంట్లో కట్ చేసినందుకు అట్టి యజమానికి పెనాల్టీ విధించడం జరిగింది.ఈ తనిఖీలో ఇంచార్జ్ శానిటరీ ఇన్స్పెక్టర్లు,సిబ్బంది పాల్గొన్నారు.

# ఆయుష్మాన్ భారత్ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి

## - బిజెపి జిల్లా కార్యవర్గసభ్యులు పల్లపు బుద్ధుడు

*చిట్యాలరూరల్ ఫిబ్రవరి 26 ప్రభాతవార్త*



ఆర్థికంగా వెనుకబడిన నిరుపేద వర్గాలకు నాణ్యమైన వైద్యసేవలు అందించే లక్ష్యంతో కేంద్రంలోని నరేంద్ర మోడీప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆయుష్మాన్ భారత్ యోజన (ప్రధానమంత్రి జన్ఆరోగ్యయోజన) పథకాన్ని అర్హులైన అర్హులైన ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని బిజెపి జిల్లా కార్యవర్గసభ్యులు పల్లపు బుద్ధుడు అన్నారు.చిట్యా ల మండలం ఉరుమడ్ల గ్రామంలో ఆయుష్మాన్ భారత్ యోజన పథకంపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఆయుష్మాన్ భారత్ కార్డు కలిగిన లబ్ధిదారుడు అత్యవసర పరిస్థితుల్లో రూ.5లక్షల వరకు 13వేలకు పైగా వ్యాధులకు ఏ ఆస్పత్రులలో అయినా ఉచితంగా చికిత్స చేయించుకోవచ్చని తెలిపారు. కార్డులేని వారు వెంటనే కార్డును పొందాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ సీనియర్ నాయకులు ఉయ్యాల లింగస్వామి, పాకాల దినేష్, బూత్‌కమిటి అధ్యక్షులు ఈదుల పవన్, సుంకరి మల్లేష్, గంగాపురం వెంకన్న, మల్లేష్, జగన్, రాంబాబు, లింగస్వామి, నరి ్సంహ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు చదువుతోపాటు అన్ని రంగాలలో రాణించాలి

## - ఘనంగా గ్రీన్ వుడ్ పాఠశాలల వార్షిక దినోత్సవం

*హుజూర్‌నగర్‌టౌన్ ఫిబ్రవరి 26 ప్రభాతవార్త*

హుజూర్‌నగర్ పట్టణంలోని గ్రీన్ వుడ్ పాఠశాలనందు 5వ వార్షికోత్సవ దినోత్సవాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా టెక్నోరియల్ ఆఫీసర్ జనార్ధన్, ఎంఈవో సైదానాయక్, మున్సిపల్ వైస్ చైర్మన్ జక్కుల నాగేశ్వరరావు, డాక్టర్ శివప్రసాద్, బ్రిలియంట్ గ్రామర్ హైస్కూల్ ప్రిన్సిపాల్ థామస్‌రెడ్డి పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి విద్యార్థినీ మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు అన్ని రంగాలలో ముందుకు సాగాలని, విద్యను బోధిస్తున్న ఉపాధా ్యయినీ ఉపాధ్యాయులను, తల్లిదం డ్రులను గౌరవించాలని, ప్రతి ఒక్క విద్యార్థి చదువుతో కూడిన క్రమశిక్షణ కలిగి ఉండాలన్నారు. ఈ కార్య క్రమంలోపాఠశాల కరస్పాండెంట్ ఏవి.కృష్ణారావు, పాఠశాల ప్రిన్సిపాల్ రాజారెడ్డి, ఉపాధ్యాయిని ఉపాధా ్యయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# జగిత్యాల మున్సిపల్‌లో పూర్తిస్థాయి కమిషనర్‌ను నియమించాలి

## కౌన్సిలర్ జయశ్రీ జిల్లా కలెక్టర్‌కు వినతి

*జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :*

జగిత్యాల మున్సిపల్‌లో ఇంచార్జ్ కమిషనర్ కాకుండా పూర్తిస్థాయిలో పనిచేయడానికి కమిషనర్‌ను నియమించాలని 35వ వార్డు కౌన్సిలర్ జయశ్రీ కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. జగిత్యాల మున్సిపాలిటీ సంబంధించి ఇంచార్జ్ కమీషనర్‌గా బాధ్యతలు నిర్వహిస్తున్నటువంటి బొనగిరి నరేష్,జిల్లా క్రీడా,యువజన విభాగం, స్త్రీశిశ ు సంక్షేమ శాఖ పిడిగా,మున్సిపల్ కమీషనర్‌గా,మెప్మా పిడిగా పూర్తి స్థాయి బాధ్యతలు నిర్వహించ లేకపోతున్నారని, మున్సిపల్‌కు సంబంధించి 24 గంటలు ప్రజలకు అందుబాటులో ఉండాల్సిన అధికారి కేవలం రోజుకు 3 నుండి 4 గంటలు అదికూడా రాత్రి 8.00 గంటల తరువాత వచ్చి కేవలం ఫైళ్లపై సంతకాలు చేసి వెళ్లడం వల్ల ప్రజల సమస్యల పరిష్కారం గానీ,ఫీల్డ్ మీద తిరిగి సమస్యలు పరిష్కారం చేసిన దాఖలాలు లేవని అన్నారు.35వ వార్డుకు సంబంధించి 45 సంవత్సరాల క్రితం కట్టిన డ్రైన్ ముసుకు పోయి డ్రైన్ వాటర్ పొంగి రోడ్డు మీదకు రావడంతో గత కమీషనర్ల దృష్టికి,చైర్మన్ దృష్టికి తీసుకువెళ్లిన సమస్య పరిష్కారం కాకపోతే 10 నెలలు వేచి చూసి 2022 డిసెంబర్ 16 రోజున సానిటరీ విభాగం వారి చేత డ్రైన్ తీయడం జరిగిందన్నారు.ఈ డ్రైన్ చౌరస్తా నుడి టవర్ సర్కిల్ వెళ్లే మెయిన్ రోడ్డులో ఉంటుందని,లక్షల మంది నడిచేదారి కాబట్టి వెనువెంటనే ఎఈ,డిఈని పిలిపించి అంచనాలు తయారు చేయాలని అడగ్గానే ఏఈ రూ.13 లక్షలు ఖర్చు అవు తుందని చెప్పారని తెలిపారు. వెంటనే కమీషనర్, చైర్మన్‌కు వ్రాత పూర్వకంగా ధరఖాస్తు ఇవ్వగా ఇప్పటి వరకు ఫీల్డ్ మీదకి ఏ అధికారి వచ్చిన దాఖలాలు లేవని కలెక్టర్‌కు తెలిపారు. కావున మున్సిపాలిటీకి సంబంధించిన పూర్తిస్థాయి అధికారిని కమీషనర్‌గా నియమించినట్లయితే ప్రజల సమస్యలు తీరే అవకాశం ఉంటుందని, వెనువెంటనే సిడిఎంఏ దృష్టికి తీసుకువెళ్లి కమీషనర్‌ను నియమించే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్‌కు వినతి పత్రం అందించారు.

# సిఎం సహాయనిధి ద్వారా పేదలకు ఎంతో మేలు

*చిట్యాలరూరల్ ఫిబ్రవరి 26 ప్రభాతవార్త*



సిఎం సహాయనిధి ద్వారా పేదలకు ఎంతో మేలు జరుగుతుందని రాష్ట్ర శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి అనా ్నరు. చిటా ్యల మండలం ఉరుమడ్ల గ్రామానికి చెందిన గంగాపురం ఆండాలు ఇటీవల అనారోగ్యానికి గురై చికిత్సపొంది సిఎం సహాయనిధికి దరఖాస్తు చేసుకోగా ఆయన ప్రత్యేక చొరవతో రూ.2 లక్షలు మంజూరు చేయించారు. మంజూరై చెక్కును ఆదివారం ఆయన లబ్ధిదారురాలికి అందజేశారు. ఈ కార ్యక్రమంలో గుత్తా యువసేన జిల్లా అధ్యక్షులు వనమా వెంకటేశ్వర్లు, మాజీ ఎంపిటిసి సభ్యుడు పొలగోని స్వామి, మర్రి రమేష్, గంగాపురం వెంకన్న, గుత్తా వెంకటరాంరెడ్డి, తేరటుపల్లి హనుమంతు తదితరులు పాల్గొన్నారు.

# పలు అభివృద్ధి పనులను పరిశీలించిన ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య

*నకిరేకల్, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త:*



నకిరేకల్ మున్సిపాలిటీ పరిధిలోని నూతనంగా నిర్మిస్తున్న గ్రంథాలయం మరియు రోడ్డు విస్తరణ పనులను శనివారం సాయంత్రం అధికారులు ప్రజా ప్రతినిధులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రోడ్డు విస్తరణ పనులు వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు.రోడ్డు విస్తరణ పనులకు సహకరించాలని వ్యాపారస్తులకు పలు సూచనలు చేశారు.

# బస్సు జాతాలను జయప్రదం చేయాలి

*చిట్యాల టౌన్, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త:*

బిజెపి అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక మతోన్మాద విధానాలకు జరిగిన రవాణా, ఆహార, మైనింగ్ ఓడరేవులు, ప్రచారరంగం వంటి రంగాలన్నీ ఆదాని చేతులో ఉన్నాయని అన్నారు. ఈ సమావేశంలో పార్టీ జిల్లా కమిటి సభ్యులు జిట్టా నగేష్, అవిశెట్టి, శంకరయ్య, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు నారబోయిన శ్రీనివాసులు, డివైఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి మల్లం మహేష్, శీలరాజయ్య, డివైఎఫ్ఐ చిట్యాల మండల అధ్యక్షులు పంది నగేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఆ జీఓ పట్ల స్పష్టతనివ్వాలి

*నార్కట్‌పల్లి, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త*

ఇండ్ల స్థలాల క్రమబద్ధీకరణ కొరకు రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన జీఓ 59 పేదలకు ఊరటనిచ్చే విషయమైనా దీని పట్ల మరింత స్పష్టత ఇవ్వవలసిన ఆవశ్యకత ఎంతైనా ఉందని అక్కెనపల్లి ఎఫ్‌సిఎస్ డైరెక్టర్ మాజి ఎంపిటిసి కొమ్ము యాదయ్య ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని కోరారు.

# కార్యకర్తలకు అండగా బిఆర్ఎస్ : ఎమ్మెల్యే

*శాలిగౌరారం, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త*



కార్యకర్తలకు,వారి కుటుంబ సబ్యులకు బిఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని తుంగతుర్తి ఎమ్మెల్యే గాదరి కిషోర్‌కుమార్ అన్నారు. ఆదివారం తిరుమలగిరి పట్టణంలోని ఓ ఒ ం నివాసంలో శాలిగౌరారం మండలం తక్కెళ్లపహడ్ గ్రామానికి చెందిన గోదాల ప్రభాకర్ రెడ్డి,శాలిగౌరారానికి చెందిన చిలుకూరి సైదమ్మలు ప్రమాదవశాతు మరణించగా బిఆర్ఎస్ పార్టీసభ్యత్వ ఉండడంతో ప్రమాదబీమా రూ.2 లక్షల చెక్కులను కుటుంబసబ్యులకు అందజేశారు. ఈసందర్భంగా మాట్లాడుతూ పార్టీ కార్యకతలు ప్రమాదవశాత్తు చనిపోతే వారి వారి కుటుంబ సబ్యులకు అండగా నిలిచేందుకు సదుపాయం కలిపిస్తున్నట్టు తెలిపారు .ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల పార్టీ అధ్యక్షులు ఐతగోని వెంకన్నగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# భారతీయ జనతా పార్టీ పిలుపు మేరకు ప్రజాగోష బిజెపి భరోసా కార్యక్రమం

*నకిరేకల్, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త:*

భారతీయ జనతా పార్టీ పిలుపు మేరకు నకిరేకల్ పట్టణంలోని బొడ్రాయి బజారు వార్డు కోట గురుజు వార్డ్‌లో శక్తి కేంద్ర ఇంచార్జి చెవుగోని నాగయ్య గౌడ్ అధ్యక్షతన ప్రజాగోష బిజెపి భరోసా కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా బిజెపి ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షులు గోలి ప్రభాకర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రసంగిస్తూ కేసిఆర్ ప్రజావ్యతిరేక కుటుంబ పాలన పట్ల ప్రజలందరూ వ్యతిరేకంగా ఉన్నారని రాబోయే రోజుల్లో కేసిఆర్‌కు తగిన గుణపాఠం చెప్పాలని పిలుపునిచ్చారు. కేంద్ర ప్రభుత్వం సంక్షేమ పథకాలు ప్రతి ఒక్కరు తెలుసుకోవాలి వినియోగించుకోవాలి. రాష్ట్ర ప్రభుత్వం ఇస్తానని చెప్పిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో 218వ బిజెపి బూతు అధ్యక్షుడు నడికుడి సైదులు, 219వ బూత్ అధ్యక్షులు నడికుడి ప్రశాంత్, 220వ బూతు అధ్యక్షుడు నడికుడి నవీన్ మరియు బిజెపి ఎస్సీ మోర్చా జిల్లా కార్యక్రమాల నిర్వహణ సెల్ కన్వీనర్ చీనేని జానీ జిల్లా నాయకులు గర్రె మురళీమోహన్, పాలడుగు నాగేష్, మండల ఉపాధ్యక్షులు జనగాని రాములు, ఎస్సీ మోర్చా టౌన్ ప్రధాన కార్యదర్శి నల్లగొండ లింగయ్య మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

# మంత్రి కొప్పుల ఈశ్వర్ అమెరికా పయనం

## -రూట్స్ టెక్-2023 ఎక్స్‌పోలో పాల్గొననున్న మంత్రి కొప్పుల

*జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :*



తెలంగాణ రాష్ట్ర ఎస్సీ అభి వృద్ధి ,మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి కొప్పు ల ఈశ్వర్ సోమ వారం నాడు అమెరికా వెళ్ల నున్నారు. అమె రికాలోని ఉతా నార్త్ సాల్ట్ లేక్ సిటిలో ఫ్యామిలీ సెర్చ్ ఇంటర్నేషల్ ఆధ్వర్యంలో జరగనున్న రూట్స్ టెక్-2023 ఎక్స్‌పోలో మంత్రి కొప్పుల ఈశ్వర్ పాల్గొన నున్నారు. ఇన్స్టిట్యూషనల్ రిలేషన్షిప్స్, ఫ్యామిలీ సెర్చ్ ఇంటర్నేషనల్ ఆసియా ఛీఫ్ రిప్రజెంటేషన్ స్టీపెన్ ఎల్.నికెల్ రూట్స్ టెక్-ఎక్స్‌పోకు ఆహ్వానించడం పట్ల మంత్రి కొప్పుల ఈశ్వర్ సంతోషం వ్యక్తం చేశారు. అమెరికా పర్యటనలో భాగంగా మంత్రి కొప్పుల ఈశ్వర్ ల్యాటర్ డిసెన్స్ సంస్థ ప్రతినిధులను కలవను న్నారు. తెలంగాణ రాష్ట్ర పర్యటనకు వచ్చిన ఎల్‌డిఎస్ ప్రతినిధుల బృందం జగిత్యాల జిల్లా ధర్మపురి, పెద్దపెల్లి జిల్లా ధర్మారం పలు గ్రామాల్లో ప్రభుత్వ పాఠశాలలు, అంగన్వాడీ కేంద్రాలను పరిశీలించారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర పథకాలపై ప్రశంసలు కురిపించారు. గ్రామాల్లో విద్యా వైద్య రంగాలకు తమవంతు సహకరిస్తామని అప్పట్లో మంత్రి కొప్పుల ఈశ్వర్‌కు హామీ ఇచ్చారు. వారి హామీ మేరకు అమెరికాలో ల్యాటర్ డిసెన్స్ సంస్థ ప్రతినిధులు డైరెక్ట్ ఆవ్,స్టివ్‌లతో భేటి కానున్నారు. విదేశి బృందం ప్రతి నిధులతో సంప్రదింపులు జరిపి తెలంగాణ రాష్ట్రానికి ప్రయోజనం చేకూర్చే అంశాలపై మాట్లాడానున్నట్లు మంత్రి కొప్పుల ఈశ్వర్ ఈ సందర్భంగా చెప్పారు.

# కళాకారులకు బిఆర్ఎస్ ప్రభుత్వం అండ

## జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్

*జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :*

తెలంగాణ రాష్ట్రంలో కళాకారులకు బిఆర్ఎస్ ప్రభుత్వం అండగా ఉన్నదని జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ పేర్కొన్నారు. జగిత్యాల పట్టణంలో మినీ స్టేడియంలో ఆదివారం రాత్రి అన్వేషణ ఎస్90 ఛానల్ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన జానపద జన జాతర



కార్యక్రమంలో పాల్గొన్న జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్. ఈ కార్యక్రమంలో నటుడు ఆర్ఎస్ నంద, కౌన్సిలర్‌లు వల్లేపు రేణుక



మొగిలి, మల్లికార్జున్, సిఐ కిషోర్, యూత్ అధ్యక్షులుకత్రో జగ్గిరి, కూతురు శేఖర్, నాయకులు, కార్యకర్తలు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ భావజాలంతో పనిచేస్తున్న సంఘం

*తొర్రూరు రూరల్, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త*

సమాజంలో ఎస్సీ, ఎస్టీ ఉపాద్యాయ సంఘం మహాత్మజ్యోతిరావుపూలే భారతరాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ భావజాలాలతోనే పనిచే స్తుందని బిఆర్ఎస్ పార్టీ జిల్లా ప్రజాపరిషత్ ఫ్లోర్‌లీడర్ మంగళపల్లి శ్రీనివాస్ అన్నారు. ఆదివారం డివిజన్‌కేంద్రంలోని విశ్రాంతిభవన్‌లో ఎస్సీ,ఎస్టీ ఉపాద్యాయ సంఘం గోడపత్రికలను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లా డుతూ.. దళిత,గిరిజన పిల్లలు ఎక్కువశాతం ప్రభుత్వ పాఠశాలల్లోనే చదువుతారని వారి యొ క్క సంక్షేమ అభివృద్ధి విద్యప రంగా వారిని ముం దుకు తీసుకెళ్లాల్సిన బాధ్యత మనం దరిపై ఉం దన్నారు. ఈ కార్య క్రమంలో సంఘం జిల్లా అధ్యక్షుడు చాగంటి ప్రభా కర్, అజయ్, నర్సయ్య, అంబే ద్కర్ యువ జన సంఘం నాయకులు ఉపేందర్, వెంకన్న, నాగన్న పాల్గొన్నారు.



# అణిచివేతకు గురవుతున్నా భట్రాజులు

*తొర్రూరు రూరల్, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త*

సామాజికంగా, ఆర్థికంగా అన్ని రంగాలల్లో భట్రాజులు అణిచివేతకు



గురవుతున్నారని వారి సమస్యల పరిష్కారం కోసం కృషిచేయాలని భట్రాజుల సంఘం రాష్ట్ర అద్యక్షుడు పూర్ణ చంద ర్‌రాజు అన్నారు. ఆదివారం డివిజన్ కేంద్రంలో సమావేశం నిర్వహిం చారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ.. భట్రాజు సామాజిక వర్గానికి గొప్ప చరిత్ర ఉందని, కవులు, రచ యితలుగా రాజుల కొలు వుల్లో ఉంటూ వారి మంచిని పద్యరూపంలో వ్రాసి ఆ గ్రంథా లను అంకితమిచ్చి సాహిత్యాన్ని సుసంపన్నం చేశార న్నారు. భట్రాజు సామాజిక వర్గాన్ని గుర్తించి సంఘం భవనానికి సీఎం కేసీఆర్ హైద్రాబా దులోని కోకాపేటలో 20 గుంటలు కేటాయించడం గర్వకారణమన్నారు. భట్రాజు కులస్థుల ఐక్యతతోనే సమస్యల పరిష్కారం సాధ్యమని తెలిపారు. అనంతరం సంఘం నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షునిగా ప్రతికంఠం దేవేందర్‌రాజు, గౌరవ అధ్యక్షునిగా ఎన్.మనోహర్‌రాజు, ప్రధాన కార్యదర్శిగా భాస్కరుని శ్రీనివాసరాజు, కోశాధికారిగా నారాయణరాజు, ఉపాధ్యక్షులుగా సంజీవరాజు, కిరణ్‌రాజు, సహాయకార్యదర్శిగా పి.కృష్ణమోహనరాజు, న్యాయసలహాదారుగా ప్రవీణ్‌రాజు, కార్యవర్గ సభ్యులుగా సంజీవరాజు, రామరాజు, రాజేష్‌రాజు, కొండంరాజు, ఆమని, లక్ష్మిలను ఎన్నుకోగా వారు ప్రమాణస్వీకారం చేశారు. ఈ కార్యక్రమంలో కృపాకర్‌రాజు, యుగేందర్ రాజు, భాస్కర్‌రాజు, కిరణ్‌రాజు పాల్గొన్నారు.

# అడోకసి అనే పదాన్ని తొలగించాలి

*తొర్రూరు రూరల్, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త*



ఉపాద్యాయుల ప్రమోషన్‌ల విషయంలో ఎస్సీ,ఎస్టీ ఉపాద్యాయులకు న్యాయంగా రావాల్సిన వాటా విషయంలో ఇబ్బందిగా మారిన అడోకసి అనే పదాన్ని వెంటనే తొలగించాలని మాదిగ ఉద్యోగసమాఖ్య రాష్ట్ర ఉపాధ్యక్షుడు సోమవారపు ఐలయ్య అన్నాడు. ఆదివారం డివిజన్ కేంద్రంలోని విశ్రాంతిభవన్‌లో మాదిగ ఉద్యోగసమాఖ్య, ఎస్సీ,ఎస్టీ ఉపాద్యాయ సంఘాల సమావేశాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చాగంటి ప్రభాకర్, గుండాల రంజిత్, రాయల్, నర్సయ్య, అజయ్ తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి జెండా పేదలకు అండ

*తొర్రూరు రూరల్, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త*



సమాజంలో పేదలకు బిజెపి అండగా ఉంటుందని పాలకుర్తి నియోజకవర్గ బిజెపి ఇంచార్జ్ పెదగాని సోమయ్య అన్నారు. ఆదివారం డివిజన్‌కేంద్రంలోని ప్రజాగోస బిజెపి భరోసా యాత్రలో భాగంగా స్ట్రీట్ కార్నర్ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దేశంలోని నరేంద్రమోదీ నాయకత్వంలో శక్తివంతమైన దేశంగా భారత్ ఎదుగుతుందని విశ్వగురుస్థానంలో నిలిపేందుకు ప్రధానిమోదీ ఎంతో శ్రమిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో శివసాయి, దామోదర్‌రెడ్డి, పల్లెకుమార్, పైండ్ల రాజేష్, ఉల్లేందుల రాజేష్, వడ్లకొండ రవి, శ్రావన్ తదితరులు ఉన్నారు.

# ఉచితవైద్య శిభిరంతో ప్రజలకు ఉపయోగం

*నెల్లికుదురు, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త*



ఉచిత వైద్య శిభిరంతో గ్రామప్రజలకు ఎంతో మేలు చేకూరుతుందని నాయకులు దార్ల శివరాజ్ అన్నారు. ఆదివారం మండలంలోని శ్రీరామగిరి గ్రామంలో దార్ల సురేష్ జ్ఞాపకార్ధం ఉచిత మెగా వైద్య శిభిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...గతంలో కీ.శే దార్ల సురేష్ పేరుతో అనేక ప్రజా ఉపయోగ సేవా కార్యక్రమాలను నిర్వహిం చామన్నారు. మన్ముందు కూడ ఇదే స్పూర్తితో సేవా కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు తెలిపారు. కాగ ఉచిత వైద్య శిబిరంలో దాదాపు 2వందల మందికి పరీక్షలు నిర్వహించి ఉచిత మందులు పంపిణీ చేసినట్లు తెలిపారు. వైద్య శిభిరం డాక్టర్లు నేతావత్ వెంకన్న గైనకాలజిస్టు, అర్జున్ డెంటల్, సురేందర్ చర్మ వ్యాది నిపుణులతోపాటు పలువురు డాక్టర్‌లు పాల్గొనగా, ఈ కార్యక్రమంలో సర్పంచ్ డొనికెన జ్యోతి శ్రీను, ఎంపిటీసి ఆదూరి కళాధర్‌రాజు, మాజీ సర్పంచ్ గంజి శ్రీను, భూర్గుల మోష, ఆరెపెల్లి రాంబాబు, ఇసంపెల్లి నవీన్, అంగోతు లకృతి, గొల్లపెల్లి కుమార్, రేసు వెంకన్న, రామగిరి ఉప్పలయ్య, గాజుల ఉప్పలయ్య పాల్గొన్నారు.

# నేడు హాలియా వ్యవసాయ మార్కెట్ కమిటీ పాలక వర్గ ప్రమాణస్వీకారం

*హాలియా, ప్రభాతవార్త. ఫిబ్రవరి 26:*

హాలియా వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతన పాలక వర్గ ప్రమాణస్వీకారం హాలియా లక్ష్మి నర్సింహా గార్డెన్స్‌లో సోమవారం మధ్యాహ్నం నిర్వహించనున్నట్లు మార్కెట్ కమిటీ కార్యదర్శి శ్రీనాధరాజు అదివారం విడుదల చేసిన ప్రకటనలో పేర్కొన్నారు. ఈప్రమాణ స్వీకారానికి ముఖ్య అతిధులుగా రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంతకండ్ల జగదీశ్వర్‌రెడ్డి, ఎమ్మెల్యే నోముల భగత్, ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డి, తదితర ముఖ్య నాయకులు హాజరుకానున్నట్లు తెలిపారు.

# సద్గురు రవిదాస్ మహారాజ్ బోధనలు అనుసరణీయం

**- ముగిసిన గురుమతి సమాగ్ వేడుకలు**
**- హాజరైన ఎమ్మెల్యే, ప్రముఖ పంజాబ్ గురువులు**

ముధోల్, ప్రభాతవార్త :

శ్రీసంత్ శిరోమణి సద్గురు రవిదాస్ మహారాజ్ బోధనలు అనుసరణీయమని పంజాబ్ గురువులు, ఎమ్మెల్యే విఠల్‌రెడ్డి అన్నారు. ఆదివారం ముధోల్ మండల కేంద్రంలోని శ్రీ సంత్ శిరోమణి సద్గురు రవిదాస్ మహారాజ్ 646వ జయంతిని పురస్కరించుకుని మోచి కుల సంఘం ఆధ్వర్యంలో శ్రీ పశుపతినాథ్ శివాలయం మండపంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గురువుల స్థానం ఎంతో ఉన్నతమైందని పేర్కొన్నారు. సమాజంలో ప్రేమను పెంపొందించాలన్నారు. సమాజంలో అందరూ సమానం అనే భావనను పెంపొందించేందుకు రవిదాస్ మహారాజ్ విశేషంగా కృషి చేశారన్నారు. గురుగ్రంథ సాహిబ్ ప్రాముఖ్యతను గురువాణి ద్వారా వివరించారు. కీర్తనలు, గురువాణి ద్వారా భగవంతుడు , గురువు మహత్యాన్ని భక్తులకు వివరించారు. బాబా నరేంద్రసింగ్ చీఫ్ మేనేజర్ గురుద్వారా లంగర్, సత్ బాబా బలివీంధర్‌సింగ్, చీఫ్ గురుద్వారా లంగర్‌శ్రీ హుజుర్ సాహెబ్ నాందేడ్ ప్రత్యేక సహకారంతో కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగిందన్నారు. ప్రవచన కర్తలు భాయ్ కేవల్‌సింగ్ చీఫ్ మేనేజర్ హిస్టారికల్ తప్పస్తాన్, భాయ్ మందిర్‌సింగ్ పంత్ సేవక్ దత్య దోహబా పంజాబ్ కీర్తన భాయ్ కుల్దీప్ సింగ్, భాయ్ జగ్బీర్ సింగ్ పవిత్ర గ్రంథం సారాంశాన్ని భక్తులకు వివరించారు. ఈ కార్యక్ర మంలో పంజాబ్‌కు చెందిన గురువులు



స్థానిక సర్పంచ్ వెంకటాపూర్ రాజేంధర్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు అఫ్రోజ్‌ఖాన్, ఎంపిటిసి సభ్యులు దేవోజి భూమేష్, సరళ శ్రీనివాస్‌గౌడ్, మాజీ పిఎసిఎస్ చైర్మెన్ సురేంధర్‌రెడ్డి, కో ఆప్షన్ సభ్యుడు మక్దుం, ఖాలిద్, బాసర జడ్పిటిసి వసంత రమేష్, మున్నూరుకాపు సంఘం అధ్యక్షులు రోళ్ల రమేష్, సంత్ రవిదాస్ మోచికుల సంఘం సభ్యులు, మహిళలు, యువకులు, వివిధ గ్రామలకు చెందిన ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

# కేసీఆర్ అవినీతి బయటపెట్టి గద్దె దించుతాం

**- బీజేపీ రాష్ట్ర నాయకులు రావుల రాంనాథ్**

సారంగాపూర్, ప్రభాతవార్త :

సారంగాపూర్ మండలం చించోలి(బి) గ్రామంలో జరిగిన ప్రజాగోస బీజేపీ భరోసా బహిరంగ సభలో బిజెపి రాష్ట్ర నాయకుడు పెద్దపల్లి జిల్లా ఇంచార్జి రావుల రాంనాథ్ పాల్గొని మాట్లాడారు. అత్యంత అవినీతి ముఖ్యమంత్రి ఎవరైనా ఉన్నారంటే అది కేవలం కేసీఆర్ మాత్రమేనని అన్నారు. తెలంగాణ ప్రభుత్వం పూర్తిగా అవినీతిమయంగా మారిపోయి తెలంగాణ రాష్ట్రాన్ని అన్నివిధాలుగా దోచుకోవడం జరుగుతుందని, తండ్రి కొడుకు అల్లుడు బిడ్డ అందరూ కలిసి దండుపాలెం మూటగా మారి అన్ని వర్గాలను దోచుకుని లిక్కర్ స్కాములో అనేక రంగాలలో పెట్టుబడి పెట్టి విదేశాల్లో దందాలు



నడిపించడం జరుగుతుందని ఎద్దేవచేశారు. కాళేశ్వరం ప్రాజెక్టు 30 వేల కోట్లు ఖర్చు ఉంటే నేనే పెద్ద ఇంజనీర్ని నేనేదాన్ని డిజైన్ చేస్తానని ముఖ్యమంత్రి కేసీఆర్ దాన్ని 1,25000 కోట్లకు పెంచడం జరిగిందన్నారు. కేంద్రంలోని నరేంద్రమోడీ కోట్ల రూపా యలు రాష్ట్రానికి ఇస్తుంటే ఒక్కపైసా కూడా ఇవ్వడం లేదని ప్రజలను తప్పుదోవపట్టించి వాటికి పేర్లు మార్చి కేసీఆర్ పేరు పెట్టుకుని అంత నేనే చేస్తున్నానని అబద్దాలు చెబుతు న్నాడన్నారు. రాష్ట్రంలో బీజేపీ అధికారంలోకి రావాలి అందుకే కేంద్రంలో రాష్ట్రంలో డబుల్ ఇంజన్ సర్కారు తీసుకు రావాల్సిందిగా ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ సభలో శక్తి కేంద్రం ఇంచార్జి కుమ్మరి వెంకటేష్, బిజెపి మండల అధ్యక్షుడు కరిపె విలాస్, నాయకులు శ్యాంసుందర్ రెడ్డి, చిన్నయ్య, పోలింగ్ బూత్ కమిటి అధ్యక్షులు పవన్, భూపతిరెడ్డి, రాజన్, ప్రజలు, రైతులు పాల్గొన్నారు.

# మనల్ని ఆపేదెవరు..!

ఆదిలాబాద్, ప్రభాతవార్త:

**-యథేచ్ఛగా అక్రమ రవాణా దందా**
**-మహారాష్ట్రకు లక్షల విలువ బియ్యం రవాణా**
**-నామమాత్రంగానే చెక్ పోస్టులు...**
**-పట్టించుకోని అధికారులుఅధికారులు**





పేదలు కడుపు నిండా తినాలనే ఉద్దేశంతో రూపాయికే కిలో చొప్పున ప్రభుత్వం పంపిణీ చేస్తున్న రేషన్ బియ్యం పక్కదారి పడుతున్నది. జిల్లాలో పీడీఎస్ బియ్యం అక్రమ రవాణా జోరుగా సాగుతున్నది. ప్రతి నెలా రేషన్ షాపుల ద్వారా పంపిణీ చేస్తున్న బియ్యాన్ని స్థానిక కిరాణా షాపుల ద్వారా బియ్యం తీసుకొని ఇతర మంది వ్యాపారులు తక్కువ ధరకే ప్రజల దగ్గర నుంచి కొనుగోలు మహారాష్ట్రలో ఎక్కువ ధరకు బియ్యాన్ని విక్రయించి లక్షలకు పడగలెత్తు తున్నారు కొంత మంది వ్యాపారులు. దీని వెనుక బడాబాబులు ఉన్నట్లు పలువురు ఆరోపిస్తున్నారు. తలమడుగు మండలంలో కొంత మంది ఆదిలాబాద్ జిల్లా నలుమూలల నుంచి ప్రభుత్వం అందించే బియ్యాన్ని సేకరిస్తున్నారు. ఆ తర్వాత ఆ బియ్యాన్ని అర్ధరాత్రి సమయంలో లక్ష్మిపూర్ చెక్ పోస్టు నుంచి తరలిస్తున్నట్లు పలువురు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. అంతేకాకుండా ఈ చెక్ పోస్టు నుంచి మద్యం రవాణా కూడా కొనసాగుతోంది. అక్రమ కలప రవాణా కూడా అవుతున్న స్థానిక అధికారులు పట్టించుకోకపోవడం గమనార్హం. ఈవిషయంపై చాలాసార్లు పత్రికలలో వచ్చిన తర్వాత కొన్ని రోజుల సైలెంట్‌గా ఉండి మళ్లీ యథేచ్ఛగా ఈ క్రమ దందా కొనసాగిస్తున్నారు. అలాగే తల మడుగు మండలంలోని పలు గ్రామాలకు చెందిన దేశీ వ్యాపారులు తలమ డుగులో సాయంత్రం మూడున్నర ప్రాంతం రైలుకు వెళ్లి మహారాష్ట్రలోని కిన్వాట్ జిల్లాకు చేరుకొని అక్కడి నుంచి దేశీదారు బాటిళ్లను రైలులో దొంగ చాటుగా తీసుకొచ్చి అర్ధరాత్రి 12గంటలకు రిటర్న్ అయ్యే ట్రైన్‌కు మళ్లీ దేశీ దారులు దిగుతున్నట్లు కూడా అధి కారులు చెవికి వినబడ్డ విన పడనట్లు వ్యవహారిస్తున్నారు. ప్రతి రోజు కూడా లక్షలలో మహారాష్ట్ర నుంచి తెలంగాణ వైపు, తెలంగాణ నుం మహారాష్ట్ర వైపు సరి హద్దును దాటుకొని అక్రమంగా వస్తువులు రాక పోకలు జరుగుతున్నా అధికారులు పట్టించు కోవడం లేదు. దీంతో అది .కారులు వ్యాపారులతో కుమ్మకయ్యారని పలువురు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి ఈ అక్రమ రవాణా దందాను అరికట్టాలని మండల వాసులు కోరుతున్నారు.

ప్రాంతాలకు తరలిస్తున్నారు. రేషన్ బియ్యం అక్రమ రవాణాను అరికట్టేందుకు అధికారులు అప్పుడప్పుడు తనిఖీలు చేపట్టి కేసులు నమోదు చేస్తున్న ప్పటికీ ఈదందాను పూర్తి అరికట్టలే కపోతున్నారు. తెలంగాణ రాష్ట్రంలో చివరి మండలం తలమడుగు. ఈ మండలంలో లక్ష్మీపూర్ చెక్‌పోస్టును ఏర్పాటు చేశారు. అయితే ప్రభుత్వం అందిస్తున్న బియ్యాన్ని కొంత

ఆదిలాబాద్ వార్త

# అన్నీ సిట్టింగులే...!

**- జాతీయ రహదారి వెంటే అడ్డాలు..**

నేరడిగొండ, ప్రభాతవార్త:



మద్యం సిట్టింగులకు దాబా హోటళ్లు అడ్డాగా మారాయి. దాబాల్లో మద్యం నిషేద విధిం చారు. ఎవరూ తాగవద్దని సిట్టిం గులు నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని పోలీసు శాఖ ప్రత్యేక చర్యలు చేపడుతుంది. నేరడిగొండ మండల కేంద్రంలో నేషనల్ 44 పక్కన గల దాబాలో మందు బాబులకు పట్టపగలే సిట్టింగ్‌లు దర్జాగా కొనసాగుతున్నాయి. నేషనల్ హైవే పక్కన దాబాలలో సిట్టింగ్ నిర్వహించడంతో యాక్సిడెంట్లు రోజురోజుకు పెరిగిపో తున్నాయి. మద్యం మత్తులో తులుతూ వాహనాలు నడపడం వల్ల అనేక మంది ప్రాణాలు కోల్పోతున్నారు. అర్ధరాత్రి సమయాన తనిఖీలు నిర్వహించే పోలీ సలు పట్టపగలే దాబాలలో ఆసాంఘిక కార్యక్రమాలకు పాల్పడితేఎటువంటి చర్యలు తీసుకుంటారో అని స్థానికులు ఊహిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు చొరవ చూపి సిట్టింగ్ నిర్వహిస్తున్న దాబాలపై తక్షణమే చర్యలు తీసుకోవాలని మండలవాసులు కోరుతున్నారు.

# స్నేహితుడి కుటుంబానికి అండగా చిన్ననాటి మిత్రులు

కట్టంగూర్, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త



వారంతా చిన్ననాటి స్నేహితులు...కలిసి మెలిసి ఆటలాడుకుంటూ చదువు కున్నారు. పెరిగి పెద్దయి ఎవరికి వారు జీవితాలలో స్థిరపడ్డారు. ఇంతలో తమతో చదివిన చిన్ననాటి మిత్రుడు అనారోగ్యంతో అకాల మృతి చెందాడన్న విషయం తెలిసి చలించిపోయారు. ఎలాగైనా స్నేహితుడి కుటుంబానికి అండగా నిలవాలని సంకల్పించుకోని బృందంగా ఏర్పడి చేయి చేయచి కలిపి చైతనైనంత సాయాన్ని చేయాలని నిర్ణయించారు. ఈమేరకు నగుదును సేకరించి మిత్రుడికి కొంక ప్రవీణ్‌కుమార్ సార్ చేతుల మీదుగా కుటుంబ సభ్యలకు అందజేశారు. వివరాలోకి వెలితే కట్టంగూర్ మండలకేంద్రానికి చెందిన చౌగోని శంకర్‌గౌడ్ అనారోగ్య కారణంగా చిన్నవయస్సులో మన నుంచి దూరం కావడం, వారి కుటుంబం ఆర్థికంగా ఇబ్బంది పడుతుందని తెలిసి ఎంతో కొంత ఆర్థికంగా సహాయం చెయ్యాలని భావించిన వెంటనే త్వరగా స్పందించి స్నేహితుని కుటుంభానికి ఎవరి స్తోమతలో ఉన్నంత వారు వారి కుటుంభానికి మేమున్నాం అని ఈరోజు స్నేహితులందరూ కలిసి వాళ్ళ కుటుంబానికి, శంకర్ కూతురు చౌగోని లిఖిత పేరు మీద చేసిన రూ.80వేలు ఫిక్స్‌డ్ డిపాజిట్‌ను, అమౌంట్ రూ.3,500తో నిత్యావసర సరుకులను అందజేశారు. ఈకార్యక్రమంలో సామాజికవేత్త కొంక ప్రవీణ్‌కుమార్, మిత్ర బృందం కటికం వెంకటేష్, పోగుల మురళి, ముక్కాముల అశోక్, ఏర్పుల తిరుమలేష్, శ్రీను, యాదగిరి, సురేష్, మురళి, విజయ, మహేశ్వరం పవణ్, యర్కల వాసు, శ్రీను, తిరుమలేష్, అశోక్‌యాదవ్, లింగస్వామి, నరేందర్, యాదగిరి, సతీష్, శ్రీకాంత్, శివ, బాలనర్సి, వెంకటేష్, రామకృష్ణ, నాగేంద్రబాబు పాల్గొన్నారు.

# వైభవంగా బంగల్‌పేట్ మహాలక్ష్మి బోనాల పండుగ

నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :



నిర్మల్ పట్టణంలోని బంగల్‌పేట్‌లో ఇటీవల నూతనంగా నిర్మించిన శ్రీ మహాలక్ష్మి అమ్మవారికి ఆదివారం రోజు భక్తులు బోనాలను సమర్పించారు. పట్టణంలోని బంగల్‌పేట్ ముదిరాజ్ శివపంత, పెద్దపంత, చిన్నపంతలతో పాటు పలు కుల సంఘాల ప్రజలు మహాలక్ష్మి అమ్మవారికి బోనాలను తలపై పెట్టుకుని ఊరేగింపుగా డప్పుచప్పుల మధ్య పాటలు పాడుతూ, నృత్యాలు చేస్తూ ఆలయానికి చేరుకున్నారు. అనంతరం ఆలయంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆదివారం సెలవుదినం కావడంతో మహాలక్ష్మి ఆలయానికి భక్తులు భారీ సంఖ్యలో తరలివచ్చారు. అలాగే కొందరు భక్తులు తమ మొక్కులను తీర్చుకోవడానికి ఆలయంలో చిన్నారులకు తలవెంట్రుకలను కూడా తీశారు. ఆలయ పరిసరాలు ప్రశాంత వాతావరణం తలపించడంతో భక్తులు చాలాసేపు ఆలయం ప్రాంగణంలో తమ కుటుంబ సభ్యులతో కలిసి కాలక్షేపం చేశారు. అంతేకాకుండా ఇక్కడి వాతావరణం చాలా ఆహ్లాదకరం, సుందరంగా ఉండడంతో కొందరు షార్ట్ ఫిలిం తీయడానికి ఇక్కడికి వచ్చారు.

# సమీకృత నిర్మాణ పనులను పరిశీలించిన మంత్రి అల్లోల

నిర్మల్ రూరల్, ప్రభాతవార్త :



సమీకృత జిల్లా కలెక్టర్ కార్యాలయాల భవన సముదాయ నిర్మాణ మిగులు పనులు వేగవంతం చేసి, త్వరితగతిన పూర్తి చేయాలని మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి అధికారులను ఆదేశించారు. నిర్మల్ జిల్లా కేంద్రంలో నిర్మిస్తున్న నూతన కలెక్టరేట్ నిర్మాణ పనులను క్షేత్రస్థాయిలో ఆదివారం పరిశీలించారు. ఈ సందర్భంగా మార్చి రెండో వారంలోగా పనులను పూర్తిచేసి, ప్రారంభోత్సవానికి సిద్ధం చేయాలని, ముఖ్యంగా నిర్మాణ పనులకు తుది మెరుగులు దిద్దాలని సూచించారు. ప్రాంగణంలో గార్డెనింగ్, మొక్కలునాటడం సుందరీకరణ పనులు వేగంగా పూర్తి చేయాలన్నారు. ప్రారంభోత్సవానికి సిఎం కేసీఆర్ రానున్న నేపథ్యంలో హెలీప్యాడ్ సభాస్థలిని పరిశీలించారు.

# మీలో ఎవరూ లక్ష్యాధికారి విజేత : మస్కాపూర్ విద్యార్థి

ఖానాపూర్, ప్రభాతవార్త :

ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులలో ప్రతిభను వెలికితీసి వారిలోని నూతన ఉత్తేజాన్ని కలిపించేవిధంగా నిర్మల్ జిల్లాలో ఉమా మహేశ్వర ఫంక్షన్‌హాల్‌లో తన్నూర్ వెంకట రావు జిల్లాలో చదువుతున్న 9వ తరగతి విద్యార్థులకి మీలో ఎవరు లక్ష్యాధికారి ? పరీక్ష నిర్వహించడం జరిగింది. ఈ పరీక్షలో మస్కాపూర్ పాఠశాల విద్యార్థి ఎం.సిద్దార్థని మీలో ఎవరు లక్ష్యాధికారి వరించడం జరిగింది. ఈ పరీక్షలో జిల్లా నుంచి 74 పాఠశాలల నుంచి సుమారు 450 మంది విద్యార్థులు పాల్గొనగా 20 మంది క్విజ్‌కి ఎంపిక కావడం జరిగింది. అందులో నుంచి మస్కాపూర్ పాఠశాల విద్యార్థి ముందు నుంచి క్విజ్‌లో చురుగ్గా సమాధానం ఇస్తూ విజయం సాధించడం జరిగింది. విద్యార్థికి తన్నూర్ వెంకట్ రావు లక్ష రూపాయల చెక్కును అందించారకు. ఈ లక్ష రూపాయల నుంచి విద్యార్థికి50,000 రూపాయలు, పాఠశాల అభివృద్ధికి 50,000 రూపాయలు అందడం జరుగును. విజయం సాధించిన వ్యక్తిని పాఠశాల



అధ్యాపక బృంధం విద్యార్థులు, వారి తల్లితండ్రులు అభినందించారు.

## వాసవిమాత ఆలయ వేడుకల్లో పాల్గొన్న పూర్ణచందర్ నాయక్

ఖానాపూర్, ప్రభాతవార్త :



ఖానాపూర్ మండల కేంద్రంలో వైశ్య సంఘం ఆధ్వర్యంలో శ్రీ వాసవికన్యకా పరమేశ్వరి ఆలయంలో నిర్వహిస్తున్న ఆలయ 6వ వార్షికోత్సవ వేడుకల్లో ఖానాపూర్ నియోజకవర్గ స్థానిక నేత బాదవత్ పూర్ణచందర్ నాయక్ పాల్గొన్నారు. తదుపరి ఆలయంలో ఆలయ కమిటి ఆధ్వర్యంలో పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఖానాపూర్ నియోజకవర్గ ప్రజలు అందరూ బాగుండాలని కోరుకున్నామని, భవిష్యత్తులో ఆలయ అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు. తదనంతరం ఆలయ చైర్మెన్ జితేంధర్ గుప్తా, ఆలయ కమిటి సభ్యులు, ఖానాపూర్ మండల వైశ్య సంఘం సభ్యులు కలిసి నాయకులు పూర్ణచందర్‌ను శాలువతో ఘనంగా సన్మానించారు

## వివాహానికి హాజరైన పలు జిల్లాల ప్రముఖులు

నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :




నిర్మల్ జిల్లాలోని గాజుల్‌పేట్‌లో ఆమెర్ నివాసంలో గల హజ్రత్‌షేక్ ఫరీద్ శకర్ గంజ్ రహెమతుల్లా అలై ఛిల్లా ముబారక్‌లో శనివారం రాత్రి సందల్ కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఇతర జిల్లాల నుంచి ప్రముఖులు హాజర య్యారు. నిజామాబాద్ జిల్లా నుంచి హజ్రత్ ఖాఖా ఖమర్ అలీ(ఖలీఫా) మహారాష్ట్ర నుంచి సయ్యద్ అలీ, అన్ని మతాలకు సంబంధించిన భక్తులు కూడా హాజరయ్యారు. స్తానిక కౌన్సిలర్ ఇమ్రాన్ ఉల్లా కార్యక్రమంని సందర్శించారు. స్థానికులు వారికి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఇమ్రాన్ ఉల్లా మాట్లాడుతూ ఇటువంటి కార్యక్రమాలు జరుగుతుంటే కుల మత విబేధాలు లేకుండా భక్తులు అందరూ కలిసి పండుగ లాగే జరుపుకుంటారు. ఇలాంటి కార్యక్రమాల ద్వారా హిందూ ముస్లిం సిఖ్ ఈసాయి ఐక్యమత్యం సందేశం ఇవ్వవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ తెలుగు జర్నలిస్ట్ ఫహీమ్ ఖాన్, వారి కుమారుడు దానిష్ ఖాన్, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# నిర్మల్ వార్త



## డ్యాన్స్‌చేస్తుండగా యువకుడికి గుండెపోటు

నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :



ఓ పెళ్లి రిసెప్షన్ వేడుకల్లో డ్యాన్స్ చేస్తు యువకుడు మృతిచెందిన విషాద సంఘటన నిర్మల్ జిల్లా కుభీర్ మండలంలోని పార్డి(కె) గ్రామంలో జరిగింది. గ్రామానికి చెందిన ఓ యువకుడి వివాహం కామోల్ గ్రామంలో జరిగింది. శనివారం పార్డి(కె)లో రిసెప్షన్ వేడుకల విందు జరిగింది. ఇందులో పెళ్లి కుమారుడి స్నేహితుడు మహారాష్ట్రలోని శివుని గ్రామానికి చెందిన ముత్యం(19) అనే యువకుడు డ్యాన్స్ చేస్తుండగా గుండుపోటుతో ఒక్కసారిగా కుప్పకూలిపో పడిపోయి మృతిచెందాడు.

## కరాటే పోటీల్లో విద్యార్థుల ప్రతిభ

నిర్మల్, ప్రభాతవార్త :



వరంగల్‌లో ఆదివారం నిర్వహించిన కరాటే ఛాంపియన్‌షిప్ పోటీల్లో భాగంగా కరాటేలో ప్రతిభ కనబర్చిన బంగారు, వెండి పతకాలను దక్కించుకున్నారు. వీరిలో శాన్విక వంజరి, పూనమ్ చౌదరి, నరసింహ, హర్షవర్ధన్, సుహాన్, శ్రీహర్షిత్, ఆర్యన్, మన్విత్ సాయిరాజ్, అయాన్‌లను ఈ సందర్భంగా కరాటే మాస్టర్ అమ్ముల భూషణ్ అభినందించారు. ఈ కార్యక్రమంలో వంశీ, రాజ్‌కుమార్, నరేష్, చిరంజీవి, తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాన్ని ఆర్థిక సహాయం అందజేత

నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :



తానూర్ మండలం బేల్‌తరోడా గ్రామంలో భాయ్ భోజన్న ఇళ్లు ఇటీవల విద్యుత్ ఘాతంలో కాలిపోవడం జరిగింది. ఈ విషయం తెలుసుకున్న బీజేపీ నేత బోస్లే మోహన్‌రావు పటేల్ అక్కడికి వెళ్లి బాధిత కుటుంబానికి తక్షణ సహాయం కింద రూ.25000 నగదుతో పాటు రైస్‌బ్యాగ్, కంది కప్పు, ఇతర సరుకులను ఆయన అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం వెంటనే స్పందించి ఇళ్లు కాలిపోయి నష్టపోయిన బాధిత కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకుని డబుల్‌బెడ్‌రూమ్ ఇళ్లు నిర్మించి ఇవ్వాలని, అలాగే ఆర్థికంగా కూడా నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు.

## సాయిబాబా మందిరానికి రూ.26 వేలు విరాళం

నడిగూడెం ఫిబ్రవరి 26 ప్రభాతవార్త

స్థానిక శ్రీషిర్డీ సాయిబాబా మందిరంలో భోజనశాల నిర్మాణానికిగాను దాత ముందుకు వచ్చి ఆదివారం విరాళం ప్రకటించారు. నడిగూడెంకు చెందిన పందిరి శ్రీనివాసరెడ్డి కవిత దంపతులు వారి కూతురు ఉద్విత రూ. 26,111లు విరాళంగా అందజేసినట్లు ఆలయకమిటి అధ్యక్షులు మండవ వెంకటేశ్వరం ావు, ప్రధాన కార్యదర్శి అనంతుల క్రిష్ణయ్య తెలిపారు. ఈ సందర్భంగా దాతలను అభినందించారు.

# జర్నలిస్టులపై దాడి చేయడం హేయమైన చర్య

## -మీడియా అకాడమీ యూనియన్ నేషనల్ వైస్ ప్రెసిడెంట్ బింగి సుధాకర్



నస్పూర్, ప్రభాతవార్త

చెన్నూరు నియోజకవర్గం సుద్దాల గ్రామంలో వార్త సేకరణ కోసం వెళ్లిన జర్నలిస్టులపై దాడి చేయడం హేయమైన చర్య అని మీడియా అకాడమీ యూనియన్ నేషనల్ వైస్ ప్రెసిడెంట్ బింగి సుధాకర్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. అ మధ్య కాలంలో ఎక్కడ చూసినా కూడా జర్నలిస్టులపై దాడులు, అవమానకరమైన పరిణామాలు చోటు చేసుకోవడం బాధాకరమని అన్నారు. ప్రస్తుత కాలంలో జర్నలిస్టులకు విలువ లేదా కేవలం? జర్నలిస్టు అంటే పెన్ను, బుక్ పట్టుకొని స్కూల్‌కు వెళ్లే విద్యార్థులు కాదు, నిజమైన జర్నలిస్టులు అంటే ఒక దేశ తలరాతను మార్చే విధాత అని ఎవరు గుర్తించ లేకపోతున్నారని తెలిపారు. కనీస వేత నాలు లేక, ఏ లాభాపేక్ష ఆశించకుండా, నీతిగా–నిజాయితీగా ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య వారధిగా ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారానికి అనునిత్యం కృషి చేస్తున్న జర్నలిస్టులపై జరుగుతున్న దాడులను ప్రజలు, ప్రభుత్వం, రాజకీయ పార్టీలు, జర్నలిస్టు యూనియన్‌లు ముక్తకంఠంతో ఖండించాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. దాడికి పాల్పడిన వారు ఎంతటి వారైనా ప్రభుత్వం తక్షణమై కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. భవిష్యత్తులో జర్నలిస్టులపై దాడులు జరిగితే సహించేది లేదని మీడియా అకాడమీ యూనియన్ తరుపున హెచ్చరించారు.

# స్థానిక సమస్యల పరిష్కారానికి యువత ముందుకు రావాలి

## -సిపిఐ జిల్లా కార్యదర్శి రామడుగు లక్ష్మణ్

## -సిపిఐలో పలువురి చేరిక

నస్పూర్, ప్రభాతవార్త



నిత్యం ప్రజలతో మమేకమై స్థానిక సమస్యల పరిష్కారానికి యువత ముందుకు రావాలని సిపిఐ జిల్లా కార్యదర్శి రామడుగు లక్ష్మణ్ పిలుపునిచ్చారు. ఆదివారం భారత కమ్యూనిస్టు పార్టీ నస్పూర్ మండల కార్యదర్శి జోగుల మల్లయ్య అధ్యక్షతన పలువురు యువకులు పార్టీలో చేరారు. వీరికి సిపిఐ జిల్లా కార్యదర్శి రామడుగు లక్ష్మణ్ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి మాట్లాడుతూ భారత కమ్యూనిస్టు పార్టీ బడుగు బలహీన వర్గాల, పేద ప్రజలకు అండగా ఉంటూ ఎన్నో పోరాటాలు నిర్వహిస్తుందన్నారు. పార్టీ కార్యక్రమాలకు ఆకర్షితులై పలువురు కమ్యూనిస్టు పార్టీలో చేరినట్లు తెలిపారు. సిపిఐలో చేరిన వారిలో నిగ్గుల సుధాకర్, సుంకనపల్లి నవీన్, చొప్పరాడ ప్రసాద్, మోస్కుల తిరుపతి, బొడ్డు వెంకటేష్, గుజ్జులో వెంకటేష్, మారవ రవి, ధరణి సంతోష్, అడేపు శివకుమార్ ఉన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల సహాయ కార్యదర్శి లింగం రవి, జిల్లా కౌన్సిల్ సభ్యులు కారుకూరి నగేష్, జిల్లా కౌన్సిల్ సభ్యులు మిర్యాల రాజేశ్వరరావు, మొగిలి లక్ష్మణ్, సంగం సదానందం, కుంచాల శంకరయ్య, మునిగంటి నర్సింగరావు తదితరులు పాల్గొన్నారు.

# అన్ని రంగాల్లో మహిళలు ముందుండాలి

దంతాలపల్లి, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త

సమాజంలో మహిళలు అన్ని రంగాల్లో ముందుండాలని బాల వికాస సంస్థ మేనేజర్ లతాప్రేమ లతారెడ్డి అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని ప్రభు త్వ ఉన్నత పాఠశాలలో బాల వికాస సామూహిక దినోత్స వాన్ని పురస్కరించు చుకొని సదస్సు నిర్వహించారు. అనంతరం ఆమె మాటా ్లడుతూ.. బాలవికాస సంస్థ ద్వారా మహిళలు పొదుపును అలవర్చుకొని ఆర్థికంగా ఎదగాలన్నారు. గత 25సంవత్సరాల నుండి రాష్ట్రవ్యాప్తంగా మహిళలు ఆర్థికంగా ఎదిగేందుకు సంఘాలను ఏర్పాటు చేయడం జరిగిందని, నీటి ఎద్దడి ఉన్న ప్రాంతాలల్లో ప్రత్యేక చర్యలు బాలవికాస సంస్థ ద్వారా చేపట్టడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో రైతుసమితి మండల కోఆర్డినేటర్ ఒల్లాద్రి మల్లారెడ్డి, ఎస్సై జగదీశ్వర్, బాలవికాస మండల కోఆర్డినేటర్ సుకన్య, శోభ, సరిత, ఆయా గ్రామాల సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

# చిన్నారి బాలుడ్ని ఆశీర్వదించిన ఎంపి కోమటిరెడ్డి

కట్టంగూర్, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త



మండలకేంద్రానికి చెందిన జిల్లా యువజన కాంగ్రెస్ నాయకుడు యర్కల లక్ష్మణ్‌గౌడ్ మేన మామ ఐతగోని నత్యనారాయణగౌడ్ రేణుక దంపతుల ద్వితీయ పుత్రుడు ఐతగోని సంకీర్త్‌గౌడ్ జన్మదిన వేడుకలకు భువనగిరి పార్లమెంట్ సభ్యులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి ముఖ్యఅతిథిగా విచ్చేశారు. కట్టంగూర్‌లో జరిగిన ఈకా ర్యక్రమానికి విచ్చేసిన ఎంపి కోమటిరెడ్డి చిన్నారి బాలుడ్ని ఎత్తుకొని మంచి భవిష్యతులోకి రావాలని ఆశీర్వదించారు. ఈ సందర్భంగా పెద్దఎత్తున యువత కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డితో సెల్ఫీలు దిగారు. ఈకార్యక్రమంలో మాజీ ఎంపిపి రెడ్డిపల్లి వెంకటమ్మసాగర్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు చెరుకు యాదగిరి, జిల్లా యువజన కాంగ్రెస్ నాయకులు రెడ్డిపల్లి వీరస్వామి, యర్కల లక్ష్మణ్‌గౌడ్, వెలుగూరి మంగమ్మ, ఐతగోని వెంకన్నగౌడ్, ఐతగోని రాములుగౌడ్, ఐతగోని శివప్రసాద్, చింటూ, జనగాం గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఆడపిల్లల తల్లిదండ్రులకు భరోసా కళ్యాణలక్ష్మి

మాడ్గులపల్లి, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త:



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కళ్యాణలక్ష్మి పథకం కింద పేదింటి ఆడపడుచుల వివాహాల సందర్భంగా అందజేస్తున్న ఆర్థిక సహాయం తల్లిదండ్రులకు ఆర్థిక భరోసా కల్పిస్తుందని తోపుచర్ల ఎంపిటిసి కత్తి కనకారెడ్డి అన్నారు. ఆదివారం తోపుచర్ల గ్రామానికి చెందిన వల్లపుదాసు లక్ష్మమ్మ బొప్పుని పద్మలకు కళ్యాణలక్ష్మి పథకం కింద మంజూరైన ఆర్థిక సహాయం చెక్కులను స్థానిక నాయకులతో కలిసి లబ్దిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సబ్బండ వర్గాల సంక్షేమమే ధ్యేయంగా ముందుకు వెళ్లుతున్న ముఖ్యమంత్రి కెసిఆర్ పది కాలాల పాటు అధికారంలో ఆశీర్వదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్‌లు వల్లపుదాసు యాకోబు, గున్‌రెడ్డి గోపాల్‌రెడ్డి, బిఆర్ఎస్ నాయకులు ఏరెడ్ల అంజిరెడ్డి, గడ్డం శ్యాంసుందర్‌రెడ్డి, వల్లపుదాసు రవి, వేముల కాశయ్య, బొజ్జ శ్రీనివాస్, రాచారి అంజయ్య, వల్లపుదాసు వెంకన్న పాల్గొన్నారు.

మంచిర్యాల వార్త

# కబడ్డీ టోర్నమెంట్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే

లక్షెట్టిపేట రూరల్, ప్రభాతవార్త

లక్షెట్టిపేట మండలంలోని బలరావుపేట గ్రామంలో కబడ్డీ టోర్నమెంట్‌కు ముఖ్య అతిథిగా హాజరై మంచిర్యాల శాసన సభ్యులు నడిపెల్లి దివాకర్ రావు టోర్నమెంట్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ క్రీడలు పిల్లల జీవితాలలో ప్రాధాన పాత్ర పోషిస్తాయి. క్రీడల వల్ల ఎన్నో లాభాలున్నాయి. నిజానికి, పిల్లలకి ప్లేగ్రౌండ్‌కు అలవాటు చేయడం ఎంతో మంచిది. ఆరోగ్యకరంగా మీ పిల్లలు ఎదగాలి మీరనుకుంటే ఖచ్చితంగా మీ పిల్లలకు క్రీడలను అలవాటు చేయాలి. ఈ తరం పిల్లలు ఒబేసిటీతో బాధపడుతున్నారన్న విషయం తెలిసిందే. అటువంటి సమస్యలను అధిగమించాలంటే ఖచ్చితంగా పిల్లలకు క్రీడలలో పాల్గొనే అలవాటు చేయాలి. పిల్లలు మానసికంగా, శారీరకంగాఆరోగ్యంగా ఎదిగేందుకు స్పోర్ట్స్ ఉపయోగపడతాయి అని అన్నారు. ఆటల్లో జయ అపజయాలు సాధారణమని, గేమ్స్ ఆడటం వల్ల శారీరకంగా మానసికంగా ధృఢంగా ఉంటారు. అని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ పోడేటి శ్రీనివాస్, డిసిఎంఎస్ చైర్మన్ తిప్పని లింగన్న, గ్రామ సర్పంచులు, ఎంపీటీసీలు, టిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ సరస్వతి శిశుమందిర్ పూర్వవిద్యార్థుల సమ్మేళనం

నిర్మల్ రూరల్, ప్రభాతవార్త :



నిర్మల్ జిల్లా కేంద్రంలోని బాగులవాడ శ్రీ సరస్వతి శిశుమందిర్ 2001–2002 పూర్వ విద్యార్థుల సమ్మేళనాన్ని ఆదివారం రోజు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నూతన ఫౌండేషన్ ఏర్పాటు చేసుకుని కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షులుగా గోనే రాజేందర్, అధ్యక్షులుగా ఆదుముల్ల శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శిగా ఒడ్నాల వేద ప్రకాష్, ఉపాధ్యక్షులుగా సిలారి సతీష్, కోశాధికారులుగా గుండోజి శ్రీకాంత్‌వారి, అధ్య శ్యామ్, సంయుక్త కార్యదర్శులుగా దుబ్బ నవీన్, కొండాజి శ్రావణ్, ప్రచార కార్యదర్శిగా సిరిసిల్ల పురుషోత్తం, సలహా సభ్యులుగా పెంట సందీప్, బాలకృష్ణ, ఉమాకాంత్, శివప్రసాద్, సాయి రాకేష్, వొడ్నాల రాజు, పొడెల్లి శ్రీకాంత్, మెంగరాజ్‌కుమార్, ఆడిటర్‌లుగా పవన్ కుమార్, సునీల్, కపిల్‌లు ఎన్నికయ్యారు

# గిరిజన సంఘం రాష్ట్ర మూడో మహాసభలు విజయవంతం చేయండి

మిర్యాలగూడ అర్బన్,ఫిబ్రవరి 26 ప్రభాతవార్త

మార్చి 1,2,3 తేదీలల్లో మిర్యాలగూడలో జరిగే తెలంగాణ గిరిజన సంఘం రాష్ట్ర మూడో మహాసభలు విజయవంతం చేయాలని అహ్వానం సంఘం అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి అనా న్నారు. ఆదివారం స్థానిక సిపిఎం పార్టీ కార్యాలయంలో మిర్యాలగూడ పట్టణ జనరల్ బాడి సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మార్చి 1న హనుమాన్‌పేట ప్లైఓవర్ బ్రిడ్జి నుండి ఎన్ఎస్‌పి క్యాంపు వరకు భారీ ప్రదర్శన ద్వారా ర్యాలీ అనంతరం మధ్యాహ్నం బహిరంగ సభ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. సభకు మాజీ ఎంపి అదివాసి అధికార్ రాష్ట్రీయ మంచ్ జాతీయ నాయకురాలు బృందాకారత్, మాజీ ఎంపి సిపిఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం, మాజీ ఎంపి అదివాసి అధికార్ రాష్ట్రీయ మంచ్ అధ్యక్షులు మీడియం బాబురావు, మాజీ ఎమ్మెల్యే చెరుపల్లి సీతారాములు, సంఘం రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు ధర్మానాయక్, శ్రీరామ్‌నాయక్‌లతో పాటు జిల్లా నాయకులు హాజరవుతున్నట్లు తెలిపారు. సుమారు 1000 మంది ప్రతినిధులు హాజరువుతారన్నారు.

# సేవాలాల్ ఆశయం గొప్పది

**-లంబాడాల జీవితాలను ప్రభావితం చేసిన సంత్ సేవాలాల్**
**-సేవాలాల్ జయంతి ఉత్సవాల్లో ఎమ్మెల్యే కోనేరు కోనప్ప**

కాగజ్‌నగర్,ప్రభాతవార్త :



కాగజ్‌నగర్ కాపువాడలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో 284వ సంత్ సేవాలాల్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కోనేరు కోనప్ప ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ గిరిజనులకు విద్య, ఉద్యోగాల విషంలో మేలు కలిగేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని, లంబాడాల్లని పేదలు బంజారాల భవనంలో పెళ్లిళ్లు చేసుకోవచ్చని, సేవాలాల్ మహరాజ్ సంకల్పం గొప్పదని గిరిజనులకు బంగారు బాట చూపిన సంఘ సేవకుడు మహనీయుడు సేవాలాల్ మహరాజ్ అని అన్నారు. రాజున్న రోజుల్లో ముఖ్యమంత్రి కేసిఆర్ లంబాడిలా అభివృద్ధే లక్ష్యంగా మరిన్ని సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టేందుకు కృషిచేస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గిరిజన అధికారి మణెమ్మ, దీక్ష గురు ప్రేమ్‌సింగ్ మహరాజ్, కాగజ్‌నగర్



డివిజన్ ఉత్సవ కమిటి అధ్యక్షుడు జర్పుల బాబునాయక్, ప్రధాన కార్యదర్శి జాటోత్ ధన్‌రాజ్, గౌరవ అధ్యక్షుడు గోపినాయక్, కార్యదర్శులు హట్కర్ మధుకర్, జర్పుల వస్త్రం నాయక్, ప్రధాన కార్యదర్శులు దరావత్ రాంకుమార్, సపావట్ జిత్తునాయక్, దరావత్ బాలునాయక్, కోశాధికారి బానోత్ ప్రకాష్,రవీందర్, వివిధ గ్రామాల నాయకులు పాల్గొన్నారు.

# షణ్ముఖ ఆసుపత్రిలో ఆడపిల్ల జననం

**- ఉచిత వైద్య అందించిన యాజమాన్యం**

కాగజ్‌నగర్‌టౌన్,ప్రభాతవార్త :

గత కొద్ది రోజుల క్రితం కాగజ్‌నగర్ పట్టణంలోని వినయ్‌గార్డెన్ వెళ్లేదారిలో ప్రారంభమైన షణ్ముఖ ఆసుపత్రిలో తమ ఆసుపత్రిలో ఆడపిల్ల పుడితే ఎలాంటి వైద్య ఖర్చు ఉండదని ఉచితంగా వైద్యం చేస్తామని ప్రకటించిన నేపథ్యంలో నామనగర్‌కు చెందిన



నిర్మల అనే గర్భిణికి ఆడపిల్లకు జన్మనిచ్చింది. షణ్ముఖ ఆసుపత్రి యాజమాన్యం ప్రకటించిన విధంగానే ఆదివారం డిశ్చార్జ్ అయిన సందర్భంగా వారికి ఎలాంటి వైద్య ఖర్చులు వేయకుండా ఉచితంగానే పంపించారు. కుటుంబ సభ్యులు యాజమాన్యానికి మరియు డెలివరి చేసిన వైద్యురాలికి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా యాజమాన్యం వారు మాట్లాడుతూ తమ ఆసుపత్రికి వచ్చి ఆడపిల్ల పుట్టిన సంతోషంగా ఉండాలని వారికి ఎలాంటి ఖర్చు లేకుండా ప్రకటించిన విధంగానే మేము ప్రతీ ఒక్కరికి తోడ్పాటుగా ఉంటామని అన్నారు.

# అక్రమ కలప పట్టివేత

ఆసిఫాబాద్‌రూరల్,ప్రభాతవార్త :



అక్రమంగా తరలిస్తున్న కలపను పట్టుకున్న సంఘటన ఆసిఫాబాద్ రేంజ్ పరిధిలోని మానిక్ గూడ వద్ద ఆదివారం ఉదయం చోటు చేసుకుంది. ఆసిఫాబాద్ రేంజ్ అధికారి అప్పల కొండ తెలిపిన వివరాల ప్రకారం. పోలీసులు తెలి పిన ముందస్తు సమా చారం మేరకు శనివారం రాత్రి ఒక వాహనం అనుమా నాస్పదంగా కెర మెరి వైపు నుండి రావ డంతో వెంటనే అప్ర మత్తమై సిబ్బందితో కలిసి రాత్రి పెట్రోలింగ్ నిర్వహించగా కలప రవాణా చేస్తున్నారు. విషయం తెలుసుకుని మానిక్ గూడ వద్ద చెట్లలో వాహనాన్ని పార్కింగ్ చేసి వెళ్లిపోయారు. పోలీసులు వాహన పార్కింగ్ విషయం తెలపడంతో ఉదయం సిబ్బంది వాహనం దగ్గరికి వెళ్లి తనిఖి చేయగా అందులో 31 కలప దుంగలు ఉన్నాయి. వెంటనే ఆ వాహనంను అదుపులోకి తీసుకొని రేంజ్ కార్యాలయానికి తరలించినట్లు తెలిపారు. కలప విలువ రూ. 1,96,000 ఉంటుందని దీనిపై కేసు నమోదు చేసినట్లు ఎఫ్ఆర్ఓ తెలిపారు. వాహనాన్ని పట్టుకోవడంతో సహకరించిన పోలీసులకు ఎఫ్ఆర్ఓ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎఫ్‌బిఓ రవి, డ్రైవర్ దీవెన్ పాల్గొన్నారు.

## అనాటి జ్ఞాపకాలు ఎప్పటికి మధురస్మృతుల

**పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం**

నెల్లికుదురు, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త



అనాటి జ్ఞాపకాలు ఎప్పటికి మధుస్మృతు లేనని, ఎప్పటికి మరువలేనివి 1990..91వ విద్యా సంవత్సరంలో 10వ తరగతి చదువుకున్న అనాటి విద్యార్థులు ఈనాటి ప్రముఖులు అన్నారు. మండలంలోని మునిగలవీడులోని జడ్పీఎస్ఎస్ పాఠశాలలో గత 32 సంవత్స రాల క్రితం చదువుకుని మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆదివారం పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమం ఏర్పాటు చేసుకుని,ఎక్కడెక్కడో స్థిరపడిన నాటి బాల్య మిత్రుల అపూర్వ కలయికతో వేధికపై వారివారి పాత జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు. 32 సంవత్సరాల క్రితంపు పూర్వ విద్యార్థులు ఒకే చోటు కలుసుకోవడంతో వారివారి కుటుంబ సభ్యులతో హాజరై ఒకరినొకరు ఆప్యాయంగా పలుకరించుకుని సరదాగా గడిపారు. కార్యక్రమం అనంతరం సరదాగా అందరూ కలిసి సహపంక్తి భోజనాలు ఆరగించి, గ్రూఫ్ పోటోలు దిగి కొంగొత్త జ్ఞాపకాలను పథిలం చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో గురువులు భద్రారెడ్డి, వీరభద్రా చారీ, సుందరాచార్యులు, రామాను జాచార్యులు, దేశబోయిన వీరమల్లు, లక్ష్మయ్య, దక్షిణామూర్తితోపాటు పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

కుమ్రంభీం ఆసిఫాబాద్ వార్త



## నేడు ఈస్‌గాం శివమల్లన్న ఆలయ హుండీ లెక్కింపు

కాగజ్‌నగర్‌రూరల్,ప్రభాతవార్త :

కాగజ్‌నగర్ మండలంలోని ఈస్‌గాం శివమల్లన్న దేవాలయ హుండీని సోమవారం లెక్కించనున్నట్లు ఆలయ కార్యనిర్వహణాధికారి వేణుగోపాల్ గుప్తా ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఉదయం 10 గంటలకు లెక్కింపు ప్రారంభించనున్నామని హుండీ లెక్కింపు సందర్భంగా ఈస్‌గాం పోలీసుల ఆధ్వర్యంలో బందోబస్తు చేపట్టనున్నట్లు ఆయన తెలిపారు.

## వెంకట్రావ్ పేటలో సీసీరోడ్డు పనులు ప్రారంభం

సిర్పూర్(టి),ప్రభాతవార్త :



సిర్పూర్(టి) మండలంలోని వెంకట్రావ్‌పేట్ గ్రామంలో ఎన్ఆర్ఈజీఎస్ నిధులతో మంజూరైన 8 లక్షల సీసీ రోడ్డు పనులను సిర్పూర్(టి) కోఆప్షన్ సభ్యులు సయ్యద్ కిజర్ హుస్సేన్, సర్పంచ్ టుస్సే అర్చన, ఉపసర్పంచ్ దౌలత్‌లో కలిసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎంసీ చైర్మన్ ధర్మారావు, మెంగాజి, బీఆర్ఎస్ నాయకులు గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

## అక్రమంగా తరలిస్తున్న కలప పట్టివేత

జైనూర్,ప్రభాతవార్త :



సిర్పూర్ యు మండలం నుండి అక్రమంగా కలప తరలిస్తుండగా పట్టుకున్నట్లు ఫారెస్టు రేంజ్ అధికారి శశిధర్ బాబు తెలిపారు. ఆదివారం పక్క సమాచారం మేరకు కలప తరలిస్తుండగా సమాచారం మేరకు తనిఖీలు నిర్వహించామని బోర్నూరు గ్రామానికి చెందిన ఆత్రం భీంరావు, మేస్త్రం సీతారాం, ఆత్రం లాల్ షావులు సుమారు లక్ష విలువ గల అక్రమ కలప తరలిస్తుండగా పట్టుకున్నామని తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు వివరించారు. ఈ సందర్భంలో అటవీశాఖ అధికారులు దేవిదాస్,మారుతి,బాలచందర్, హరిత, తదితరులు ఉన్నారు.

## ఉద్యమకారులపై రౌడీషీట్లు ఎత్తివేయాలి

హాలియా, ప్రభాతవార్త. ఫిబ్రవరి 26:

తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర సాధణలో భాగంగా ఉద్యమంలో మాపై అక్రమంగా రౌడీషీట్‌లు చేశారని వాటిని తొలగించేందుకు చర్యలు తీసుకోవాలని నల్లగొండ జిల్లా మున్సిపాల్ కౌన్సిలర్ల చైర్మన్ వర్ర వెంకట్‌రెడ్డి సోమవారం రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంతకండ్ల జగదీశ్వర్‌రెడ్డిని హైదరాబాద్‌లో వారి నివాసంలో కలిసి తమ అవేదన వ్యక్తపరిచారు. ఇప్పటికే మానసికంగా, అర్థికంగా చితికిపోతున్నామని, రౌడీషీట్లను తొలగించేందుకు చర్యలు తీసుకోవాలని వినతి పత్రం సమర్పించారు. అదే విధంగా బీఅర్ఎస్ పార్టీలో ప్రస్తుతం జరుగుతున్న రాజకీయాల గురించి మంత్రికి వివరించారు.

# మార్కెట్ కమిటి పాలకవర్గం కొలువుదీరేది ఎన్నడో..?

- నాలుగు నెలలుగా ఖాళీగా ఉన్న మార్కెట్ పాలకవర్గం
- పాలకవర్గం లేకపోవడంతో ఇష్టారాజ్యాంగా వ్యవహరిస్తున్న వ్యాపార వర్గాలు
- ఇక్కట్లు పాలవుతున్న రైతాంగం
- ఎమ్మెల్యే స్థానం తర్వాత అంతటి ప్రాధాన్యత సంతరించుకున్న పదవి మార్కెట్ చైర్మన్
- మార్కెట్ చరిత్రలోనే తొలిసారి ఎస్సి మహిళకు కేటాయింపు
- జోరుగా పైరవీలు కొనసాగిస్తున్న ఆశావాహులు






**జమ్మికుంట, ప్రభాత వార్త:** తెలంగాణ రాష్ట్రంలోనే రెండవ అతిపెద్ద కాటన్ మార్కెట్గా పేరుగాంచిన జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కమిటి పదవీకాలం గత సంవత్సరం అక్టోబర్ 19వ తేదిన ముగిసింది. నాటి నుండి నేటి వరకు మార్కెట్ పాలకవర్గం కొలువు తీరకపోవడంపై పలు సందేహాలు వ్యక్తం అవుతున్నాయి. పాలకవర్గం ఉన్నన్ని రోజులు మార్కెట్ లో తెల్ల బంగారానికి ఆశించిన ధర లభించేదని పాలకవర్గం పదవీకాలం ముగిసిన తర్వాత వ్యాపారులు కుమ్మక్కై అంతర్జాతీయ మార్కెట్లను సాగుగా చూపుతూ ఇష్టారీతిన ధరలను నిర్ణయిస్తూ రైతులను నిలువు దోపిడికి చేస్తున్నారని పలువురు రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. మార్కెట్ కమిటి పదవికాలం వరకు మంచి ధర పలికిన పత్తి ధర పాలకవర్గం పదవీకాలం ముగియడంతో ఎనిమిది వేలకు మించడం లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత జమ్మికుంట మార్కెట్ చరిత్రలోనే మొదటిసారి మార్కెట్ చైర్మన్ పదవిని దళిత మహిళకు కేటాయించడం గమన్హారం. దీంతో ఆశావాహులు జమ్మికుంట మార్కెట్ కమిటి పీఠానికి రోజు రోజుకు పోటీ పెరుగుతుంది. హుజురాబాద్ నియోజకవర్గంలో ఎమ్మెల్యే తర్వాత ద్వితీయ శ్రేణీ నాయకుడిగా స్థానం జమ్మికుంట మార్కెట్లో చైర్మన్ పదవి చేపట్టనున్న వారికే ఉంటుందని నాయకుల్లో అభిప్రాయం ఉంది. దీంతో ఆశావాహులంతా మంత్రి గంగుల కమలాకర్, రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి హరీష్ రావు, రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు బోయినపల్లి వినోద్ కుమార్ వద్దకు నాయకులు క్యూ కడుతున్నారు.

**ఇప్పుడు నువ్వా....?? నేనా...?**

2016లో బిసి జనరల్ రిజర్వేషన్ రావడంతో పింగిళి రమేష్ పదవి దక్కించుకున్నాడు. తర్వాత వరుసగా బిసి మహిళ కోటాలో పొనగంటి శారద మల్లయ్య, ఓసి జనరల్లో వాల బాలకిషన్ రావు చైర్మన్లుగా కొనసాగారు. ప్రస్తుతం ఎస్సి మహిళకు కేటాయించడంతో పోటీదారుల సంఖ్య పెరుగుతూనే ఉంది. మాజీ మున్సిపల్ చైర్మన్ పోడేటి రామస్వామి, సతీమణి మార్కెట్ చైర్మన్ పదవీ కోసం తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నారు అని పలువురు గుసగుసలాడుతున్నారు. రామస్వామి గతంలో ఇల్లందకుంట ఆలయ చైర్మన్గా జమ్మికుంట మున్సిపల్ చైర్మన్గా పనిచేశారు. జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ తక్కళ్ళపల్లి రాజేశ్వర్ రావు అనుచరుడు మాజీ సర్పంచ్ పర్లపల్లి రమేష్ అధిష్టానం వద్ద పైరవీలు చేస్తున్నారు. టిఆర్ఎస్ నాయకత్వానికి సన్నిహితుడుగా ఉంటున్న సామాజిక కార్యకర్త అంబాల ప్రభు చైర్మన్ పదవిలో తన భార్యను కూర్చుండ బెట్టడం కోసం ప్రయత్నాలు చేస్తున్నారు. జడ్పిటిసి శ్రీరామ్ శ్యాం అనుచరుడు అయిన మైస మహేందర్ సైతం మంత్రి వద్ద తమ అభ్యర్థిత్వాన్ని ఖరారు చేసుకునే పనిలో పలుకు బడిని ఉపయోగిస్తున్నారు. టిఆర్ఎస్ సీనియర్ నాయకుడు 2వ వార్డు కౌన్సిలర్ మారపల్లి బిక్షపతి కూడా ప్రయత్నాలు కొనసాగిస్తున్నారు.

**అధిష్టానం ఆశీస్సులు ఎవరికో...:** ప్రస్తుత ఎమ్మెల్యే ఈటల రాజేందర్ బిజెపిలో ఉండడంతో అధికార పార్టీలో బలమైన నాయకుడికి పదవి కట్టబెట్టే ఆలోచనలో అధిష్టానం ఉన్నట్లు తెలుస్తోంది. రాష్ట్రప్రభుత్వం విప్ ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి ఇప్పుడు నియోజకవర్గంలో బిఆర్ఎస్ పార్టీకి పెద్ద దిక్కుగా ఉన్నారు. జిల్లా మంత్రి గంగుల, హరీష్ రావు, వినోద్కుమార్ల వద్దకు వెళ్ళి ఆశావాహులు జోరుగా పైరవీలు చేసుకుంటున్నారు. ఏది ఏమైనా ఈసారి బలమైన నాయకుడిని చైర్మన్గా కూర్చుండబెట్టి జమ్మికుంట రాజకీయాల్లో అధికార పార్టీ మైలేజీని పెంచే వ్యక్తికి జమ్మికుంట మార్కెట్ను అప్పగించే విధంగా పార్టీ శ్రేణులు పావులు కదుపుతున్నాయి. అలాగే ఇప్పటి వరకు రాష్ట్ర ప్రభుత్వం పెద్దల ఆశీస్సులతో రాజకీయ నాయకులకి పట్టం కట్టిన అధికార పార్టీలు గత విధానాలకు భిన్నంగా రైతుల కష్టనష్టాలు తెలిసిన రైతుల నుండి అనుభవం కలిగిన వారికి మార్కెట్ చైర్మన్ గిరి కట్టబెడితే మార్కెట్ అభివృద్ధి మరింత ముందుకు పోతుందని పలువురు రైతులు వారి అభిప్రాయాలను పంచుకుంటున్నారు.

**మార్కెట్ పాలకవర్గం పెంపు..:** జమ్మికుంట మార్కెట్ కమిటిలో చైర్మన్, వైస్ చైర్మన్ కలుపుకుని 14 మంది డైరెక్టర్లుగా మార్కెట్ కమిటిని నియమించేవారు. కానీ 2022లో ఏర్పడబోయే మార్కెట్ కమిటిలో అదనంగా నలుగురు డైరెక్టర్లకు పాలకవర్గంలో చోటు కల్పించడంతో డైరెక్టర్ల సంఖ్య పెరిగి పరిపాలన సులువు అవుతుందని అలాగే డైరెక్టర్లుగా కొనసాగేందుకు కూడా ఆశావాహులు సులువు అవుతుందని అలాగే డైరెక్టర్లుగా కొనసాగిందుకు కూడా ఆశావాహులు తీవ్రంగా ప్రయత్నాలు ముమ్మరం చేస్తున్నారు. తీవ్ర పోటీ మధ్య మార్కెట్ చైర్మన్ పదవి ఎవరిని వరిస్తుందోనని అధికార పార్టీ నేతలతో పాటు ప్రజలలో కూడా ఆసక్తి నెలకొంది.





# బంజారాల సంక్షేమానికి తెలంగాణ ప్రభుత్వం కృషి

- తెలంగాణ వచ్చాకే సేవాలాల్ జయంతి - అధికారికంగా జరుపుకుంటున్నాం

అన్ని వర్గాల సంక్షేమమే సిఎం కెసిఆర్ లక్ష్యం

- జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్, జెడ్పి చైర్పర్సన్ దావ వసంత

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** బంజారాల సంక్షేమానికి తెలంగాణ ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుందని జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ పేర్కొన్నారు. జగిత్యాల జిల్లా కేంద్రంలో గిరిజన లాంబడి సోదరుల ఆధ్వర్యంలో నిర్వహించిన శ్రీశ్రీశ్రీ సంతు సేవలాల్ 284వ జయంతి వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్,జెడ్పి చైర్పర్సన్ దావ వసంతసురేష్.అనంతరం ఏర్పాటు చేసిన మహాబోగ్ కార్యక్రమంలో పాల్గొని అగ్ని దేవతలకు పూజలు నిర్వహించారు.అనంతరం సేవాలాల్ చిత్రపటానికి పూలమాలలు వేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోని బంజరాల సంక్షేమానికి రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ కృషి చేస్తున్నారని, తెలంగాణ వస్తే అణగారిన వర్గాల అస్థిత్వానికి,ఆత్మగౌరవానికి తగిన గుర్తింపు దక్కుతుందనడానికి సేవాలాల్ జయంతిని అధికారికంగా ప్రభుత్వం నిర్వహించడమే స్పష్టం చేశారు.రాష్ట్రంలోని చిన్న చిన్న తాండాలను గ్రామ పంచాయతీలుగా మార్చిన ఘనత ముఖ్యమంత్రి కెసిఆర్దేనని అవసరమైన నిధులు మంజూరుచేసి,గ్రామ పరిపాలనలో వారిని





భాగస్వాములను చేయడం జరిగిందని చెప్పారు.ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్రావు నాయకత్వంలోని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బంజారా/లంబాడా వర్గాలకు అనేక అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు చేపట్టిందన్నారు. గిరిజన విద్యార్థులకు ఉచితంగా నాణ్యమైన విద్యను అందించేందుకు సిఎం కెసిఆర్ రెసిడెన్షియల్ స్కూల్స్ ఏర్పాటు చేశారని 10 శాతం రిజర్వేషన్ పెంచి గిరిజనులకు ఉద్యోగ,ఉపాధి అవకాశాలు పెంచారని అన్నారు. సంత్ సేవాలాల్ మహారాజ్ ఆశయాలను అనుగుణంగా బంజారాలు నడుకుకోవాలన్నారు.సేవాలాల్ ఏ స్ఫూర్తి నిచ్చారో ఆ స్ఫూర్తితోనే సేవ పనులు చేయాలని పిలుపునిచ్చారు.జిల్లా నడిబొడ్డున బంజారా భవన్ నిర్మాణానికి స్థలం కేటాయించడం జరిగింది.రూ.8 లక్షల గిరిజన రైతులకు రైతు బంధు అందుతుంది.జగిత్యాల జిల్లా గిరిజనులకు అండగా తాము ఎల్లవేళల ఉంటామని,ఏ కష్టమొచ్చిన సహాయ సహకారాలు అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి లావుద్య సంధ్యారాణి సురేంధర్నాయక్, జెడ్పిటిసి అశ్వినిజాదవ్,సర్పంచ్లు,ఎంపిటిసిలు,జెడ్పి సిఈవో రామానుజన్ చార్యులు, ఎంపిడివో సంతోషకుమార్, ప్రజాప్రతినిధులు, బిఆర్ఎస్ నాయకులు, గిరిజన లంబాడీ సోదరులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

కొండల్లో కోనల్లో వెలసిన

# శ్రీ మల్లికార్జున కేతమ్మ ఆలయం

ఎన్నముద్దల గండిలో వెలసిన గొల్ల కేతమ్మ ఆలయం

బ్రహ్మోత్సవాలకు వందలాదిగా భక్తులు వస్తున్న తరుణం





**బీర్పూర్,ప్రభాతవార్త :** జగిత్యాల జిల్లా బీర్పూర్ మండలంలోని రంగసాగర్,రాయికల్ మండలంలోని కట్కాపూర్ రెండు మండలాల సరిహద్దులో కొండపై వెలసిన శ్రీ గొల్ల కేతమ్మ ఆలయం బ్రహ్మోత్సవాలకు సిద్దమైంది.ఆదివారం నుండి నాలుగు రోజుల పాటు జరిగే బ్రహ్మోత్సవాల్లో భాగంగా మల్లికార్జున స్వామి,గొల్లకేతమ్మ కళ్యాణ మహోత్సవంలో ఒగ్గు కళాకారులచే అంగరంగ వైభవంగా కళ్యాణంకు భక్తులు వందలాదిగా రాయికల్, బీర్పూర్, సారంగాపూర్, ధర్మపురి మండలాల నుండి కాకుండా పక్క జిల్లాలైన నిర్మల్, మంచిర్యాల, నుండి కూడా భక్తులు శ్రీ గొల్ల కేతమ్మ మల్లికార్జున స్వామి కళ్యాణం చూడడానికి వందలాదిగా తరలివస్తున్నారు.

**స్థలం పురాణం:** పూర్వం ఒక మహిళ గొల్లకేతమ్మ పాలు, పెరుగు, నెయ్యి, వెన్న అమ్ముకుంటూ గ్రామ గ్రామాలు తిరిగేదని, ఆ సమయంలో కట్కాపూర్,రంగసాగర్ మధ్య గల కొండపై అడవిలో ఒక దొంగల ముఠా ఆమెను వెంబడించి ఆమెపై ఉన్న బంగారు నగలు దొంగిలించేందుకు గొల్లకేతమ్మపై ఆ దొంగలముఠా వెళ్లగా,వెన్న ముద్దలతో దొంగల ముఠాపై దాడికి ప్రయత్నించే విఫలం చెందిన గొల్లకేతమ్మను దొంగల ముఠాల చేతిలో హత్యకు గురైన గొల్లకేతమ్మ ఆ వెన్న ముద్దలతో దాడి చేయడంలో చుట్టుప్రక్కల కొండలపై ఉన్న బండారాలకు వెన్న ముద్దలు పడగా ఆ స్థలం పేరే వెన్నముద్దల గండిగా పిలవడం ఆనవాయితీగా వస్తుంది.ఈ మహోత్సవంలో ఒగ్గు కళాకారులచే ఇక్కడ రంగసాగర్, కండ్లపెల్లి, మంగేళ, కట్కాపూర్ గ్రామాల యాదవ సంఘం సభ్యులచే ఒగ్గు కళాకారులచే ముందు రోజు పట్నం వేసి కళ్యాణం చేసి రెండవ రోజు నాలుగు గ్రామాలలో జోగు కార్యక్రమంతో మూడవ రోజు నాగవెల్లి పట్నం, అగ్ని గుండాలు, శ్రీ మల్లికార్జున స్వామి,గొల్లకేతమ్మ,ఎల్లమ్మ బోనాలు జరుగునుగాక. తదుపర అన్నదానం కార్యక్రమం నిర్వహించుతారు. ఈ కార్యక్రమం ప్రతి సంవత్సరం కన్నుల పండుగగా జరుపుతారు.

## రాజన్న ఆలయంలో భక్తుల రద్దీ

**వేములవాడ, ప్రభాతవార్త :** వేములవాడ శ్రీరాజరాజేశ్వరస్వామి ఆలయంలో ఆదివారం భక్తుల రద్దీ నెలకొంది. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన భక్తులతో ఆలయ ప్రాంగణాలన్ని కిక్కిరిసిపోయాయి. భక్తులు పవిత్ర ధర్మగుండంలో పుణ్యస్నానాలు ఆచరించి క్యూలైన్ల ద్వారా స్వామివారిని దర్శించుకున్నారు. భక్తుల దర్శనానికి దాదాపు రెండు గంటల సమయం పట్టింది. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఆలయ అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు.

